

APTEL/26/A2902

గ్లోబల్ వార్త
తెలుగు దినపత్రిక



సంపుటి : 01 | సంచిక : 68 | 29 - 10 - 2026 | గురువారం | పేజీలు : 10 | వెల : 09 /-

Published In Srikakulam , Vijayanagaram , Vishakapatnam, Araku , Anakapalli , Kakinada , Narasapuram, Amalapuram, Rajamundry, Eluru , Machilipatnam , Vijayawada

— తీరం వైపు మరో ముప్పు —

బంగాళాఖాతంలో కొత్త అల్పపీడనం



అమరావతి , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): 'అర్నబ్' తుపాను సృష్టించిన విధ్వంసం నుంచి ఆంధ్రప్రదేశ్ కోస్తా తీరం ఇంకా కోలుకోకముందే మరో ముప్పు పొంచి ఉంది. బంగాళాఖాతంలో కొత్తగా ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారి రాష్ట్రం

కులం, మతం, డబ్బుతో

దేశాన్ని విభజించాలని చూస్తున్నారు



న్యూఢిల్లీ , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): కులం, మతం, డబ్బుతో కొన్ని శక్తులు దేశాన్ని విభజించాలని చూస్తున్నాయని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. అలాంటి శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. యువత సానుకూల ఆలోచనలతో ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ దేశ చట్టాలు, నిబంధనలను పాటిస్తూ తమ బాధ్యతలను నిర్వర్తిస్తే దేశం

బ్యాంకులదే బాధ్యత : సుప్రీం



న్యూఢిల్లీ , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): డిజిటల్ అరెస్టు పేరుతో ప్రజలను భయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్న సైబర్ నేరగాళ్ల మోసాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి మోసాల వల్ల డబ్బు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం



స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను

గెలిపించండి


హోం మంత్రి అనిత

అమరావతి , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత కోరారు. పాయకరావుపేట నియోజకవర్గానికి ఎన్నో పరిశ్రమలను తీసుకొచ్చామని వ్యాఖ్యానించారు. స్టీల్ ప్లాంట్ రాకతో స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు రానున్నాయని పేర్కొన్నారు. ఈరోజు (గురువారం) అనకాపల్లి జిల్లాలోని పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలో హోం మంత్రి అనిత పర్యటించారు. దేవవరం గ్రామంలోని వినాయక, ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అర్నబ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో

సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే

- బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా
- రెండు రోజుల్లో 100% విద్యుత్ పునరుద్ధరణే లక్ష్యమని ప్రకటన
- రూ.4600 కోట్ల ప్రాథమిక నష్టం జరిగిందని కేంద్రానికి నివేదిక
- నష్టపోయిన రైతులకు పరిహారం పునరావాస శిబిరాల నుంచి వెళ్లేవారికి ప్రత్యేక ప్యాకేజీ



అమరావతి , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): "తుపానును మనం పూర్తిగా నివారించలేం. కానీ, మనకు ఉండే ప్రత్యేక పరిస్థితుల్లో దాన్ని సమర్థవంతంగా ఎదుర్కొని ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించాలి. అర్నబ్ తుపానును సమర్థవంతంగా ఎదుర్కొని ఎవరికీ ఇబ్బంది లేకుండా చేసే బాధ్యత తీసుకుంటాను" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 'అర్నబ్' తుపాను సృష్టించిన బీభత్సం నేపథ్యంలో గురువారం ఆయన కృష్ణా, పశ్చిమ గోదావరి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ చర్యలను, భవిష్యత్ ప్రణాళికలను సుదీర్ఘంగా వివరించారు. గతంలో 1977 దివిసీమ తుపాను, 1996 కోనసీమ తుపాను సృష్టించిన విధ్వంసాలను గుర్తు చేసుకున్న చంద్రబాబు, ఆ అనుభవాలతో ఈసారి పటిష్టమైన ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు. "ఈసారి ఒకే ఒక్క టార్గెట్ పెట్టుకున్నాను, ప్రాణనష్టం సున్నాగా ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నా. దురదృష్ట వశాత్తు ఏడుగురు ప్రాణాలు కోల్పో యారు. టెక్నాలజీని ఉపయోగించి తుఫాను గమనాన్ని ఎప్పటి కప్పుడు అంచనా వేశాం. రాత్రంతా యంత్రా ంగాన్ని అప్రమత్తం చేశాం. ఎన్డీఆర్ ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పోలీస్, ఫైర్ విభా గాలను మోహరించాం. ఏ ప్రాంతం లో ఎంత తీవ్రత ఉంటుందో నిమిష నిమిషానికి సమా చారం అందించాం.

10 లో



రాజ్యాంగాన్ని కాపాడుకోవాలనుకునే వారందరూ

ఢిల్లీ మార్చ్‌కు రావాలి : రాహుల్

న్యూఢిల్లీ , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): ఓట్ చోరీకి వ్యతిరేకంగా నవంబర్ 1న ఢిల్లీలో నిర్వహించే మెగా మార్చ్‌కు అందరూ తప్పకుండా రావాలని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా కోరారు. ఇది ఒక రాజకీయ పార్టీ నడిపే మార్చ్ కాదని.. భారతదేశ ఆత్మ తరఫున నిర్వహిస్తున్న మార్చ్ అని రాహుల్ అన్నారు. 'ఓట్ చోరీని అడ్డుకోవడానికి ఢిల్లీలోని రాంలీలా మైదాన్‌లో నవంబర్ 1న మెగా మార్చ్ నిర్వహిస్తున్నాం. ప్రతి ఒక్కరూ మార్చ్‌లో పాల్గొనాలి. ఇది ఒక రాజకీయ పార్టీ నిర్వహిస్తున్న మార్చ్ కాదు. భారతదేశ ఆత్మ తరఫున నిర్వహిస్తున్న మార్చ్. నరేంద్ర మోదీ, అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్‌లతో విసిగిపోయిన వారందరూ.. ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని కాపాడాలనుకునే వారందరూ ఈ మార్చ్‌లో పాల్గొనాలి. ఇది దేశం మొత్తం తెలిపే నిరసన. పోలీసుల లాఠీలకు భయపడకండి. రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రతి విద్యార్థి సంఘం ఈ మార్చ్‌లో పాల్గొనాలి. మీ ఆలోచనలు, వ్యక్తీకరణపై దాడి జరుగుతోందని భావిస్తే తప్పకుండా రండి' అంటూ రాహుల్ ఎక్స్ లో పోస్ట్ చేశారు.

తుపాను బాధితులకు అండగా నిలవండి : జగన్



తాడేపల్లి , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): అర్నబ్ తుపాను బాధిత ప్రాంతాల్లో ప్రజలకు అండగా నిలవాలని వైసీపీ అధినేత జగన్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సహాయక చర్యలు విఫలమయ్యాయని విమర్శించారు. అధికార పార్టీ నేతలు 'బియ్యం మాఫియా'ను ప్రోత్సహిస్తూ కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి జిల్లా అధ్యక్షులు, రీజనల్ కో-ఆర్డినేటర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ... 'గ్రామ, వార్డు సచివాలయాల నిర్వీర్యం, వాలంటీర్ల వ్యవస్థ రద్దు ప్రభావం తుపాను సహాయక చర్యలపై స్పష్టంగా కనిపిస్తోంది. ప్రభుత్వం విపత్తులను ఆదాయ వనరుగా మార్చుకోవాలనుకుంటోంది' అని విమర్శించారు. సోనా మసూరి బియ్యం ధర కేజీ రూ.90 దాటిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వంలోని కీలక నేతలే బియ్యం ధరల పెరుగుదలకు కారణమని ఆరోపించారు. 'మంత్రి పయ్యావుల వియ్యంకుడు సహా టీడీపీ నేతలు బియ్యాన్ని మార్కెట్లోకి రానీయకుండా బ్లాక్ చేసి, ఎక్స్‌పోర్టు చేస్తున్నారు. విపత్కర పరిస్థితుల్లోనూ బియ్యం మాఫియాను ప్రోత్సహిస్తున్నారు' అని జగన్ వ్యాఖ్యానించారు. తుపాను కారణంగా వరి, ఆక్వా, పండ్ల తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఈ క్లిష్ట సమయంలో బాధితులకు తోడుగా నిలవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ధాన్యం సేకరణలో రైతులకు అండగా ఉంటూ, ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేసేలా ఒత్తిడి తీసుకురావాలని జగన్ స్పష్టం చేశారు.

పింఛన్ల పంపిణీలో టీడీపీ జోక్యం వద్దు: ఎన్నికల సంఘానికి వైసీపీ ఫిర్యాదు

పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని అడ్డుపెట్టుకుని తెలుగుదేశం పార్టీ నేతలు ఓటర్లను ప్రభావితం చేసే ప్రమాదం ఉందని వైసీపీ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ తరుణంలో తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరుతూ కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలకు లేఖ రాసింది. అక్టోబర్ 30వ తేదీన జరగనున్న



అర్నబ్ తుపాను అనంతర చర్యలు

రంగంలోకి దిగిన పవన్ కల్యాణ్!

అమరావతి , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): అర్నబ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనులను వేగవంతం చేయాలని, ప్రజారోగ్యం విషయంలో ఎలాంటి ఆపద తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు త్వరగా నెలకొనేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజారోగ్య పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలను వేగంగా అమలు చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 9

విజయవాడ మేయర్‌గా వంగవీటి రాధా గెలుపు : ఎంపీ కేశినేని

విజయవాడ , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): విజయవాడ మేయర్‌గా వంగవీటి రాధా భారీ మెజార్టీతో గెలుస్తారని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల తేదీ సమీపించిన వేళ ఎంపీ పలు వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్టీఆర్ జిల్లాలో కూటమి పార్టీల నేతలు సమన్వయంతో పని చేస్తున్నారని చెప్పారు. 'కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారిగా స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ ఎన్నికల్లో ఎక్కడా రెబెల్స్ లేకుండా చూశాం. అయినా అక్కడక్కడా కొంతమంది పోటీలో రెబెల్స్‌గా ఉన్నారు. వారు తీరు మార్చుకోకుంటే.. పార్టీల నుంచి సస్పెండ్ చేస్తాం' అని ఎంపీ కేశినేని శివనాథ్ హెచ్చరించారు. అనంతరం ఈ ఎన్నికల్లో కూటమి ఘనవిజయం సాధిస్తుందని కేశినేని శివనాథ్ చెప్పారు. 'మాకు ఉన్న సర్వేల ప్రకారం విజయవాడలోని మేయర్‌గా వంగవీటి రాధా గెలవబోతున్నారు. అలాగే నగరంలోని 86 వార్డుల అభ్యర్థులూ విజయం సాధించబోతున్నారు. కూటమి ప్రభుత్వంలో చెప్పినవన్నీ చేశాం. అభివృద్ధి చేసి చూపించాం. 26వేల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చాం.



శాశ్వత నివాస, యాజమాన్య హక్కులు కల్పించి, 40 ఏళ్ల సమస్యలను పరిష్కరించాం. అందుకే కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలే నిర్ణయించారు' అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైసీపీపై ఎంపీ కేశినేని శివనాథ్ మండిపడ్డారు. ఆ పార్టీ నేతలు చెప్పే మాట్లాల్లో ఏదీ నిజం ఉండదని, అన్నీ అబద్ధాలే ప్రచారం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ హయంలో కాంట్రాక్టర్లకు డబ్బులు కూడా చెల్లించలేదని ఆరోపించారు.


APTEL/26/A2902

గ్లోబల్ వార్త
తెలుగు దినపత్రిక

సంపాదకీయం

సమయ దారిద్ర్యమే అసలు పేదరికం

సాధారణంగా సమాజాన్ని పైపై నుంచి పరిశీలించేవారికి ఆకాశాన్నంటే అద్దాల భవనాలు, నిరంతరం ఎగబాకుతున్న స్టాక్ మార్కెట్ సూచీలు, ఆరు లైన్ల జాతీయ రహదారులు, విస్తరిస్తున్న ఐటీ కారిడార్లు రంగుల మాయాజాలంలా కనిపిస్తుంటాయి. ఇవన్నీ చూసి దేశం శరవేగంగా అభివృద్ధి చెందుతోందనే ప్రచారం హోరెత్తుతుంటుంది. కానీ, ఏ దేశ ఆర్థిక వ్యవస్థనైనా కేవలం కాగితాల మీద అంకెలలోనో, పారిశ్రామిక ఉత్పత్తిలోనో కాకుండా, ఉత్పత్తి సంబంధాల లోతుల్లో వెతికినప్పుడే అసలు వాస్తవం బయటపడుతుంది. ఆ కోణంలోంచి చూస్తే, ఈ అభివృద్ధి పునాదులు ఎక్కడో, ఆ పునాదుల కింద ఎవరి చెమట ఉచితంగా ఆవిరైపోతున్నదో తెలుస్తుంది. మహిళల శ్రమ అనగానే దానికి 'సేవ' అనే పవిత్రమైన రంగు పులిమి వారి రక్తాన్ని చౌకగా పిండేయడంలో ప్రైవేటు సంస్థల కంటే ప్రభుత్వాలే క్రూరంగా వ్యవహరిస్తున్నాయి. మహిళలు ఎదుర్కొంటున్న అత్యంత ప్రమాదకరమైన అంశం 'సమయ దారిద్ర్యం' తన కోసం తాను కేటాయించుకోవడానికి కనీస సమయం లేకపోవడం కూడా మనిషికి అతి భయంకరమైన పేదరికమే యావత్ పెట్టుబడిదారీ వ్యవస్థ నడుస్తున్నది సమాజంలో సగభాగమైన మహిళల మీదే. సాధారణ శ్రామిక కుటుంబాన్ని ఉదాహరణగా తీసుకుంటే ఈ దోపిడీ స్వరూపం కళ్లకు కడుతుంది. తెల్లవారుఝామున ఐదు గంటలకే నిద్రలేచి, ఇల్లు ఊడ్చి, పొయ్యి వెలిగించి, వంట చేసి, భర్తకు క్యారేజీ కట్టి, పిల్లల్ని బడికి తయారుచేసి పంపి, ఆ తర్వాత తానూ కూలిపనికో, చిన్నపాటి ప్రైవేటు ఉద్యోగానికో పరుగులు తీసే సగటు మహిళ దినచర్యనే తీసుకుందాం. సంప్రదాయ బూర్జువా ఆర్థికశాస్త్రం దృష్టిలో ఆమె ఉదయం నుంచి రాత్రి వరకు ఇంట్లో చేసే ఈ చాకిరీకి ఎలాంటి ఆర్థిక విలువా లేదు. అది దేశ ఆర్థిక వ్యవస్థకు ఏ మాత్రం లెక్కలోకి రాని, కేవలం కుటుంబం మీద 'ప్రేమ'తో, 'బాధ్యత'తో చేసే వ్యక్తిగత సేవ మాత్రమే. కానీ, ఆ ఇంటి యజమాని అయిన పురుషుడు ఫ్యాక్టరీకో, ఆఫీసుకో వెళ్లి పది గంటల పాటు యంత్రంలా పనిచేసి, యజమానికి లక్షల రూపాయల అదనపు విలువను సృష్టించి పెడుతున్నాడంటే, ఆ శారీరక, మానసిక శక్తి అతనికి ఎక్కడి నుంచి వస్తున్నట్టు? పెట్టుబడిదారీ ఉత్పత్తికి అత్యంత కీలకమైన 'శ్రామిక శక్తి'ని ప్రతిరోజూ ఇంట్లో పునరుత్పత్తి చేస్తున్నది అక్షరాలా మహిళల శ్రమే. ఇంట్లో మహిళ ఈ పనిని ఉచితంగా చేయకపోతే, ఫ్యాక్టరీ యజమానే ఆ కార్మికుడికి మూడు పూటలా భోజనం, వసతి, బట్టలు ఉతికే ఖర్చు, పిల్లల సంరక్షణ ఖర్చు భరించాలి. అప్పుడు యజమాని లాభాలన్నీ ఆవిరైపోతాయి. దానర్థం, యజమాని తన లాభాలను పెంచుకోవడానికి కార్మికుడికి ఇవ్వాల్సిన జీతాన్ని కోత కోస్తూ, ఆ భారాన్ని మహిళల ఉచిత గృహ శ్రమ ద్వారా అతి తెలివిగా ఆదా చేసుకుంటున్నాడు. ఈ దోపిడీని కప్పిపుచ్చడానికి పితృస్వామ్య వ్యవస్థ అనాదిగా వేసిన అందమైన ముసుగులే 'ఇల్లాలు', 'తల్లిప్రేమ', 'త్యాగమయి' లాంటి కీర్తనలు. ఈ ముసుగులను తొలగించి, ఇంటి పని అనేది ప్రేమ కాదు, అదొక కఠినమైన శ్రమ అని గుర్తించనంత కాలం మహిళల ఆర్థిక బానిసత్వానికి అంతం ఉండదు. జాతీయ గణాంక కార్యాలయం నిర్వహించిన 'టైమ్ యూజ్ సర్వే' ప్రకారం, భారతదేశంలో మహిళలు ప్రతిఫలం లేని ఇంటి పనుల కోసం రోజుకు సగటున ఆరు గంటలు వెచ్చిస్తుంటే, పురుషులు కేవలం 90 నిమిషాల లోపే సమయాన్ని కేటాయిస్తున్నారు. ఆక్స్‌ఫామ్ ఇండియా నివేదికల ప్రకారం భారతీయ మహిళలు ప్రతిరోజూ చేసే ఉచిత ఇంటి పనికి కనీస వేతనం కట్టి లెక్కిస్తే, దాని విలువ ఏడాదికి సుమారు రూ.19 నుంచి 22 లక్షల కోట్ల వరకు ఉంటుంది. ఇది మన దేశ జీడీపీలో దాదాపు 15 నుంచి 17శాతానికి సమానం. ఇంత భారీ ఆర్థిక విలువను మహిళల శ్రమను ప్రభుత్వాలు 'అనుత్పాదక శ్రమ' కింద జమకట్టడం కంటే పెద్ద వక్రీకరణ మరొకటి లేదు. 1990ల తర్వాత దేశంలో ప్రవేశపెట్టిన ప్రపంచీకరణ, నయా ఉదారవాద ఆర్థిక విధానాలు మహిళల జీవితాల్లో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చాయని, వారికి ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించాయని ఊదరగొడుతున్నారు. కానీ, ప్రఖ్యాత సామాజిక శాస్త్రవేత్త నాన్సీ ఫ్రేజర్ చెప్పినట్లుగా ఇదొక మోసం. స్త్రీవాద ఉద్యమాలు మహిళలకు ఇంటి బయట పనిచేసే హక్కు కావాలని పోరాడితే, పెట్టుబడిదారీ వ్యవస్థ ఆ డిమాండ్‌ను తన లాభాల కోసం అత్యంత చాకచక్యంగా మలుచుకుంది. మహిళలను ఉద్యోగాల్లోకి తీసుకురావడం ద్వారా మొత్తం శ్రామికుల సంఖ్యను పెంచి, కార్మికుల కనీస వేతనాల విలువను అమాంతం పడగొట్టడంలో కార్పొరేట్ వ్యవస్థ విజయం సాధించింది. నేడు ద్రవ్యోల్బణం, ప్రైవేటీకరణ వల్ల భార్యాభర్తలు ఇద్దరూ పది గంటల చొప్పున అహర్నిశలు శ్రమిస్తేగానీ ఇల్లు గడవని దుస్థితి. సాఫ్ట్‌వేర్, రిటైల్, ప్రైవేట్ రంగాల్లో యజమానుల దోపిడీకి గురై ఇంటికి తిరిగి వచ్చే మహిళలకు ఇంట్లో మళ్లీ వంట, పిల్లల చదువు, వృద్ధుల సేవ అనే 'రెండో షిఫ్ట్' మెడపై కత్తిలా ఎదురు చూస్తుంటుంది. నగరాల్లో 'గిగ్ ఎకానమీ' సృష్టిస్తున్న వైరుధ్యం మరింత సంక్లిష్టమైనది. కాస్త ఆర్థిక స్తోమత ఉన్న ఎగువ మధ్యతరగతి మహిళలు తమ ఉద్యోగాలకు వెళ్లడానికి వీలుగా, ఇంటి పనుల కోసం వేరొక పేద మహిళను పనిలో పెట్టుకుంటున్నారు. అంటే, ఇక్కడ పితృస్వామ్యం విధించిన ఇంటిపని భారం రద్దయిపోలేదు, అది కేవలం ఉన్నత వర్గ మహిళ భుజాల మీది నుంచి అట్టడుగు దళిత, బహుజన మహిళ భుజాల మీదకు బదిలీ అయ్యింది. యాప్ ఆధారిత కంపెనీలు ఈ గృహ కార్మికులను 'భాగస్వాములు' అనే ముద్దుపేరుతో పిలుస్తూ పీఎఫ్, ఈఎస్ఐ, ప్రసూతి సెలవుల లాంటి కనీస హక్కులను ఎగ్గొడుతున్నాయి. కార్పొరేట్ బోర్డు రూముల్లో మహిళా సీఈఓలను చూసి మనం మురిసిపోతున్నాం కానీ, ఆ సీఈఓల ఇళ్లలోనే ఎటువంటి కార్మిక హక్కులు లేకుండా అదృశ్య బానిసలుగా మగ్గుతున్న అసంఖ్యాక మహిళల శ్రమ పునాదుల మీదే ఈ నయా ఉదారవాద సౌధం నిలబడి ఉందన్న చేదు వాస్తవాన్ని విస్మరిస్తున్నాం. గ్రామీణ, వ్యవసాయ ఆధారిత ప్రాంతాల వైపు చూస్తే ఈ శ్రమ దోపిడీ మరింత భయానకం. అప్పుల బాధతో పురుషులు వలస వెళ్లినా, ఆత్మహత్యలు చేసుకున్నా గ్రామాల్లో మిగిలిపోయి ఆ ఛిద్రమైన ఆర్థిక వ్యవస్థను తమ భుజాలపై మోస్తున్నది మహిళలే. అడవికి వెళ్లి వంట చెరకు తేవడం, కిలోమీటర్ల నడిచి నీళ్లు మోయడం లాంటి శ్రమను దేశ ఆర్థిక కార్యకలాపాలుగా ఎవరూ గుర్తించరు. ఈ దోపిడీ ప్రక్రియలో సంక్షేమ రాజ్యంగా చెప్పుకునే ప్రభుత్వాల పాత్రను కూడా ప్రశ్నించాలి. ప్రజలకు ఆరోగ్యం, పౌష్టికాహారం అందించాల్సిన మౌలిక బాధ్యతను నెరవేర్చడానికి దేశవ్యాప్తంగా పనిచేస్తున్న సుమారు 50 లక్షల మందికి పైగా ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు... వారంతా మహిళలే. కానీ, రాజ్యం వీరిని కార్మికులుగా గుర్తించడానికి నిరాకరిస్తోంది. సామాజిక కార్యకర్తల పేరుతో కనీస వేతనం, పెన్షన్ ఇవ్వకుండా కేవలం 'గౌరవ వేతనం' విదిలిస్తూ పీడిస్తోంది. మహిళల శ్రమ అనగానే దానికి 'సేవ' అనే పవిత్రమైన రంగు పులిమి వారి రక్తాన్ని చౌకగా పిండేయడంలో ప్రైవేటు సంస్థల కంటే ప్రభుత్వాలే క్రూరంగా వ్యవహరిస్తున్నాయి. ఈ మొత్తం క్రమంలో మహిళలు ఎదుర్కొంటున్న అత్యంత ప్రమాదకరమైన అంశం 'సమయ దారిద్ర్యం'. తన కోసం తాను కేటాయించుకోవడానికి కనీస సమయం లేకపోవడం కూడా మనిషికి అతి భయంకరమైన పేదరికమే.



ఎడిటర్ : దొండ్లవాగు భవ్య

గిడ్డి ఈశ్వరికి చంద్రబాబు ఝలక్!



అల్లూరి సీతారామరాజు జిల్లా , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): పాడేరు జెడ్పీటీసీ స్థానాన్ని తన కుమార్తెకు ఇప్పించి, జడ్పీ చైర్‌పర్సన్ పదవిని దక్కించుకోవాలనుకున్న మాజీ ఎమ్మెల్యే, పాడేరు టీడీపీ ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి ఆశలు నెరవేరలేదు. టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబుతో పాటు కూటమి పెద్దల వద్ద చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో ఆమెకు నిరాశ ఎదురైంది.తన కుమార్తె కీర్తి మధుమితను పాడేరు జెడ్పీటీసీ స్థానానికి టీడీపీ అభ్యర్థిగా బరిలోకి దింపాలని భావించిన గిడ్డి ఈశ్వరి.. నామినేషన్ కార్యక్రమాన్ని పాడేరులో అట్టహాసంగా నిర్వహించారు. ముందు జాగ్రత్తగా నామినేషన్ల చివరి రోజున తాను కూడా పాడేరు జెడ్పీటీసీ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల ప్రచారం కోసం రూ.లక్షలు వెచ్చించి ప్రచార రథాన్ని సైతం సిద్ధం చేసుకున్నారు.అయితే, ఇదే స్థానానికి కూటమిలోని బీజేపీ, జనసేన పార్టీల నుంచి ఇద్దరేసి అభ్య ర్థులు నామినేషన్లు దాఖలు చేయడంతో పరి స్థితి మారింది. తన కుమార్తె టీడీపీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన స్థానంలోనే బీజేపీ, జనసేన అభ్యర్థులు బరిలోకి దిగడంతో ఈశ్వరిలో ఆందోళన మొదలైంది. తన కుమార్తెకు టీడీపీ నుంచి బీ--ఫారం వస్తుందనే ఆశతో సీఎం చంద్రబాబుతో పాటు మంత్రి లోకేష్, ఇతర టీడీపీ ముఖ్య నేతలను ఆమె అభ్యర్థించినా ఫలితం లేకపోయింది. బీజేపీ, జనసేన నేతలను సైతం కలిసి తన కుమార్తెకు న్యాయం చేయాలని కోరినట్లు ప్రచారం జరిగింది. నామినేషన్ దాఖలు చేసిన రోజు నుంచి బీ--ఫారం అందజేయడానికి గడువు ముగిసిన మంగళవారం వరకు గిడ్డి ఈశ్వరి చేసిన ప్రయత్నాలేవీ ఫలించలేదు. నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్నప్పటికీ తన కుమార్తెకు జెడ్పీటీసీ టికెట్ ఇప్పించుకోలేని పరిస్థితి ఆమెకు ఎదురైంది. చివరకు పాడేరు జెడ్పీటీసీ స్థానాన్ని బీజేపీ అభ్యర్థి నందోలి ఉమామహేశ్ దక్కించుకున్నారు. కూటమి నేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్, మాధవ్ పాడేరు జెడ్పీటీసీ స్థానాన్ని బీజేపీకి కేటాయించడంతో గిడ్డి ఈశ్వరి రాజకీయంగా ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కోవాల్సి వచ్చింది.

ఎన్నికల బరిలో తల్లీకూతుళ్లు

ఒకే కుటుంబం.. రెండు ఎంపీటీసీ స్థానాలు



ఎన్టీఆర్ జిల్లా, పెనుగంచిప్రోలు , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): స్థానిక ఎన్నికల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఒకే కుటుంబానికి చెందిన తల్లీకూతుళ్లు ఎన్నికల బరిలో నిలిచారు. వేర్వేరు ఎంపీటీసీ సెగ్మెంట్ల నుంచి పోటీ చేస్తూ ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రచారం ముమ్మరం చేశారు. పెనుగంచిప్రోలులోని రెండో ఎంపీటీసీ సెగ్మెంట్ నుంచి తల్లి దేరంగుల మహాలక్ష్మి, నాలుగో ఎంపీటీసీ సెగ్మెంట్ నుంచి కుమార్తె రేణుక పోటీ చేస్తున్నారు. పార్టీ అధిష్ఠానం నుంచి ఎంపీపీ పదవి ఇస్తామన్న హామీ లభించడంతో వైసీపీ నాయకుడు శ్రీను వీరిని ఎన్నికల బరిలోకి దింపినట్లు సమాచారం. ప్రస్తుతం తల్లీకూతుళ్లు ఇద్దరూ తమ తమ సెగ్మెంట్లలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. స్థానిక సమస్యల పరిష్కారంతో పాటు పలు హామీలను ప్రజల ముందుంచుతూ తమకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మహిళలు వేర్వేరు ఎంపీటీసీ స్థానాల నుంచి పోటీ చేయడం పెనుగంచిప్రోలులో చర్చ నీయాంశంగా మారింది. ఎన్నికల ప్రచారంలో తల్లీ కూతుళ్లు ప్రజల మద్దతు కూడగట్టేందుకు ప్రయ త్నిస్తున్నారు. మొత్తానికి, పెనుగంచిప్రోలులో తల్లీకూతుళ్ల ఎన్నికల పోటీ స్థానికంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది.

తుఫాను సమయంలో రైతులకు సూచనలు

భీమునిపట్నం , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): తుఫాను సమయంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలను ఉద్యాన శాఖ అధికారిని భాను పుష్ప లీలావతి తెలియచేసారు. తుఫాను సమయంలో బలమైన గాలులు, వర్షాల వల్ల పంటలు ఒరిగిపోవడం, కొమ్మలు విరిగిపోవడం మరియు వేర్లు దెబ్బతినడం వంటి నష్టాలు జరుగుతాయి. పంట రక్షణ కోసం రైతులు ?తోటల్లో నీటి పారుదల నాళాల ఏర్పాటు చేయడం, వర్షపు నీరు తోటల్లో నిలిచిపోకుండా వెంటనే బయటకు వెళ్లేలా డ్రైనేజీ (నీటి యాజమాన్యం) కాల్వలను శుభ్రం చేసుకోవాలన్నారు.

లేకపోతే వేరుకుళ్లు, మొదలుకుళ్లు తెగుళ్లు ఆశించే ప్రమాదం ఉంటుందని, పందిరి పంటలు, టమాటా, మిరప వంటి తోటలకు కట్టెలతో ఆధారాలు ఏర్పాటు చేసి మొక్కలు పడిపోకుండా కట్టాలన్నారు. తుఫాను ముగిసే వరకు ఎలాంటి ఎరువులు, పురుగుమందులు చల్లకూడదని, బహువార్షిక పంటల్లో (మామిడి, కొబ్బరి, జామ, సపోటా మొదలైనవి) ప్రత్యేక జాగ్రత్తలు: గాలుల ధాటికి చెట్ల కొమ్మలు విరిగిపోకుండా బారమైన, ఎండు మరియు బలహీనమైన కొమ్మలను ముందుగానే తొలగించాలన్నారు. చిన్న లేదా లేత చెట్లకు కర్రలు/వెదురు బొంగులతో ఆధారాలు ఇచ్చి గట్టిగా కట్టాలని, కొబ్బరి, ఆయిల్ పామ్ తోటల్లో పండిన మట్టలు, ముదిరిన గెలలను తొలగించాలి. అరటి తోటల్లో గాలి ఉధృతికి చెట్లు విరగకుండా ప్రతి చెట్టుకు వెదురు బొంగులతో మద్దతు ఇవ్వడం చాలా ముఖ్యం అని అన్నారు. తుఫాను తగ్గిన వెంటనే చెట్ల మొదళ్ల వద్ద నీరు నిలవకుండా చూసుకోవాలి. గాలులకు విరిగిన కొమ్మలను తీసివేసి, గాయపడిన భాగాలపై 'బోర్డో పేస్ట్' లేదా కార్బండజిమ్ మందును పూయాలి. తోటలు కోలుకోవడానికి మరియు కొత్త వేర్లు రావడానికి తోట సాధారణ స్థితికి వచ్చాక సిఫారసు చేసిన పోషకాలను, లీటరు నీటికి 5 గ్రాముల 19-19-19 పిచికారీ చేయాలన్నారు.

అంతర్వేది సముద్ర తీరంలో కలకలం

- అంతర్వేది సమీపంలో సముద్రంలో చిక్కుకున్న వాణిజ్య నౌక
- 23 మంది సిబ్బంది రక్షణకు కోస్ట్‌గార్డ్ ఆపరేషన్
- మొగల్తూరు హెలిప్యాడ్‌కు తరలించేందుకు ఏర్పాట్లు



పశ్చిమ గోదావరి జిల్లా, మొగల్తూరు , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): అంబేద్కర్ కోనసీమ జిల్లా అంతర్వేది సమీపంలో సముద్రంలో చిక్కుకున్న వాణిజ్య నౌకలోని 23 మంది సిబ్బందిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చేందుకు కోస్ట్‌గార్డ్ అధికారులు రక్షణ చర్యలు చేపట్టారు. విశాఖపట్నం నుంచి సింగపూర్‌కు బయలుదేరిన ఈ నౌకలో సాంకేతిక లోపం తలెత్తడంతో సముద్రంలో చిక్కుకున్నట్లు సమాచారం. అర్ణబ్ తుఫాన్ తీరం దాటే సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. నౌకలో చిక్కుకున్న 23 మంది సిబ్బందిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చేందుకు కోస్ట్‌గార్డ్ సిబ్బంది ప్రత్యేక ఆపరేషన్ ప్రారంభించారు. ఇందులో భాగంగా హెలికాప్టర్ ద్వారా సిబ్బందిని పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరులోని హెలిప్యాడ్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. స్థానిక పోలీసుల సహకారంతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. నౌకలో ఉన్న సిబ్బందిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చేందుకు అధికారులు అన్ని విధాలా ప్రయత్నిస్తున్నారు. మరోవైపు, ప్రత్యామ్నాయ ప్రణాళికలో భాగంగా సిబ్బందిని మరో నౌకలోకి తరలించే అవకాశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. సముద్రంలో నెలకొన్న పరిస్థితులు, నౌకలో తలెత్తిన సాంకేతిక సమస్యల నేపథ్యంలో రక్షణ చర్యలను వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. అయితే, 23 మంది సిబ్బందిని ఒడ్డుకు చేర్చే ప్రక్రియ పూర్తయినట్లు అధికారిక సమాచారం వెలువడాల్సి ఉంది.

తుఫాన్ బాధిత మత్స్యకారులకు అండగా మంత్రి

- పొన్నపల్లిలో పర్యటన.. బోట్లు కోల్పోయిన మత్స్యకారులకు గొట్టిపాటి రవికుమార్ భరోసా
- నష్టాల వివరాలు సేకరించి బాధితులను ఆదుకోవాలని అధికారులకు ఆదేశాలు



పశ్చిమ గోదావరి జిల్లా, నరసాపురం , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): అర్ణబ్ తుఫాన్ ప్రభావంతో బోట్లు కోల్పోయి తీవ్రంగా నష్టపోయిన మత్స్యకారులను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరామర్శించారు. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం మండలం పొన్నపల్లిలో ఆయన పర్యటించి, తుఫాన్ కారణం గా నష్టపోయిన మత్స్యకారులను కలిసి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి వైపరీత్యం కారణంగా జీవనోపాధికి అవసరమైన బోట్లు కోల్పోయిన మత్స్యకారులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు.తుఫాన్ ప్రభావంతో బోట్లు దెబ్బతినడం లేదా కోల్పోవడంతో మత్స్యకారులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చేపల వేటపై ఆధారపడి జీవించే కుటుంబాలకు బోట్లు ప్రధాన జీవనాధారం కావడంతో వాటికి జరిగిన నష్టం వారి ఉపాధిపై ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలో పొన్నపల్లిలో పర్యటించిన మంత్రి బాధిత మత్స్యకారులను పరామర్శించి, వారికి జరిగిన నష్టాన్ని తెలుసుకున్నారు. తుఫాన్ కారణంగా మత్స్యకారులకు జరిగిన నష్టాన్ని పరిశీలించి, వివరాలను సేకరించాలని సంబంధిత అధికారులకు మంత్రి సూచించినట్లు సమాచారం. బాధితుల సమస్యలను గుర్తించి, వారికి అవసరమైన సహాయ చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మత్స్యకారులకు జరిగిన నష్టంపై సమగ్ర వివరాలు సేకరించి, ప్రభుత్వానికి నివేదించడం ద్వారా సహాయక చర్యలకు మార్గం సుగమం చేయాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో మత్స్యకారులు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, వారి సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి పేర్కొన్నట్లు సమాచారం. బోట్లు కోల్పోయిన కుటుంబాలకు అవసరమైన సహాయం అందించే అంశంపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటనలో నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు, నరసాపురం టీడీపీ ఇన్‌చార్జి పుత్తూరు రామరాజు, మాజీ ఎమ్మెల్సీ, శాసన మండలి మాజీ చైర్మన్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన మత్స్యకారుల సమస్యలను తెలుసుకున్నారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన మత్స్యకారులకు సకాలంలో సహాయం అందించడం, వారు తిరిగి జీవనోపాధిని కొనసాగించేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో మంత్రి పర్యటనతో బాధితుల సమస్యలు అధికారుల దృష్టికి వెళ్లాయి.

అన్నదాత ఆవేదనకు భరోసా

- తుఫాన్ దెబ్బకు నష్టపోయిన అన్నదాతలకు అండగా ఉంటాం
- దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు
- పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందేలా చేయాలని అధికారులకు సూచన



కొత్తపేట , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): అర్ణబ్ తుఫాన్ ప్రభావంతో పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు భరోసా ఇచ్చారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన అన్నదాతలను ఆదుకుంటామని స్పష్టం చేశారు. గురువారం రావుల పాలెం మండలంలోని కొమరాజులంక, పొడగట్లపల్లి గ్రామాల్లో ఆయన పర్యటించి, దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. తుఫాన్ కారణంగా పంటలు దెబ్బతిని ఆర్థికంగా నష్టపోయిన రైతులను ఎమ్మెల్యే పరామర్శించారు. పంటల పరిస్థితి, రైతులకు జరిగిన నష్టం గురించి అడిగి తెలుసుకున్నారు. నెలల తరబడి కష్టపడి సాగు చేసిన పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యం కారణంగా నష్టం వాటిల్లడం బాధాకరమని పేర్కొన్నారు. రైతులు అధైర్యపడవద్దని, వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. పంట నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను అంచనా వేయాలని ఎమ్మెల్యే సూచించారు. దెబ్బతిన్న పంటల వివరాలను సమగ్రంగా సేకరించి, నష్టాన్ని అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదికలు పంపించాలని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి రైతుకు పరిహారం అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వ్యవసాయంపై ఆధారపడి జీవించే రైతులు ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.

తుఫాన్ కారణంగా పంటలు దెబ్బతిన్న రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారికి అవసరమైన సహాయం అందేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. కొమరాజులంక, పొడగట్లపల్లి గ్రామాల్లో పంట నష్టాల పరిశీలనతో పాటు రైతుల సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే పర్యటనతో బాధిత రైతుల్లో తమ సమస్యలు అధికారుల దృష్టికి చేరుతాయనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

ప్రకృతి ప్రకోపం... పంటలకు తీవ్ర నష్టం

- అర్ణబ్ తుఫాన్ బీభత్సం.. రైతులకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే
- రంగంలోకి దిగి సహాయక చర్యలను పర్యవేక్షించిన ఎమ్మెల్యే
- అమలాపురం--రావులపాలెం రహదారిపై తొలగించిన కూలిన చెట్లు



కొత్తపేట , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): అర్ణబ్ తుఫాన్ ధాటికి కొత్తపేట నియోజకవర్గం తీవ్రంగా నష్టపోయిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆవేదన వ్యక్తం చేశారు. తుఫాన్ కారణంగా రైతులు పంటలను కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నష్టపోయిన రైతులందరినీ ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. బుధవారం ఉదయం నుంచే తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే.. దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించడంతో పాటు, రహదారులపై కూలిన చెట్ల తొలగింపు, ఇతర సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షించారు.తుఫాన్ ప్రభావంతో అమలాపురం--రావులపాలెం ప్రధాన రహదారిపై పలుచోట్ల భారీ వృక్షాలు నేలకొరిగాయి. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా పలివెల కండ్రిగ సమీపంలో పెద్ద పెద్ద చెట్లు కూలిపోవడంతో వాహనాలు ముందుకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. హైదరాబాద్ నుంచి అమలాపురం వస్తున్న బస్సులు సైతం మార్గమధ్యంలో నిలిచిపోయాయి. బస్సుల్లో ప్రయాణిస్తున్న మహిళలు, చిన్నారులు, వృద్ధులు రాత్రంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం వరకు కొందరు ప్రయాణికులు బస్సులు, కార్లలోనే ఉండాల్సి వచ్చిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ నేపథ్యంలో కొత్తపేట మండలం పలివెల వంతెన నుంచి మోడేకుర్రు శివారు వరకు రహదారిపై పడిపోయిన చెట్లను తొలగించేందుకు జేసీబీలను రప్పించారు. కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే స్వయంగా సహాయక చర్యల్లో పాల్గొని, చెట్ల తొలగింపు పనులను పర్యవేక్షించారు. దీంతో అమలాపురం--రావులపాలెం మార్గంలో వాహనాల రాకపోకలను పునరుద్ధరించేందుకు చర్యలు వేగవంతమయ్యాయి. తుఫాన్ కారణంగా వరి, అరటి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని బండారు సత్యానందరావు తెలిపారు. మరో పది రోజుల్లో కోతలు కోసుకుని ధాన్యాన్ని ఇంటికి చేర్చుకోవాలనుకున్న రైతులకు తుఫాన్ తీరని నష్టాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్రేయపురం మండలంలో అరటి తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, పులిదిండి, వద్దిపర్రు, లొల్ల, ఉచ్చిలి తదితర గ్రామాల్లో పంటలకు భారీ నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. ఎకరాకు సుమారు రూ.2 లక్షల వరకు పెట్టుబడి పెట్టిన రైతులు పంట నాశనం కావడంతో తీవ్రంగా నష్టపోయారని వివరించారు. ఆత్రేయపురం మండలంలో ఐదు వేల ఎకరాలకు పైగా వరి, మరో ఐదు వేల ఎకరాలకు పైగా అరటి సాగు ఉందని ఎమ్మెల్యే తెలిపారు. కొత్తపేట, రావులపాలెం, ఆత్రేయపురం, ఆలమూరు మండలాల్లో రైతులు అధికంగా నష్టపోయారని పేర్కొన్నారు. పంట నష్టపోయిన రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో సేకరించి, నష్టాన్ని అంచనా వేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. సమగ్ర నివేదికలను ఉన్నతాధికారులకు పంపించి, అర్హులైన రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, తుఫాన్ వల్ల జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధితులకు సహాయం అందేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. రైతుల పంట నష్టంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. తుఫాన్ నేపథ్యంలో నాలుగు మండలాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను ఎమ్మెల్యే పరిశీలించారు. మంగళవారం రాత్రి వేలాది మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు తెలిపారు. పునరావాస కేంద్రాల్లో బాధితులకు రాత్రి భోజనం, బుధవారం ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, తాగునీరు అందించే ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న ఇళ్లను కూడా పరిశీలించినట్లు తెలిపారు. కొన్ని ఇళ్లు పూర్తిగా దెబ్బతినగా, మరికొన్ని పెంకుటిళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు.

తుఫాన్ కారణంగా నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు, దెబ్బతిన్న విద్యుత్ లైన్లను పునరుద్ధరించేందుకు అధికారులు చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రహదారులను ముందుగా క్లియర్ చేసి రాకపోకలను పునరుద్ధరించడంతో పాటు, విద్యుత్ సరఫరాను తిరిగి అందుబాటులోకి తీసుకువచ్చేందుకు సంబంధిత శాఖల అధికారులు కృషి చేస్తున్నారని వివరించారు. ప్రభుత్వ అధికారులు సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నారని, కూటమి నాయకులు సైతం బాధితులకు సహాయం అందించేందుకు విస్తృతంగా కృషి చేస్తున్నారని బండారు సత్యానందరావు పేర్కొన్నారు.

తుఫాన్ కారణం గా రైతులు, ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, బాధితులకు అవసరమైన సహాయం అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

మున్సిపల్ ఎన్నికలకు పక్కా ఏర్పాట్లు

- నవంబర్ 1న పోలింగ్.. ఎన్నికల ఏర్పాట్లపై కమిషనర్ ధ్యానచంద్ర ఫోకస్!
- ఆంధ్ర లయోలా కళాశాలలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల పరిశీలన



విజయవాడ , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు--2026 నిర్వహణకు సంబంధించి విజయవాడ నగరపాలక సంస్థ అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. నవంబర్ 1న జరగనున్న పోలింగ్ నేపథ్యంలో ఎన్నికల సామగ్రి పంపిణీ, పోలింగ్ అనంతరం సామగ్రి స్వీకరణ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం విజయవాడలోని ఆంధ్ర లయోలా కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఎన్నికల సామగ్రి పంపిణీకి చేపట్టిన ఏర్పాట్లతో పాటు, పోలింగ్ ముగిసిన అనంతరం సిబ్బంది నుంచి సామగ్రిని తిరిగి స్వీకరించేందుకు సిద్ధం చేసిన వసతులను సమీక్షించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల నిర్వహణలో డిస్ట్రి బ్యూషన్, రిసెప్షన్ కేంద్రా లు కీలక పాత్ర పోషిస్తాయని కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. ఆంధ్ర లయోలా కళాశాలలోని పంపిణీ కేంద్రం నుంచి ఎన్నికల సామగ్రిని సంబంధిత పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరవేసేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఎన్నికల సిబ్బందికి సామగ్రి పంపిణీ చేసే సమయంలో క్రమబద్ధమైన విధానాన్ని అనుసరించాలని, సిబ్బంది మధ్య సమన్వయం ఉండేలా చూడాలని ఆదేశించారు. పంపిణీ ప్రక్రియలో ఎలాంటి గందరగోళం తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. పోలింగ్ పూర్తయిన తర్వాత ఎన్నికల సిబ్బంది నుంచి సామగ్రిని తిరిగి స్వీకరించే ప్రక్రియను కూడా అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని కమిషనర్ సూచించారు. రిసెప్షన్ కేంద్రంలో అవసరమైన కౌంటర్లు, సిబ్బంది, ఇతర మౌలిక సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల సామగ్రి స్వీకరణ సమయంలో ఎలాంటి గందరగోళానికి అవకాశం లేకుండా బాధ్యతలు స్పష్టంగా కేటాయించాలని, ప్రతి దశను పర్యవేక్షిస్తూ ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కమిషనర్ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ పి. సత్యకుమారి, పర్యవేక్షణ ఇంజనీర్లు చంద్రశేఖర్, దృశ్యంత్, జోనల్ కమిషనర్ కె. షమ్మీ, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్‌బాబు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఎన్నికల సామగ్రి పంపిణీ నుంచి పోలింగ్ అనంతరం తిరిగి స్వీకరించే వరకు ప్రతి దశను సమన్వయంతో నిర్వహించి, ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఒకరిని కాపాడబోయి.. ఇద్దరూ మృత్యుఒడికి

గోపాలపురంలో తీవ్ర విషాదం..బట్టలు ఆరేస్తుండగా విద్యుత్ షాక్..భార్యాభర్తలిద్దరూ మృతి



తూర్పుగోదావరి జిల్లా , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): ఇంట్లో బట్టలు ఆరేస్తుండగా జరిగిన విద్యుత్ ప్రమాదం ఓ కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది. ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్ తగలడంతో భార్యాభర్తలిద్దరూ మృతి చెందిన ఘటన తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఈ ఘటనతో స్థానికంగా విషాదఛాయలు అలముకున్నాయి. అందిన సమాచారం ప్రకారం.. ఇంట్లో బట్టలు ఆరేసేందుకు తీగపై దుస్తులు వేస్తుండగా తొలుత ఒకరికి విద్యుత్ షాక్ తగిలింది. ఇది గమనించిన జీవిత భాగస్వామి కాపాడేందుకు ప్రయత్నించగా, విద్యుత్ ప్రవాహం కారణంగా రెండో వ్యక్తి కూడా షాక్‌కు గురైనట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో ఇద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. ఒకేసారి భార్యాభర్తలిద్దరూ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తూ దర్యాప్తు చేపట్టారు.

థాంక్యూ సీపీ.. అంటున్న విశాఖ నగర ప్రజలు!

విశాఖ , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): తుఫాన్ కారణంగా నగరంలో పడిపోయిన భారీ వృక్షాలను తొలగించడంలో విశాఖ సిటీ పోలీసులు చూపిన తెగువకు నగర ప్రజలు సెల్యూట్ చేస్తున్నారు. విశాఖ నగర పోలీస్ కమీషనర్ డా. శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్., ఆదేశాల మేరకు సిటీలో ఉన్న పోలీస్ సిబ్బంది మొత్తాన్ని రంగంలోకి దింపారు. సిటీ డిజాస్టర్ రెస్పాండ్ టీం (ణ=ళీ) తో కలిసి ఎక్కడెక్కడ పడిపోయిన భారీ వృక్షాలను యుద్ధ ప్రాతిపదికన తొలగించి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చేశారు. ఓ పక్క పడిపోయిన వృక్షాలను తొలగిస్తూనే, మరో పక్క ఎలక్ట్రికల్ శాఖ వారికి కూడా సహాయంగా నిలవడంతో విద్యుత్ శాఖ సిబ్బంది సత్వరమే కరెంటును పునరుద్ధరించగలిగారు. ఉదయం 5 గంటల నుండి కంచరపాలెం, కప్పరాడ, బాబుజీ నగర్ ప్రాంతాల్లో నిలిచిపోయిన కరెంటు పోలీసుల చొరవతోనే తిరిగి వచ్చిందని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తుఫాను వేళ ఆదుకున్న పోలీసులకు నగర ప్రజల నుండి జై హింద్ సెల్యూట్!

సముద్రంలో బోటు బోల్తా..మత్స్యకారులకు తప్పిన ప్రమాదం

- హోప్ ఐలాండ్‌లో చిక్కుకున్న ముగ్గురు మత్స్యకారులు క్షేమం
- పది బోట్లతో గాలింపు.. సమన్వయంతో ముగిసిన రెస్క్యూ ఆపరేషన్



కాకినాడ జిల్లా , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): సముద్రంలో చేపల వేటకు వెళ్లి బోటు బోల్తా పడటంతో గల్లంతైన ముగ్గురు మత్స్యకారులు సురక్షితంగా బయటపడ్డారు. కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం చొల్లంగిపేటకు చెందిన ముగ్గురు మత్స్యకారులు మంగళవారం వేటకు వెళ్లగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సముద్రంలో బోటు తిరగబడటంతో వారు గల్లంతయ్యారు. ప్రాణాలను కాపాడుకునేందుకు ఈదుకుంటూ వెళ్లిన వారు హోప్ ఐలాండ్ సమీపంలోని పొదల్లో చిక్కుకున్నారు. మత్స్యకారులు గల్లంతైనట్లు సమాచారం అందగానే మత్స్యశాఖ, ఆర్టీజీఎస్, విపత్తుల నిర్వహణ సంస్థలు అప్రమత్తమయ్యాయి. వెంటనే సహాయక చర్యలు చేపట్టి, పది బోట్ల సహాయంతో గాలింపు, రక్షణ చర్యలు ప్రారంభించాయి. సమన్వయంతో కొనసాగించిన సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్‌లో గురువారం ముగ్గురు మత్స్యకారులను గుర్తించారు. అనంతరం వారిని సురక్షితంగా తీరానికి చేర్చారు. సముద్రంలో బోటు ప్రమాదం జరిగినప్పటి నుంచి మత్స్యకారుల ఆచూకీ కోసం కొనసాగిన గాలింపు చర్యలు ఫలించడంతో వారి కుటుంబ సభ్యులకు ఊరట లభించింది. తుపాను తీవ్రత దృష్ట్యా సముద్రంలో చేపల వేటకు వెళ్లవద్దని అధికారులు ముందస్తు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, వాటిని పట్టించుకోకపోవడం వల్ల ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని అధికారులు తెలిపారు. సముద్రంలో వాతావరణ పరిస్థితులు వేగంగా మారే అవకాశం ఉన్నందున మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తుపానులు, అల్పపీడనాలు, సముద్రపు అలల ఉద్ధృతి ఉన్న సమయంలో వేటకు వెళ్లకుండా ప్రభుత్వ హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలనివిజ్ఞప్తి చేశారు.మత్స్యకారులు తమ ప్రాణాల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, అధికారుల సూచనలు, వాతావరణ హెచ్చరికలను నిర్లక్ష్యం చేయవద్దని స్పష్టం చేశారు.

ఉయ్యూరు అభివృద్ధికి కూటమికి పట్టం కట్టండి

- ఉయ్యూరు అభివృద్ధే లక్ష్యం..కూటమి అభ్యర్థులను గెలిపించండి
- 20వ వార్డులో ఇంటింటి ప్రచారం..కూటమి అభ్యర్థులకు మద్దతుగా మాజీ ఎమ్మెల్సీ విజ్ఞప్తి

ఉయ్యూరు , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): ఉయ్యూరు మున్సిపాలిటీలో కూటమి అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు వై.వి.బి. రాజేంద్రప్రసాద్ ప్రజలకు పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం 20వ వార్డులో ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి విజయాన్ని అందించాలని ఓటర్లను కోరారు.ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని, ప్రజా సమస్యలను పట్టించుకోని పాలనకు ప్రజలు ఇప్పటికే తగిన సమాధానం చెప్పారని విమర్శించారు. ఉయ్యూరు పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగాలంటే మున్సిపాలిటీలోనూ కూటమి బలపడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ ప్రజలకు చేరువగా పాలన అందిస్తోందని ఆయన అన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి మున్సిపాలిటీ స్థాయిలోనూ ముందుకు సాగాలంటే కూటమి అభ్యర్థులకు ప్రజలు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. 20వ వార్డులో కూటమి అభ్యర్థి గోవిందరాజుల భవానిని గెలిపించడంతో పాటు, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి చేదుర్తిపాటి ప్రవీణ్ కుమార్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. ఉయ్యూరు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఓటర్లు తమ నిర్ణయం తీసుకోవాలని, కూటమి అభ్యర్థులకు ఘన విజయం అందించాలని రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్, టీడీపీ నాయకులు రత్నం శివప్రసాద్ (బుజ్జి), వంగవీటి శ్రీనివాస్ ప్రసాద్, సయ్యద్ మతుల్లా, రాజులపాటి ఫణి, జంపన శ్రీనివాస్, గోవిందరాజుల వేణు, పువ్వాడ రాంబాబు, వెంట్రప్రగడ ఆంజనేయులు, బాపిరాజు, మూర్తి, గబ్బిట రమణ, లక్ష్మి, రషీద్, గఫర్, డాక్టర్ చిన్మయి, సీహెచ్. శ్యామల, గోవిందరాజుల భవాని, మాజేటి శ్రీనివాసరావుతో పాటు బ్రాహ్మణ సంఘం నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 20వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన నాయకులు కూటమి అభ్యర్థులకు మద్దతు కోరుతూ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు.



ఏపీలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల తేదీలు మార్పు - ఎస్ఈసీ కీలక ప్రకటన

దేవరాపల్లి , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): ఆంధ్రప్రదేశ్ లో జరగనున్న రెండో విడత సాధారణ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల తేదీలను రాష్ట్ర ఎన్నికల సంఘం రీషెడ్యూల్ చేసింది.ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ నెం. 905/ సెప్టెంబర్-బి 1/2026, తేదీ: 28.10.2026 న విడుదల చేసింది. గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఎంపీటీసీ, జడ్పీటీసీలకు 03.11.2026 న పోలింగ్, 05.11.2026 న కౌంటింగ్ జరగాల్సి ఉంది. అయితే అదే రోజు (03.11.2026) పట్టణ స్థానిక సంస్థల ఓట్ల లెక్కింపు కూడా ఉండటంతో, పోలీసు, పోలింగ్ సిబ్బంది కొరత ఏర్పడుతుందని ఎస్ఈసీ పేర్కొంది. అందుకే ఎన్నికలను వాయిదా వేసినట్లు తెలిపింది.సవరించిన కొత్త షెడ్యూల్: కొత్త తేదీ పోలింగ్ నిర్వహణ 05.11.2026 (ఉదయం 7 గం. నుండి సాయంత్రం 5 గం. వరకు) రీ-పోల్ (ఏదైనా ఉంటే)06.11.2026 (ఉదయం 7 గం. నుండి సాయంత్రం 5 గం. వరకు) ఓట్ల లెక్కింపు 07.11.2026 (ఉదయం 8 గం. నుండి) ఫలితాల ప్రకటన లెక్కింపు పూర్తయిన వెంటనే గతంలో అల్లూరి సీతారామరాజు జిల్లాలోని 44 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ముగింపు సమయాన్ని సాయంత్రం 5 గంటల నుండి 3 గంటలకు కుదించిన విషయం తెలిసిందే.



అంతర్వేది తీరంలో ఇసుక దిన్నెల్లో కార్గో షిప్

- 23 మంది సిబ్బంది భద్రతపై ప్రత్యేక దృష్టి!
- ఇంజిన్‌లో సాంకేతిక లోపంతో తీరానికి కొట్టుకొచ్చిన నౌక!
- సిబ్బందిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చేందుకు ఏర్పాట్లు

అంబేద్కర్ కోనసీమ జిల్లా , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త) : సముద్రంలో ప్రయాణిస్తున్న కార్గో నౌక అంతర్వేది తీరానికి సమీపంలో ఇసుక దిన్నెల్లో చిక్కుకుపోయింది. విశాఖపట్నం నుంచి సింగపూర్‌కు వెళ్తున్న ఫిలిప్పీన్స్‌కు చెందిన సిగ్మా పెర్ల్ కంపెనీ కార్గో షిప్ తుఫాన్ ప్రభావానికి తోడు ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో దారి తప్పి తీరానికి కొట్టుకొచ్చినట్లు తెలుస్తోంది. అంతర్వేది సముద్ర తీరానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. విశాఖపట్నం నుంచి సింగపూర్ వైపు ప్రయాణిస్తున్న కార్గో నౌక అనూహ్యంగా ఇసుక దిన్నెల్లో చిక్కుకోవడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. నౌకలో మొత్తం 23 మంది సిబ్బంది ఉన్నట్లు సమాచారం. నౌకను సురక్షితంగా అక్కడి నుంచి తరలించడంతో పాటు, అందులో ఉన్న సిబ్బంది భద్రతకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న ఇండియన్ కోస్ట్ గార్డ్ అధికారులు నౌక ఉన్న ప్రాంతాన్ని పరిశీలించేందుకు ఏరియల్ సర్వే నిర్వహించారు. నౌక ప్రస్తుత పరిస్థితి, సముద్రంలో నెలకొన్న పరిస్థితులను అంచనా వేస్తూ తదుపరి చర్యలపై దృష్టి సారించారు. నౌకను అక్కడి నుంచి సురక్షితంగా తరలించేందుకు అవసరమైన చర్యలను పరిశీలిస్తున్నారు. నౌకలో ఉన్న 23 మంది సిబ్బందిని సురక్షితంగా తీరానికి తీసుకువచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు నుంచి సహాయక చర్యలు చేపట్టేందుకు సన్నాహా లు జరుగుతున్నాయి. సిబ్బందిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చడంతో పాటు, నౌకను తరలించే ప్రక్రియను సమన్వయంతో నిర్వహించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టారు. తుఫాన్ ప్రభావం, సాంకేతిక లోపం కారణంగా నౌక చిక్కుకుపోయిన నేపథ్యం లో సిబ్బంది భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ సహాయక చర్యలను కొనసాగిస్తున్నారు. నౌకను సురక్షితంగా తరలించే ప్రక్రియపై అధికారులు దృష్టి సారించారు.

నవంబర్ 1 పోలింగ్‌కు సన్నాహాలు

- పారదర్శక ఎన్నికలే లక్ష్యం.. మైక్రో అబ్జర్వర్లు, కౌంటింగ్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ
- శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించిన ఎన్టీఆర్ జిల్లా ఎన్నికల పరిశీలకురాలు ఎస్. నాగలక్ష్మి



విజయవాడ , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త) : రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు--2026ను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు విజయవాడ నగరపాలక సంస్థ ఎన్నికల విభాగం సన్నద్ధమవుతోంది. ఎన్నికల విధుల్లో పాల్గొనే మైక్రో అబ్జర్వర్లు, కౌంటింగ్ సిబ్బందికి గురువారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్టీఆర్ జిల్లా ఎన్నికల పరిశీలకురాలు, ఐఏఎస్ అధికారి ఎస్. నాగలక్ష్మి పరిశీలించి, శిక్షణ ఏర్పాట్లను సమీక్షించారు. విజయవాడ నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ జనరల్, ఎన్నికల నోడల్ అధికారి ఎ. రవీంద్రరావు, ఎన్నికల సిబ్బంది శిక్షణ నోడల్ అధికారి డాక్టర్ డి. హరీష్ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మాస్టర్ ట్రైనర్ హుస్సేన్ ఎన్నికల విధులకు సంబంధించిన వివిధ అంశాలను సిబ్బందికి వివరించారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, నిష్పక్షపాత వైఖరి, నిబంధనల అమలు అత్యంత కీలకమని ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకురాలు ఎస్. నాగలక్ష్మి స్పష్టం చేశారు. సిబ్బంది తమకు కేటాయించిన విధులను పూర్తిస్థాయి అవగాహనతో, బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియను నిశితంగా పరిశీలించడం, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా విధులు నిర్వర్తించడం, ఎన్నికల నియమావళి అమలును గమనించడం వంటి అంశాలపై మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ ఇచ్చారు. ఎన్నికల నిర్వహణలో ప్రతి దశను అప్రమత్తంగా పరిశీలిస్తూ పారదర్శకతను కాపాడటంలో మైక్రో అబ్జర్వర్లు కీలక పాత్ర పోషిస్తారని వివరించారు. విధుల నిర్వహణలో ఎదురయ్యే సందేహాలను ముందుగానే నివృత్తి చేసుకోవాలని, తమకు అప్పగించిన బాధ్యతలను స్పష్టంగా అర్థం చేసుకుని పనిచేయాలని సూచించారు. కౌంటింగ్ సిబ్బందికి ఓట్ల లెక్కింపు విధానాలు, కౌంటింగ్ కేంద్రాల్లో పాటించాల్సిన నిబంధనలు, ఎన్నికల సామగ్రి నిర్వహణ, రికార్డుల నమోదు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఓట్ల లెక్కింపులో ఖచ్చితత్వం, క్రమశిక్షణ, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని వివరించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరిస్తూ ప్రతి దశను జాగ్రత్తగా నిర్వహించాలని, లెక్కింపు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా అప్రమత్తంగా ఉండాలని శిక్షణలో సూచించారు. రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు--2026ను సజావుగా నిర్వహించేందుకు విజయవాడ నగరపాలక సంస్థ ఎన్నికల విభాగం శిక్షణ, సిబ్బంది సమన్వయం, ఇతర ఏర్పాట్లపై దృష్టి సారించింది. శిక్షణ ద్వారా ఎన్నికల సిబ్బందికి విధులపై స్పష్టత కల్పించి, ఎన్నికల నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేలా సన్నద్ధం చేస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా మైక్రో అబ్జర్వర్లు, కౌంటింగ్ సిబ్బందికి తమ విధులపై అవగాహన పెంపొందించడమే కాకుండా, ఎన్నికల ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు అవసరమైన మార్గదర్శకాలు అందించారు.

జాతీయ సమైక్యతా
వేడుకల్లో మన్యం వాసులకు అరుదైన అవకాశం



పార్వతీపురం , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త) : గుజరాత్ రాష్ట్రంలో అక్టోబర్ 30, 31 తేదీలలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న 'రాష్ట్రీయ ఏక్తా దివస్ పరేడ్' కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన పలువురు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొనే అరుదైన అవకాశం దక్కింది. దేశ ప్రధానమంత్రి హాజరుకానున్న ఈ జాతీయ స్థాయి కార్యక్రమం 'నక్సల్ ముక్త్ భారత్' అనే అంశంతో నిర్వహించబడనుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జిల్లాల లోని మారుమూల గిరిజన ప్రాంతాల ప్రజలను జాతీయ సమైక్యత, అభివృద్ధి, ప్రజాస్వామ్య విలువలు, దేశ నిర్మాణంలో భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రత్యేక కార్యక్రమానికి రూపకల్పన చేసింది. ఇందులో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా నుండి 50 మంది చొప్పున ప్రత్యేక ఆహ్వానితులను నామినేట్ చేయాలని ఆదేశాలు జారీ చేయగా జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో యువత, స్థానికంగా ప్రభావం కలిగిన వ్యక్తులు, విద్యార్థులు తదితరులకు ప్రాధాన్యత కల్పిస్తూ ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులను ఎంపిక చేయడమైందని జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి,ఐపిఎస్ గారు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ... గౌరవనీయ దేశ ప్రధానమంత్రి గారు హాజరుకానున్న ఈ జాతీయ స్థాయి 'రాష్ట్రీయ ఏక్తా దివస్ పరేడ్' కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన 50 మంది ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొనడం ఎంతో గౌరవప్రదమైన విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే ప్రత్యేక ఆహ్వానితులకు జిల్లా నుండి బయలుదేరి తిరుగు ప్రయాణం అయ్యేంత వరకు ప్రభుత్వం తరఫున వసతి, భోజన సదుపాయాలు కల్పించనున్నారు. అలాగే రాకపోకల కోసం III AC రైలు ప్రయాణ ఛార్జీలను కూడా ప్రభుత్వం కల్పించనుందని, ఈ ప్రయాణంలో వారికి అన్ని విధాలుగా రక్షణ,తోడుగా ఇన్స్పెక్టర్ స్థాయి అధికారిని మరియు సిబ్బందిని సహాయంగా పంపుతున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో గుజరాత్ రాష్ట్రానికి బయలుదేరుతున్న ప్రత్యేక ఆహ్వానితులతో జిల్లా ఎస్పీ శ్రీ ఎస్.వి. మాధవ్ రెడ్డి, ఐపీఎస్ గారు మమేకమై వారిని అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం పార్వతీపురం పట్టణం నుండి బయలుదేరిన ప్రత్యేక ఆహ్వానితుల రైలు ప్రయాణాన్ని పచ్చజెండా ఊపి వారిని సాదరంగా సాగనంపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటుగా పార్వతీపురం డిఎస్పీ శేషయ్య, ఎస్బీ సిఐ రమణమూర్తి, ఎస్బీ ఎక్ష్ సిఐ రమేష్, పార్వతీపురం పట్టణ సిఐ వెంకట్రావు, రూరల్ సిఐ రంఘునాధం, ఆర్ఐ లు నాయుడు,రాంబాబు, ఆదినారాయణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణకు చర్యలు

పార్వతీపురం , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త) : పార్వతీపురం మన్యం జిల్లాలో రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపరిచేందుకు ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణకు చర్యలు చేపడుతున్నట్లు ఏపీఎస్ఐడీసీ అధికారులు తెలిపారు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ఎత్తిపోతల పథకాల పనితీరు, వాటి పునరుద్ధరణకు అవసరమైన చర్యలు, నిర్వహణకు సంబంధించిన అంశాలపై ఈ నెల 27వ తేదీన సమీక్ష నిర్వహించారు రైతులకు సాగునీటి అవసరాలు తీర్చడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తులను పెంచేందుకు ఎత్తిపోతల పథకాలను సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని అధికారులు పేర్కొన్నారు జిల్లాలోని వివిధ మండలాల్లో ఉన్న ఆరు ఎత్తిపోతల పథకాలకు సంబంధించి పునరుద్ధరణ, నిర్వహణ పనులపై ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ పథకాల పరిధిలో చాసన్నగుడి, కొరిస, గార్లవలస, కేసలి, బుద్ధభద్ర, దొరజమ్ము ప్రాంతాలకు సంబంధించిన పనులను గుర్తించారు పథకాల వారీగా అవసరమైన పనులు, అంచనా వ్యయం, నిధుల సమీకరణ, నిర్వహణకు సంబంధించిన అంశాలను పరిశీలించారు. కొన్ని పథకాల పునరుద్ధరణకు అవసరమైన నిధుల మంజూరు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయగా, మరికొన్ని పథకాల పనుల అమలుకు సంబంధించి తదుపరి చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ఎత్తిపోతల పథకాలు సమర్థవంతంగా పనిచేసేలా అవసరమైన మరమ్మతులు, పునరుద్ధరణ పనులు చేపట్టడంతో పాటు వాటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పథకాల పనితీరును మెరుగుపరిచి వ్యవసాయానికి అవసరమైన నీటిని అందుబాటులోకి తీసుకురావడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశమన్నారు.

రోడ్డు పునరుద్ధరణకు ప్రతిపాదనలు

పార్వతీపురం , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త) : పాచిపెంట మండలంలోని కన్నయ్యవలస జంక్షన్ నుండి పుటికావలస జంక్షన్ వరకు ఉన్న రోడ్డు దెబ్బతినడంపై ఈనాడు దినపత్రికలో వచ్చిన కథనానికి సంబంధించి అధికారులు స్పందించారు. పార్వతీపురం పి.ఆర్.ఐ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. ప్రదీప్ కుమార్ ఈ విషయమై వివరాలు అందజేశారు. సాలూరు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సమర్పించిన నివేదిక ప్రకారం, ఈ రోడ్డు సుమారు 20 సంవత్సరాల క్రితం నిర్మించబడింది. దీనివల్ల బి.టి. ఉపరితలం మరియు డబల్యు బి ఎం పొరలు దెబ్బతిన్నాయని, మొత్తం 5.500 కి.మీ మేర రోడ్డు పాడైపోయిందని వెల్లడించారు.ఈ నేపథ్యంలో, కన్నయ్యవలస జంక్షన్ నుండి పుటికావలస జంక్షన్ వరకు బి.టి. పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు రూ. 270.00 లక్షలతో అంచనా వ్యయం రూపొందించినట్లు అధికారులు తెలిపారు.

రౌతులపూడి మండలంలో
16ఎంపీటీసీ స్థానాలకు 35మంది పోటీ

రౌతులపూడి , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త) : స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రౌతులపూడి మండలంలో ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా వెల్లడైంది. మండలంలోని 16ఎంపీటీసీ స్థానాలకు గాను మొత్తం 35 మంది అభ్యర్థులు బరిలో నిలిచినట్లు రిటర్నింగ్ అధికారి జి. సూరిబాబు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శివరామకృష్ణయ్య తెలిపారు. వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా పోటీలో నిలవడంతో కొన్ని స్థానాల్లో పోటీ ఆసక్తికరంగా మారింది. 1, ఏ మల్లవరం : వైఎస్సార్‌సీపీ తరఫున భీమిరెడ్డి రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ తరఫున గౌ రెడ్డి గురునాథ్, ఇండిపెండెంట్ అభ్యర్థిగా పల్లి వెంకట నాగ సోమ సూర్య కుమార్ పోటీలో ఉన్నారు. 2,: బలరామపురం. వైఎస్సార్‌సీపీ నుంచి సింహాద్రి శిరీష దేవి,తెలుగుదేశం పార్టీ నుంచి మద్దుకూరి గంగాభవాని బరిలో నిలిచారు. 3, గంగవరం : వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా గంటి మల్ల సంజీవ్ , తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఎల్లంపల్లి బోడయ్య పోటీ చేస్తున్నారు. 4, గిడజం : వైఎస్సా ర్‌సీపీ నుంచి తిరం రెడ్డి సత్యవేణి , తెలుగుదేశం పార్టీ నుంచి పులుగు సత్యవతి, స్వతంత్ర అభ్యర్థిగా ఉప్పాడ చంద్ర పోటీలో ఉన్నారు. 5, ఎల్ ఆర్ పాలెం : తెలుగుదేశం పార్టీ నుంచి మోటుకూరి అనిత , వైఎస్సార్‌సీపీ నుంచి కొంకి పూడి నూకాలమ్మ పోటీ చేస్తున్నారు. 6, ములగపూడి : వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా అంకం రెడ్డి కళ్యాణి రాజేశ్వరి , తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నందిపల్లి ఎరకీయమ్మ బరిలో ఉన్నారు. 7, ఎన్ ఎన్ పట్నం : తెలుగుదేశం పార్టీ తరఫున అల్లం సన్యాసయ్య పడాల్ , వైఎస్సార్‌సీపీ మేడప రెడ్డి జితేంద్ర పోటీ చేస్తున్నారు. 8,పి. చామవరం : తెలుగుదేశం పార్టీ నుంచి సింహాద్రి సూర్యనారాయణ మూర్తి , వైఎస్సార్‌సీపీ నుంచి బండారు ఏసుబాబు పోటీలో నిలిచారు. 9, పారుపాక : తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మునురుపాము రాజబాబు , వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా దిమ్మిలి అంజనేయులు పోటీ చేస్తున్నారు. 10, రాఘవపట్నం: వైఎస్సా ర్‌సీపీ నుంచి చెన్నాడా రాజ్యలక్ష్మి , తెలుగుదేశం పార్టీ నుంచి తమరాల సత్యనారాయణ బరిలో ఉన్నారు. 11, రాజవరం: వైఎస్సార్‌సీపీ తరఫున కొరుప్రోలు సీత, తెలుగుదేశం పార్టీ నుండి గరగ రమణమ్మ పోటీ చేస్తున్నారు. 12, రౌతులపూడి -1: తెలుగుదేశం పార్టీ నుంచి పైల అశోక్ , వైఎస్సార్‌సీపీ నుంచి వాసిరెడ్డి జగన్నాథం పోటీలో ఉన్నారు. 13, రౌతులపూడి -2: తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పైల సౌజన్య, వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా కోరిప్రోలు చిన్నమ్మలు పోటీ చేస్తున్నారు. 14, ఎస్ అగ్రహారం : జనసేన పార్టీ నుంచి అల్లు లిల్లీ కుమారి, వైఎస్సార్‌సీపీ నుంచి కొల్లు దేవి, ఇండిపెండెంట్ అభ్యర్థిగా అల్లు దుర్గ బరిలో నిలిచారు. 15,ఎస్ పైడిపాల : తెలుగుదేశం పార్టీ నుండి జిగిరెడ్డి సత్తిబాబు, వైయస్సార్ సిపి నుండి గొల్లి వెంకటరమణమూర్తి బరిలో నిలిచారు. 16, శృంగవరం: తెలుగుదేశం పార్టీ నుండి ఎండ మూరి గంగా రామలక్ష్మి, వైయస్సార్సీపి నుండి జట్ల మహాలక్ష్మి బరిలో నిలిచారు. ఆసక్తికరంగా మారిన ఎన్నికల పోరు....మండలంలోని ఎంపీటీసీ స్థానాల్లో ప్రధాన రాజకీయ పార్టీలైన తెలుగు దేశం, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ఎక్కువ స్థానాల్లో నేరుగా తలపడుతున్నారు. ఎస్ అగ్రహారం , ఏ మల్లవరం స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులు కూడా పోటీలో ఉండగా, ఎస్ అగ్రహారం నుండి జనసేన అభ్యర్థి బరిలో నిలిచారు. దీంతో ఆయా గ్రామాల్లో ఎన్నికల పోరు ఆసక్తికరంగా మారింది.

వర్షంలో బమ్మిడి దుర్యోధనరావు సుడిగాలి పర్యటన



పలాస , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త) : స్థానిక సంస్థల ఎన్నికల సమరంలో పలాస నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దూకుడు పెంచాయి. పలాస రూరల్ మండలంలో వైఎస్సార్సీపీ ప్రచారం జోరుగా సాగింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నాయకులు, కార్యకర్తలు ప్రచారాన్ని కొనసాగించడం విశేషంగా నిలిచింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు కురుస్తున్న వర్షంలో గొడుగులు పట్టుకుని, తడుస్తూనే ప్రజల వద్దకు వెళ్లి ఓటు అభ్యర్థించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పలాస రూరల్ మండలంలో కూడా వైఎస్సార్సీపీ ప్రచారం హోరెత్తింది. వైఎస్సార్సీపీ పలాస జడ్పీటీసీ అభ్యర్థి బమ్మిడి దుర్యోధనరావు వైఎస్సార్సీపీ నేతలు, కార్యకర్తలతో కలిసి లొద్ద భద్ర, రెంటికోట, లోత్తూరు, అల్లుకొల గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు. ఉదయం లొద్దభద్ర గ్రామం నుంచి ప్రారంభమైన వర్యటన సాయంత్రం అల్లుకొల గ్రామం వరకు కొనసాగింది. ప్రతి గ్రామంలో ఎంపీటీసీ అభ్యర్థులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ఓటు అభ్యర్థించారు. రైతులు, మహిళలు, యువకులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లొద్దభద్రలో వ్యవసాయ సమస్యలు, రెంటికోటలో తాగునీటి సమస్య, లోత్తూరులో రోడ్ల సమస్య, అల్లుకొలలో ఉపాధి సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వాటన్నింటినీ తీరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. జగనన్న ప్రవేశపెట్టిన రైతు భరోసా, అమ్మఒడి, చేయూత, ఆసరా వంటి పథకాలు మళ్లీ రావాలంటే స్థానిక సంస్థల్లో వైఎస్సార్సీపీని గెలిపించాలని ఆయన కోరారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, వ్యవసాయానికి సాగునీటి సౌకర్యం, ఉపాధి కల్పన వంటి అంశాలపై తాము ప్రత్యేక దృష్టి పెడతామని బమ్మిడి దుర్యోధనరావు హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ జగనన్నపై అభిమానం చెక్కుచెదరలేదని, అందుకే వర్షంలో కూడా ప్రజలు తమకు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన అన్నారు. పలాస నియోజకవర్గంలో వైఎస్సార్సీపీకి ఉన్న బలమైన క్యాడర్, ప్రజల్లో జగనన్న సంక్షేమ పాలనపై ఉన్న నమ్మకం ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు విజయానికి దోహదం చేస్తాయని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. పదవి కోసం కాదు, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కోసమే తాము పనిచేస్తున్నామని, ఈ వర్షం సాక్షిగా పలాస రూరల్ మండలంలోని అన్ని స్థానాలను కైవసం చేసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్సీపీ నేతలు చింతాడ మాధవరావు, నర్తు వెంకటరమణ, పైల చిట్టిబాబు, బత్తిన హేమారావు, ఉంగ సాయి కృష్ణ యాదవ్ లతో పాటు వైఎస్సార్సీపీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాకినాడ కార్పొరేషన్ పరిధిలో హైకోర్టు తీర్పు గౌరవించాలి



కాకినాడ , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త) : కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికలను పాత నిబంధనల ప్రకారం కాకుండా, హైకోర్టు తీర్పును గౌరవిస్తూ నగర పరిధిని విస్తరించి 68 డివిజన్ల ప్రాతిపదికన రాజ్యాంగబద్ధంగా నిర్వహించాలని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్, ప్రముఖ సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు ప్రభుత్వాన్ని మరియు జిల్లా యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు జిల్లా కలెక్టర్ హరేందిరప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు.కాకినాడ నగరంలోని 42, 48 డివిజన్ల పరిధిలోకి వచ్చే ఎస్. అచ్యుతాపురం, స్వామినగర్, గంగనా పల్లి ప్రాంతాల విలీనానికి వ్యతిరేకంగా 2017లో దాఖలైన రిట్ పిటిషన్‌ను గౌరవనీయ హైకోర్టు అక్టోబర్ 15, 2026న తుది తీర్పుతో డిస్మిస్ చేసినందున, ఎటువంటి కోర్టు కేసులు లేని ఈ ప్రాంతాలను వెంటనే కార్పొరేషన్ పరిధిలోకి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ మేరకు ఆయన కాకినాడ జిల్లా కలెక్టర్ మరియు నగర పాలక సంస్థ మున్సిపల్ కమిషనర్‌లకు ఒక సమగ్రమైన వినతిపత్రాన్ని సమర్పించారు. మరోవైపు తూరంగి, ఇంద్రపాలెం, చీడిగ, వాకలపూడి, వలసపాకల, రమణయ్యపేట గ్రామాలు గవర్నర్ ఆర్డినెన్స్ ప్రకారం పంచాయతీ రాజ్ పరిధి నుండి వేరు చేయబడినందున, వీటికి పంచాయతీ ఎన్నికలు జరిపే అవకాశం లేదని రమణరాజు గుర్తుచేశారు. ఈ 6 గ్రామాలను అధికారికంగా విలీనం చేయకుండా కార్పొరేషన్ ఎన్నికలు జరపడం చట్టవిరుద్ధం అవుతుందని, కాబట్టి వీటి న్యాయపరమైన చిక్కులను తక్షణమే పరిష్కరించి తీరాలని స్పష్టం చేశారు.ప్రస్తుతం అధికారులు 2005 నాటి పాత భౌగోళిక సరిహద్దుల ప్రకారమే అప్పటి 48 డివిజన్లను 66 డివిజన్లుగా మారుస్తూ ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల కసరత్తు చేస్తున్నారని, ఈ అశాస్త్రీయ ప్రక్రియను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధంగా 2011 జనాభా ప్రాతిపదికన ఈ విలీన ప్రాంతాలన్నింటినీ కలుపుకుని మొత్తం 68 డివిజన్ల పరిధిలో కొత్తగా సరిహద్దులు నిర్ణయించాలని రమణరాజు కోరారు.ఆ విస్తరించిన సరిహద్దుల ప్రకారమే ఎస్టీ, ఎస్సీ, బీసీ మరియు మహిళా డివిజన్ల రిజర్వేషన్ల కేటాయింపు చర్యలను చట్టపరంగా అమలు చేయాలని హితవు పలికారు. ఈ సుదీర్ఘ వివాదాల కారణంగా కాకినాడ నగరం ఇప్పటికే సుమారు వెయ్యి కోట్ల రూపాయల కేంద్ర ఆర్థిక సంఘం నిధులను కోల్పోయి తీవ్ర నష్టాన్ని చవిచూసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అలసత్వం వీడి, 68 డివిజన్లలో తక్షణమే ఎన్నికలు నిర్వహించి కాకినాడకు రావలసిన 2026-2027 నాటి 16వ ఆర్థిక సంఘం నిధులను రప్పించేందుకు ప్రభుత్వం, అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని రమణరాజు డిమాండ్ చేశారు.

రంగంలోకి దిగిన దేవరాపల్లి
ఎస్పీ సత్యనారాయణ..ప్రజలకు కీలక సూచనలు



దేవరాపల్లి , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): ఆర్నాబ్ తుఫాను ప్రభావంతో దేవరాపల్లి మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు తామరబ్బ, సమ్మెద మార్గంలో గెడ్డ ఉధృతంగా ప్రవహిస్తోంది. వంతెనపై నుంచి వరద నీరు ఉధృతంగా పారుతుండటంతో ఆ మార్గంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి .వరిస్థితిని గమనించిన దేవరాపల్లి ఎస్ఐ వి. సత్యనారాయణ తన సిబ్బందితో కలిసి గెడ్డ వద్దకు చేరుకుని పరిశీలించారు.

వరద ప్రాంతాన్ని పరిశీలించి, ప్రజలు ప్రమాదానికి గురికాకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్సై సత్యనారాయణ మాట్లాడుతూ – వంతెనపై నుంచి నీరు ప్రవహిస్తుండ టంతో ఎవరూ సాహసం చేయవద్దని, అవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు.

వరద ఉధృతి తగ్గే వరకు ఆ మార్గంలో ప్రయాణం చేయవద్దని, పోలీసులకు సహకరించాలని ప్రజలకు, వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

ఆత్మస్థైర్యమే మానసిక ఆరోగ్యానికి ఔషధం



రామచంద్రాపురం , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): ఆత్మస్థైర్యమే మానసిక ఆరోగ్యానికి ఔషధమని, మానసిక ఒత్తిళ్లకు గురికాకుండా ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని మండల విద్యాశాఖ అధికారి వి మార్కండేయ నాయుడు కోరారు. మండలంలోని సొరకాయల పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మానసిక ఆరోగ్య మహోత్సవాలను నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆన్ లైన్ వేధింపుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఒత్తిడి, ఆందోళన వల్ల గుండె జబ్బులు, అధిక రక్తపోటు, మధుమేహం, నిద్రలేమి వంటి సమస్యలు వస్తాయని వివరించారు. మానసిక ఆరోగ్యమే మహాభాగ్యమని జిల్లా కెరీర్ మానసిక ఆరోగ్య కౌన్సిలర్ అనురాధ అన్నారు. విద్యార్థులు ఒత్తిడిలకు లోనైనప్పు డు ఒంటరిగా ఉండకుండా తమ మనసులోని భావాలను కుటుంబ సభ్యులతో పంచుకోవాలని కోరారు. మానసిక ప్రశాం తత ఉన్నప్పుడు కుటుంబంలో సమాజంలో వ్యక్తుల మధ్య అనుబంధాలు బలంగా ఉ ంటాయన్నారు, మానసిక ఆరోగ్యాన్ని రోజువారి అలవాట్లు, జీవన శైలి ద్వారా ఇంట్లోనే మెరుగువరుచుకోవచ్చని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు హరి శంకర్, మాజీ ప్రధానో పాధ్యాయులు దొరస్వామి నాయుడు ఉ పాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..

అభివృద్ధిని చూసి టీడీపి అభ్యర్థులను గెలిపించండి



రామచంద్రాపురం , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): టిడిపి ప్రభుత్వ హయాంలో మండలంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు స్థానిక ఎన్నికలలో టిడిపి ఎంపీటీసీ, జడ్పిటిసి అభ్యర్థులను ఆదరించి సైకిల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ డైరెక్టర్ ఎన్ చిన్నబాబు కోరారు. మండలంలోని రావిళ్ళవారిపల్లి గ్రామంలో టిడిపి ప్రచార బేరి కార్యక్రమాని టిడిపి నాయకులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన అందరివాడు. రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తి జడ్పిటిసి అభ్యర్థి మేకల తిరుమలరెడ్డి సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించి ఓటర్లను అభ్యర్థించారు. ఎమ్మెల్యే పులివర్తి నాని నిరంతరం అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కార దిశగా కష్టపడి పని చేసి ప్రజలకు సేవలు అందిస్తున్నా రన్నారు. జడ్పిటిసి అభ్యర్థి మేకల తిరుమలరెడ్డి మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉంటా సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఆదరి ంచాలాంటూ ఇంటింట ప్రచా రం నిర్వహించారు. టిడిపి ప్రచార కార్యక్రమానికి ప్రజలు, ఓటర్ల నుండి విశేష స్పందన లభించింది. అవినీతి, అరాచక వైసిపిని ఓటర్లు ఓటుతో తరిమి కొట్టి. సైకిల్ గుర్తుకు ఓటేసి టిడిపిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కేశవుల నాయు డు, ఆర్ నీలకంట చౌదరి, పసుపులేటి విజయ్ కుమార్, చేకూరు వెంకటప్రసాద్,ఈ ఉ మావతి నాయుడు, కోరా హరిప్రసాద్,టి గిరిధర్ రెడ్డి, కల్లూరు రమేష్ నాయుడు, ఆర్ గిరి, కె. నరసింహారెడ్డి, సోమశేఖర్ నాయుడు,బండి విజయ్ కుమార్ రెడ్డి, రెడ్డప్ప నాయుడు, బాధూరు కోటేశ్వర్ రెడ్డి స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



నేమంలో పిల్లి అనంతలక్ష్మి ఎన్నికల ప్రచారం

కాకినాడ , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం సూచనల మేరకు కాకినాడ రూరల్ జడ్పీటీసీ అభ్యర్థిగా బరిలో నిలిచిన మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌ఛార్జి పిల్లి అనంతలక్ష్మి నేమం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత గ్రామంలోని విఘ్నేశ్వరస్వామి శ్రీ పర్వతవర్ధిని సమేత శ్రీ ఉమా రామలింగేశ్వరస్వామి ఆలయంలో ముహూర్త పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. జనసేన ఎంపీటీసీ అభ్యర్థిని పోసిన అరుణకుమారితో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిశారు. జడ్పీటీసీ ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై, ఎంపీటీసీ ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి కూటమి అభ్యర్థులను గెలిపిం చాలని కోరారు.ఈ సందర్భంగా పిల్లి అనంతలక్ష్మి మాట్లాడుతూ..జడ్పీటీసీ సభ్యురాలిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి, సంపర శాసనసభ్యురాలిగా, కాకినాడ రూరల్ ఎమ్మెల్యేగా పలు పదవుల్లో ప్రజలకు సేవలందించానన్నారు. మరోసారి కాకినాడ రూరల్ జడ్పీటీసీ అభ్యర్థిగా ప్రజల ముందుకు వచ్చానని తెలిపారు. తన రాజకీయ అనుభవం, ప్రజాసేవను పరిగణనలోకి తీసుకుని కాకినాడ జిల్లా పరిషత్ చైర్మన్ పదవికి తన పేరును పార్టీ అధిష్ఠానం పరిశీలిస్తున్న నేపథ్యంలో పెద్దల సూచన మేరకు ఎన్నికల బరిలో నిలిచినట్లు చెప్పారు. ఓసీ జనరల్ కేటగిరీలో మహిళకు జిల్లా పరిషత్ చైర్మన్‌గా అవకాశం ఉండటం, బీసీలకు పార్టీ పరంగా 40 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే నిర్ణయం నేపథ్యంలో ప్రజలకు మరింత విస్తృతంగా సేవలందించాలనే లక్ష్యంతో పోటీ చేస్తున్నట్లు వివరించారు. అనంతరం 'అర్నబ్' తుపాను ప్రభావంతో ఇబ్బందు లు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలను పిల్లి అనంతలక్ష్మి పరామర్శించారు.అందుతున్న సదుపా యాలపై ఆరా తీశారు.సూర్యారావుపేట, వాకలపూడి తుపాను షెల్టర్లలో ఆశ్రయం పొందుతున్న కుటుంబా లను కలిసి వారి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రచార కార్యక్రమంలో మాజీ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వి.వై. దాసు, మాజీ ఏఎంసీ చైర్మన్, క్లస్టర్ కన్వీనర్ కర్రి వెంకటరాజు.. పిల్లి అనంతలక్ష్మి, సత్యనారాయణ మూర్తి దంప తులను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో క్లస్టర్ కన్వీనర్లు సరిదే నాగహరినాథ్, పేరబత్తుల లోవబాబు, మాజీ సర్పంచి పిల్లి కృష్ణప్రసాద్, తెలుగుయువత అధ్యక్షుడు పిల్లి రాధాకృష్ణ, సందీప్, లోవరాజు, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శివ, బీసీ సెల్ అధ్యక్షుడు కొమిరిశెట్టి నరసింగరావు, మండల అధ్యక్షుడు కాళ్ల శ్రీనివాస్, వాసంశెట్టి లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో
హోంమంత్రి అనిత సుడిగాలి పర్యటన



రాయవరం , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): అర్నబ్ తుఫాన్ నేపథ్యంలో పాయకరావుపేట నియోజకవర్గంలోని తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత సుడిగాలి పర్యటన చేపట్టారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్‌తో కలిసి ఎస్.రాయవరం మండలంలోని పలు ప్రాంతాలను సందర్శించి, తుఫాన్ ప్రభావంతో నెలకొన్న పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వరహా నదిలోని పెనుగొల్లు గ్రోయిన్‌ను హోంమంత్రి పరిశీలించారు. అనంతరం రాయవరం నుంచి లింగరాజుపాలెం వెళ్లే బ్రిడ్జిని సందర్శించి, అక్కడి పరిస్థితులను సమీక్షించారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులు, చేపట్టిన ముందస్తు చర్యలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రాయవరంలో స్థానిక ప్రజలతో మాట్లాడిన మంత్రి అనిత, తుఫాన్ ప్రభావం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరా తీశారు. తీర ప్రాంతాలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ, అధికారులు జారీ చేసే సూచనలు పాటించాలని కోరారు. తుఫాన్ నేపథ్యంలో పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వసతులు కల్పించాలని అధికా రులను ఆదేశించారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. తుఫాన్ ప్రభావం తగ్గే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉ ండాలని, ప్రభుత్వం సూచనలను తప్పనిసరిగా పాటించాలని హోంమంత్రి అనిత విజ్ఞప్తి చేశారు.



అర్నబ్ తుఫాన్ బాధితులకు
అండగా బొత్స అనూష పర్యటన



భీమునిపట్నం , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): స్థానిక సంస్థల ఎన్నికల ప్రచార సమయం అయినప్పటికీ, ప్రజా సమస్యలకే ప్రాధాన్యతనిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ భీమిలి సమన్వయకర్త డాక్టర్ బొత్స అనూష పర్యటన భీమిలి జోన్-1లో కొనసాగింది. అర్నాబ్ తుఫాన్ ప్రభావంతో భీమిలి తీర ప్రాంతాల్లో సముద్రపు అలలు ఉధృతంగా ఎగసిపడటంతో మత్స్యకారులు, స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. మూడవ వార్డులోని లోతట్టు ప్రాంతమైన తోటవీధిలోకి సముద్రపు నీరు చేరడంతో ప్రజలు ప్రాణభయంతో పునరావాస కేంద్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.

నాలుగవ వార్డులోని బోయివీధిలో రిటైనింగ్ వాల్ నిర్మాణం లేకపోవడంతో సముద్రపు నీరు ఇళ్లలోకి చేరి మత్స్యకార కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఐదవ వార్డులోని మంగమారిపేటలో అలల తాకిడికి ఇల్లు కూలిపోయిన ఘటన స్థానికుల ఆందోళనను మరింత పెంచింది. ఈ పరిస్థితులను స్వయంగా పరిశీలించిన డాక్టర్ బొత్స అనూష తీర ప్రాంత ప్రజలు, మత్స్యకార కుటుంబాలు ఎదుర్కొంటున్న కష్టాలను చూసి చలించిపోయారు. బాధితులకు తక్షణ సహాయం అందించాలని, ఆహారం, పాలు, నిత్యావసర సరుకులు, అవసరమైన వసతులు కల్పించాలని పార్టీ శ్రేణులకు ఆదేశించారు. ప్రమాదంలో ఉన్న ప్రజలకు అండగా నిలిచి, సహాయక కార్యక్రమాలను ముమ్మరం చేయాలని సూచించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ భీమిలి జోన్-1 పరిశీలకుడు, మత్స్యకార నాయకుడు వాసుపల్లి జానకిరామ్, పర్యవేక్షణలో మూడవ వార్డులో కార్పొరేటర్ అభ్యర్థి అక్కరమాని రోహిణి, నాలుగవ వార్డులో కార్పొరేటర్ అభ్యర్థి అల్లిపల్లి పార్వతి వార్డు అధ్యక్షుడు అల్లిపిల్లి నర్సింగరావు, బోయివీధి ప్రాంత నాయకులు, ఐదవ వార్డులో కార్పొరేటర్ అభ్యర్థి దౌలపల్లి లక్ష్మి, మాజీ కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు తదితరులు బాధిత ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు అండగా నిలిచారు.

వరదప్రాంతాల్లో జ్యోతుల నవీన్ పర్యటన..సహాయక చర్యలు ముమ్మరం

జగ్గంపేట , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): కాకినాడ జిల్లా జగ్గంపేటలో అర్నబ్ తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు జగ్గంపేటలో వరద నీరు పోటెత్తింది. జగ్గంపేట ఎస్సీ కాలనీ, దేవి సెంటర్ ఎదురుగా, పేకేటి వీరమ్మ చెరువు కాలువ తదితర ప్రాంతాలు వరద నీటిలో మునిగి పోయాయి. వరద పరిస్థితిని కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ప్రత్యక్షంగా పరిశీలిం చారు. వరదలో చిక్కుకున్న ప్రాంతాల్లో కలియతిరిగి వరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వెంటనే పంచాయతీ కార్మికులు ట్రాక్టర్ల సహా యంతో డ్రైనేజీలలో పేరుకుపోయి న చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. మురుగునీరు, వర్షపు నీరు బయటకు వెళ్లే విధంగా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టించారు. వరద నీటిలో మునిగిపోయిన బాధిత కుటుంబాలకు



అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని పంచాయతీ అధికారులకు, నాయకులకు జ్యోతుల నవీన్ ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు, టిడిపి జడ్పిటిసి అభ్యర్థి జీను మణిబాబు, జగ్గంపేట టిడిపి అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, పీలా మహేష్, బోండా రాజేష్, మారిశెట్టి గంగ, కోడూరి రమేష్, సాంబత్తుల చంద్రశేఖర్, తుమ్మల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

గొంటువానిపాలెం వద్ద రోడ్డుపై
కూలిన చింతచెట్టు..తక్షణమే స్పందించిన అధికారులు

అడ్డతీగల , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): అడ్డతీగల మండలం గొంటువానిపాలెం సమీపంలో ప్రధాన రహదారి పై భారీ చింతచెట్టు ఒక్కసారి గా నేలకూలడంతో ఆ మార్గం లో రాకపోకలకు తీవ్ర అంత రాయం ఏర్పడింది. రహ దారికి అడ్డంగా చెట్టు పడిపోవడంతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందిన వెంటనే అడ్డతీగల ఎంపీడీవో ఏవీవీ కుమార్ అత్యంత వేగంగా స్పందిం చారు .హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న ఎంపీడీవో, స్వయంగా క్షేత్రస్థాయిలో



సహాయక చర్యలను పర్యవేక్షించారు. సంబంధిత సిబ్బంది, స్థానికుల సాయంతో రోడ్డుపై కూలిన భారీ కొమ్మలను, చెట్టును వేగంగా తొలగింపజేశారు. అధికారుల సమయోచిత స్పందనతో రహదారి త్వరితగతిన ప్రయాణికులకు అందుబాటులోకి తేవడంతో ట్రాఫిక్ సమస్య తొలగి, వాహనాల రాకపోకలు యథావిధిగా సాగాయి. ఆపద సమయంలో తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించిన ఎంపీడీవో ఏవీవీ కుమార్ చొరవను వాహనదారులు, స్థానిక ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు.

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ పర్యటన



రాజమహేంద్రవరం , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): తుపాను నేపథ్యంలో ప్రజల భద్రతను పర్యవేక్షించేందుకు తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, రాజానగరం, కొవ్వూరు, నిడదవోలు, చాగల్లు తదితర ప్రాంతాల్లో పర్యటించి, క్షేత్రస్థాయిలో పరిస్థితులను సమీక్షించారు. విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.తుపాను ప్రభావంతో చెట్లు కూలిపడటం, రహదారులకు అంతరాయం కలగడం, ఇతర అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు పోలీసులు తక్షణమే స్పందించాలని ఆదేశించారు. రెవెన్యూ, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టాలని, ప్రజల ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం వాటిల్లకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రజలు అత్యవసర పరిస్థితులు మినహా బయటకు రావద్దని, పాలు, పండ్లు, కూరగాయలు, బియ్యం, పప్పులు తదితర నిత్యావసర సరుకులను ముందుగానే సమకూర్చుకుని సిద్ధంగా ఉంచుకోవాలని ఎస్పీ సూచించారు. రాత్రి 8 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు ప్రజలు రోడ్లపై తిరగవద్దని, వ్యాపారులు తమ దుకాణాలను రాత్రి 8 గంటలలోపు మూసివేయాలని కోరారు.

కూలిన చెట్లు తక్షణమే తొలగింపు : కమిషనర్ రాహుల్ మీనా

రాజమహేంద్రవరం , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): తుపాను ప్రభావంతో నగరంలో జన జీవనానికి ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుం టున్నట్లు కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. ఉదయం హైటెక్ బస్టాండ్, నారాయణపురం సహా వలు ప్రాంతాలలో ఆయన విస్తృతంగా పర్యటించారు. రోడ్లపై ఎక్కడా నీరు నిలవకుండా మోటర్ల సాయంతో వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు. అలాగే భారీ వర్షాలకు కూలిన చెట్ల తొలగింపు పనులను పరిశీలించారు. మంగళవారం సాయంత్రం నుంచి ఇప్పటివరకు దాదాపు 20 కూలిన చెట్లను సిబ్బంది తోడ్పాటుతో, క్రేన్ల సాయ ంతో యుద్ధప్రాతిపదికన తొలగిం చినట్లు అధికారులు కమిషనర్ కు తెలిపారు. ఈదురుగాలులకు



ఇంకా రహదారులపై చెట్లు కూలే అవకాశం ఉందని.. అటువంటి వాటిని జాప్యం లేకుండా తొలగించాలన్నారు. ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా యంత్రాలు, సిబ్బందిని సిద్ధం చేయడంతోపాటు పారిశుధ్య పనులు నిరంతరాయంగా కొనసాగించాలన్నారు. ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అలాగే తుఫాన్ తీవ్రత తగ్గే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. అధికారుల సూచనలు, వాతావరణ హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం నగరపాలక కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి పరిస్థితిని పర్యవేక్షించారు. ప్రజల ఫిర్యాదుల స్వీకరణ, పర్యవేక్షణలో 24 గంటలూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

పునరుద్ధరణ చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలి



విశాఖపట్నం , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): తుపాను ప్రభావం అనంతరం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్, తాగునీరు, పారిశుధ్యం, వైద్యం, రహదారుల పునరుద్ధరణ చర్యలను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. ప్రజల ప్రాణాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ నష్టం వాటిల్లకుండా, సాధారణ జనజీవనం త్వరగా పునరుద్ధరించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరితో కలిసి బుధవారం కలెక్టరేట్ వీసీ హాలులో 12 ప్రాధాన్య విభాగాల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో తుపాను అనంతర సహాయక చర్యలు, విద్యుత్ సరఫరా, తాగునీరు, పారిశుధ్యం, వైద్య సేవలు, రహదారుల మరమ్మతులు తదితర అంశాలపై సమీక్షించారు. జిల్లాలోని 15 రిలీఫ్ సెంటర్లలో ఇంకా 554 మంది ఆశ్రయం పొందుతున్నారని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. పెందుర్తి ప్రాంతంలో 260 మంది ఉన్నట్లు తెలిపారు. గర్భిణులందరినీ సురక్షితంగా స్థానిక ఆసుపత్రుల్లో ఉంచినట్లు పేర్కొన్నారు. సహాయక శిబిరాల్లో అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. తుపాను ప్రభావంతో ఒరిగిన విద్యుత్ స్తంభాలను వెంటనే సరిచేసి జిల్లాలోని అన్ని ప్రాంతాలకు విద్యుత్ సరఫరాను వేగంగా పునరుద్ధరించాలని ఆదేశించారు. విద్యుత్ స్తంభాలపై చెట్లు ఒరిగినా, తీగలపై కొమ్మలు పడినా ముందుగా విద్యుత్ సరఫరాను నిలిపివేసి, భద్రతా చర్యలు తీసుకున్న అనంతరం తొలగింపు, మరమ్మతులు చేపట్టాలని స్పష్టం చేశారు. జీవీఎంసీ, విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ చెట్ల తొలగింపు, విద్యుత్ పునరుద్ధరణ పనులను ఏకకాలంలో చేపట్టాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలపై ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. నేలకొరిగిన చెట్లను రహదారులు, ఫుట్‌పాత్‌లపై పడిలివేయకుండా వెంటనే తొలగించాలని కలెక్టర్ సూచించారు. ఒరిగిన చెట్లు, రహదారులపైకి ప్రమాదకరంగా వంగిన కొమ్మలు, కూలిపోయే అవకాశం ఉన్న చెట్లను, విద్యుత్ స్తంభాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదకర స్థితిలో ఉన్న ఫ్లెక్సీలను తొలగించాలని ఆదేశించారు. బీచ్ రోడ్డులో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి చెట్లను తొలగించడంతో పాటు డ్రైయిన్లను శుభ్రం చేసి, పేరుకుపోయిన చెత్తను తొలగించాలని సూచించారు. జీవీఎంసీ, అగ్నిమాపక, రోడ్లు భవనాల శాఖ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలను ముమ్మరం చేయాలని, లోతట్టు ప్రాంతాల్లో చెత్తను తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ఆదేశించారు. డ్రైయిన్లు, గెడ్డలు, కాలువలు, వాగుల్లో నీటి ప్రవాహానికి ఆటంకాలు లేకుండా అడ్డంకులను తొలగించి, నీరు నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు సురక్షిత తాగునీరు అందేలా చూడాలని, సరఫరాలో అంతం ఓయం ఉన్న ప్రాంతాలను గుర్తించి వెంటనే సరిచేయాలని సూచించారు. ఈ క్రమంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ దాదాపు అన్ని ప్రాంతాలకు తాగునీటి సరఫరా అందించినట్లు, ఇంకా ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే సరిచేస్తామని తెలిపారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు గురువారం, శుక్రవారం క్షేత్రస్థాయిలో వైద్య శిబిరాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అధిక నష్టం జరిగిన ప్రాంతాల్లో పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకునే వరకు వైద్య శిబిరాలను కొనసాగించి అవసరమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అగ్నిమాపక శాఖకు చెందిన ఆరు బృందాలు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నందున, వాటి సేవలను సమర్థంగా వినియోగించుకుని అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సహాయం అందించాలని పేర్కొన్నారు. తుపాను ప్రభావంతో రహదారులకు జరిగిన నష్టాన్ని పూర్తిస్థాయిలో అంచనా వేసి నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాలకు నానిన గోడలు, కూలిపోయే ప్రమాదం ఉన్న ఇళ్లను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. రిజర్వాయర్ల నీటిమట్టాలు, స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, నిర్దేశిత సామర్థ్యాన్ని మించే పరిస్థితి ఏర్పడితే నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో రాకపోకలను నియంత్రించి ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.

పరవాడలో వై.సి.పి లో చేరిన జనసేన గ్రామ కమిటీ అధ్యక్షుడు చుక్క నాగు



పరవాడ , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాసరావు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన చుక్క నాగు మిత్రబృందం అనకాపల్లి జిల్లా పరవాడ గ్రామంలో జనసేన పార్టీకి చెందిన నాయకుడు, పరవాడ జనసేన గ్రామ కమిటీ అధ్యక్షుడు చుక్క నాగు తన మిత్రబృందం రాజాన నూకరాజు, చవ్వకుల దినేష్, గండి నాని, కోనేటి శ్రీనివాసరావు, జోరెగిలా ఉపేంద్ర, కరెడ్ల లక్ష్మణరావు మరియు సుమారు 100 మంది కార్యకర్తలు తో కలిసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం పరవాడ వై.సి.పి పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాసరావు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజల కోసం పార్టీ చేస్తున్న పోరాటాలు, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చే విధానం నచ్చి చుక్క నాగు మిత్రబృందం వైఎస్సార్‌సీపీలో చేరినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. జనసేన పార్టీలో తగిన గుర్తింపు, ప్రాధాన్యత లభించకపోవడంతో అసంతృప్తితో ఉన్న పలువురు నాయకులు వైఎస్సార్‌సీపీ వైపు అడుగులు వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పైల శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం, గుర్తింపు ఉంటాయని తెలిపారు. వైఎస్సార్‌సీపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని పిలుపునిచ్చారు. పరవాడలో జనసేనకు చెందిన నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరడం స్థానిక రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. రానున్న రోజుల్లో మరికొంతమంది నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చుక్క రాము నాయుడు, వై.సి.పి నాయకులు పైల రామ చంద్ర రావు, వైసీపీ పరవాడ-1 ఎంపీటీసీ అభ్యర్థి వర్రి లక్ష్మి , పైల అప్పారావు, పైల సన్యాసి నాయుడు, పైల పైడం నాయుడు, పైల హరీష్, పైల అప్పలనాయుడు, చుక్క రవి, గండి ఈశ్వరరావు, వర్రీ చిన్నోడు, గండి మహేష్, చుక్క అప్పలనాయుడు, వై.సి.పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పై క్షేత్రస్థాయిలో పరిశీలన



ములగాడ , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వతంత్ర అభ్యర్థి గుమ్మిడి డోలికా పూర్ణిమ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆమె వెంటనే స్పందించి స్థానిక యువతతో పర్యటించి, ప్రజలు ఎదు ర్కొంటున్న సమస్యలను నేను పరిష్కరిస్తాను అని భరోసా ఇచ్చింది .ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడతానని ఆమె హామీ ఇచ్చారు. తుఫాన్ ప్రభావంతో ప్రజలు ఇబ్బందు లు పడుతున్న సమయంలో స్వతంత్ర అభ్యర్థి గుమ్మిడి డోలికా పూర్ణిమ తుఫాన్ ప్రభావం పై ప్రజల సమస్యలు నేరుగా లక్ష్మీనగర్ గణపతి నగర్ వచ్చి సమస్యలను తెలుసుకోవడం పై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా స్వతంత్ర అభ్యర్థి మాట్లాడుతూ 82 వ వార్డులో ఎవరికైనా ఏ సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకురండి.9491030488 సమస్య పరిష్కారానికి వెంటనే స్పందించి, నా వంతు కృషి చేస్తాను. "ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను"అని స్పష్టం చేశారు.ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ముందుకు రావడం ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు కష్టం వచ్చినప్పుడు అండగా నిల బడటమే నిజమైన నాయకత్వం అనే రీతిలో స్వతంత్ర అభ్యర్థి గుమ్మిడి డోలికా పూర్ణిమ స్పందన స్థానికంగా చర్చనీయాంశ మైంది.

వరదప్రాంతాల్లో జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ పర్యటన

జగ్గంపేట , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): కాకినాడ జిల్లా జగ్గంపేటలో అర్నబ్ తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు జగ్గంపేటలో వరద నీరు పోటెత్తింది. జగ్గంపేట ఎస్సీ కాలనీ, తదితర ప్రాంతాలు వరద నీటిలో మునిగి పోయాయి.వరద పరిస్థితిని జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ ప్రత్యక్షం గా పరిశీలించారు. వరదలో చిక్కుకున్న ప్రాంతాల్లో కలియతిరిగి బాధితులను పరామర్శించి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.వరద నీటిలో మునిగి పోయిన బాధిత కుటుంబాలకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని, వారికి అండగా ఉంటామని తుమ్మలపల్లి రమేష్ భరోసా ఇచ్చారు. వరద నీరు త్వరగా బయటకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు...

నిండుకుండలా మారిన మద్దిగడ్డ రిజర్వాయర్



అడ్డతీగల , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): అర్నబ్ తుపాను ప్రభావంతో ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు మండల కేంద్రంలో జీవధార అయిన మద్దిగడ్డ రిజర్వాయర్ నిండుకుండలా దర్శనమిస్తుంది. అయితే జలాశయంలోకి రికార్డు స్థాయిలో నీరు రావడంతో అధికారులు అప్రమత్తమై రెండు గేట్లను ఎత్తి దిగువకు నీరు వదులుతున్నారు. రిజర్వాయర్ పరీవాహక ఎగువ ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతుండటంతో ప్రాజెక్టులోకి వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. దీంతో నీటిమట్టాన్ని నియంత్రించేందుకు, ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా నీటిపారుదల శాఖ అధికారులు రెండు గేట్లను పైకెత్తి, మిగులు జలాలను దిగువకు విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్ నుంచి దిగువకు వరద నీటిని విడుదల చేస్తుండటంతో వాగులు, వంకలు పొంగిపొర్లే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో మద్దిగడ్డ పరివాహక ప్రాంత ప్రజలతో పాటు దిగువ ప్రాంతాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, ఎవరూ నదీ తీరాలకు లేదా ప్రవాహాల సమీపానికి వెళ్లవద్దని రెవెన్యూ, పోలీసు యంత్రాంగం హెచ్చరికలు జారీ చేశారు. అత్యవసర పరిస్థితుల్లో స్థానిక అధికారులను సంప్రదించాలని, సహాయక చర్యల కోసం యంత్రాంగం నిరంతరం అందు బాటులో ఉంటుందని అధికారులు వెల్లడించారు.

నగరవ్యాప్తముగా గల స్ట్రాంగ్ రూములు, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి



విశాఖపట్నం , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): బుధవారం విశాఖ మహా నగరంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి స్ట్రాంగ్ రూములు, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లను ఇతర అధికారులతో కలిసి మరొమారు స్వయముగా పరిశీలించిన నగర పోలీసు కమిషనర్ ఎయిర్‌వోర్ట్, గోపాలపట్నం, పెందుర్తి, గాజువాక, న్యూ పోర్టు, మల్కాపురం మరియు ఇతర పోలీసు స్టేషన్ల పరిధిలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములు, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. అక్కడ చేపట్టిన భద్రతా ఏర్పాట్లు, కేంద్రాల్లో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలను పరిశీలించి , స్థానిక అధికారులకు , సంబంధిత అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.ఎన్నికల ప్రక్రియలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని, స్ట్రాంగ్ రూముల వద్ద భద్రత కట్టుదిట్టముగా ఉండాలని, ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని అధికారులను ఆదేశించారు.ఎన్నికల నిర్వహణలో విధులు నిర్వర్తించే అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, ఓటింగ్ రోజు, ఓట్ల లెక్కింపు రోజు ఎన్నికల ప్రక్రియను పారదర్శకముగా ప్రశాంతంగా పూర్తి చేసేలా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని సీపీ సూచించారు.ఈ కార్యక్రమంలో డి.సి.పీ-02 మేరీ ప్రశాంతి, ఐ.పి.ఎస్.,, సంబంధిత ఏ.సి.పి లు, స్టేషన్ అధికారులు, సంబందిత ఎన్నికల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

76వ వార్డు చింతలలోవలో ప్రభుత్వ విప్ గణబాబు ఎన్నికల ప్రచారం



మల్కాపురం , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): జీవీఎంసీ 76వ వార్డు పరిధిలోని చింతలలోవ ప్రాంతంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థుల విజయానికి మద్దతుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ శాసనసభ్యులు పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన వార్డులోని పలు ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుస్తూ మద్దతు కోరారు.ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ,రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తోందని, జీవీఎంసీలో కూడా కూటమి అధికారంలోకి వస్తేనే నగరంతో పాటు స్థానిక వార్డుల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. స్థానికంగా నెలకొన్న మౌలిక వసతులు, రహదారులు,డ్రైనేజీ,తాగునీటి సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.76వ వార్డు సమగ్ర అభివృద్ధి కోసం: తెలుగుదేశం,జనసేన,బీజేపీ ఉమ్మడి కార్పొరేటర్ అభ్యర్థి కణితి సత్యనారాయణ (అప్పన్న) ని, జీవీఎంసీ కూటమి ఉమ్మడి మేయర్ అభ్యర్థిని డాక్టర్ ముక్కా శ్రావణి ని, మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి వారిద్దరినీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో వార్డు కూటమి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమాజంలో అవినీతిని అరికట్టాలి

విశాఖపట్నం , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): సమాజంలో అవినీతిని అరికట్టడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా జడ్జి జి శ్రీనివాస్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న 'విజిలెన్స్ వారోత్సవాల'లో భాగంగా, అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఆధ్వర్యంలో రూపొందించిన ప్రత్యేక అవగాహన పోస్టర్లను జిల్లా జడ్జి బుధవారం ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా లంచం అడిగినా, అవినీతికి పాల్పడినా ప్రజలు భయపడకుండా వెంటనే ఏసీబీ అధికారులను ఆశ్రయించాలని సూచించారు. సమాజంలో అవినీతి రహిత వాతావరణాన్ని తీసుకురావడానికి ప్రజల్లో చైతన్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఏసీబీ అడిషనల్ ఎస్పీ ఎస్ ఆర్ హర్షిత మాట్లాడుతూ ఫిర్యాదుల కొరకు సంప్రదించాల్సిన వివరాలను వెల్లడించారు. టోల్ ఫ్రీ నెంబర్: 1064, వాట్సాప్ నెంబర్: 94404 40057, ఈమెయిల్: complaints-acb@ap.gov.in, ఫోన్ నెంబర్: 0866-2428770. ప్రజలు ఈ నెంబర్లను ఉపయోగించుకుని అవినీతిపై నేరుగా ఫిర్యాదు చేయవచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి , ఏసీబీ అదనపు ఎస్పీ ఎస్ ఆర్ హర్షిత, మరియు ఏసీబీ సిబ్బంది

కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తా : కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్



ఆనందపురం , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): కూటమి అభ్యర్థుల విజయమే తన ధ్యేయమని, వారి గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు, వేములవలస పంచాయతీ మాజీ ఉపసర్పంచి కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ స్పష్టం చేశారు. ఆనందపురం మండలం వేములవలస ఎంపీటీసీ స్థానానికి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న బంటుబిల్లి సత్యవేణితోపాటు, జడ్పీటీసీ అభ్యర్థి ఎన్ని శ్రీనివాసరావును అఖండ మెజారిటీతో గెలిపించేందుకు తనవంతు కృషి చేస్తానని ప్రకటించారు. కూటమి అభ్యర్థుల విజయానికి కట్టుబడి ఉన్నానని, తన రాజకీయ వైఖరిపై ఎలాంటి అపోహలకు తావులేదని పేర్కొన్నారు. తన కుటుంబానికి చెందిన అలేఖ్య వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికల బరిలో ఉండటంతో కొందరు తనపై అపోహలు సృష్టిస్తున్నారని, అయితే కుటుంబ సంబంధాలను రాజకీయాలతో ముడిపెట్టి చూడటం సరికాదని అభిప్రాయపడ్డారు. కుటుంబ బంధాలు వ్యక్తిగతమైన వని, రాజకీయ నిర్ణయాలు పార్టీ సిద్ధాంతాలు, తన రాజకీయ నిబద్ధత కు అనుగుణంగా ఉంటాయని స్పష్టం చేశారు. కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయడమే తన రాజకీయ లక్ష్యమని నవీన్ జ్ఞానేశ్వర్ పునరుద్ఘాటించారు.

పదవి ఒక హోదా..ప్రజాసేవే అసలైన గౌరవం!

అనంతగిరి , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): ప్రజలకు ఇబ్బందులు ఎదురైనప్పుడు స్పందించడమే నిజమైన ప్రజాసేవకు నిదర్శనం. హోదా ఏదైనా ప్రజల సమస్యలను పరిష్కరించడమే అసలైన బాధ్యత అని నిరూపిస్తూ కేజీబీవీ ఏపీసీ ఉ నేడు అనంతగిరి ఎన్నికల స్పెషల్ ఆఫీసర్ అయినటువంటి స్వామినాయుడు ప్రజలు నుండి ప్రశంసలు అందుకుంటున్నారు. అల్లూరి జిల్లా అనంతగిరి మండలం సుంకరమెట్ట ఘాట్ రోడ్డు మార్గంలో నేడు అర్నబ్ తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రధాన రహదారిపై భారీగా వర్షపు నీరు, బురద పేరుకుపోయి ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న ప్రస్తుతం అనంతగిరి స్పెషల్ ఆఫీసర్, ఎన్నికల అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న స్వామినాయుడు తక్షణమే అక్కడికి చేరుకుని పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. వర్షం, గాలులను సైతం లెక్కచేయకుండా సిబ్బందిని అప్రమత్తం చేసి, రహదారిపై పేరుకుపోయిన బురద, నీటిని తొలగించే పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. రాకపోకలకు వీలుగా మార్గాన్ని క్లియర్ చేయించి ప్రజలకు ఇబ్బందులు తగ్గేలా చర్యలు చేపట్టారు.సాధారణంగా ఇలాంటి పరిస్థితుల్లో సంబంధిత మండల, పంచాయతీ అధికారులు సమన్వయంతో స్పందించి రహదారిపై ఏర్పడిన అడ్డంకులను తొలగించాల్సి ఉంటుంది. అయితే, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్న విషయం తెలియగానే తనకెందుకులే అని పక్కకు తప్పుకోకుండా స్వామినాయుడు స్వయంగా రంగంలోకి దిగడం పలువురి దృష్టిని ఆకర్షించింది. ప్రతికూల వాతావరణంలోనూ ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టడం ఆయన బాధ్యతాయుతమైన పనితీరుకు నిదర్శనంగా నిలిచింది.

తుఫాను సహాయక చర్యలలో ఆల్ ఈజ్ వెల్ సభ్యుల కృషి



కాకినాడ , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): స్థానిక నాగమల్లి తోట జంక్షన్ వద్ద ఉన్న ఎస్ వి రంగారావు విగ్రహం ప్రక్కన కూలిపోయిన పెద్ద వృక్షం ని ఆల్ ఈజ్ వెల్ సభ్యులు నాలుగు గంటలు శ్రమించి దారి సుగమం చేసారు. ఈ సందర్భంగా కిశోర్ మాట్లా డుతూ "తుఫాను వలన రోడ్ల మీద కూలిపోయిన మహా వృక్షాలను ఆల్ ఈజ్ వెల్ సభ్యుల చే తొలగించే కార్య క్రమం విజయ వంతంగా పూర్తి చేసా మని అన్నారు. మా సభ్యుల సహకా రం తో 8 గంటల నుంచి వర్షం లో దారికి అడ్డంగా పడి పో యిన మహా వృక్షాన్ని తొలగించామని అన్నారు. డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ " మన కాకినాడ, ఆర్నాబ్ తుఫాన్ వలన చాలా తీవ్రమైన నష్టపోయిందని , ఈ ప్రకృతి విపత్తు నివారణ కై మనమం దరం కలసికట్టుగా నిలవాలని కోరారు, ఈ తుఫాను సహాయ చర్యల లో నిరంతరం కృషి చేస్తున్న మన కాకినాడ నగరపాలక సంస్థ, విద్యుత్ శాఖ వారికి మన వంతు సహాయ సహకారాలు అందజేయాలని విజ్ఞప్తి చేసారు.

తుఫాను బాధితులకు అండగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్



రామచంద్రపురం , అక్టోబర్ 28 (గ్రేటర్ టుడే): అర్నబ్ తుఫాను ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు భరోసా కల్పించేందుకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత, టీడీపీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన పార్టీ రామచంద్ర పురం నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. నియోజకవర్గంలోని ఏరుపల్లి, తాళ్లపాలం, వెంకటాయపాలెం, కూళ్ల గ్రామాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను సందర్శించి, అక్కడ ఆశ్రయం పొందుతున్న ప్రజలతో మాట్లాడి వారి పరిస్థితులను తెలుసుకున్నారు. తుఫాను నేపథ్యంలో ప్రజలు అధైర్యపడవద్దని, వారికి అన్ని విధాలా అండగా ఉంటామని వాసంశెట్టి సత్యం భరోసా ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న బాధితుల కు రొట్టెలు, ఇతర తినుబం డారాల ను పంపిణీ చేశారు. విపత్కర పరిస్థితుల్లో బాధితులకు అండగా నిలవడమే లక్ష్యంగా ఫౌండేషన్ ద్వారా సహాయక కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ.. తుఫాను ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు సూచించే జాగ్రత్తలను పాటించాలని కోరారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైనప్పుడు పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందాలని సూచించారు. కష్టకాలంలో బాధితుల కు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలకు అవసరమైన సహాయం అందించేందుకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఎంపీ సానా సతీష్ బాబు విస్తృత పర్యటన



అమలాపురం, అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): ఆర్నబ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఉదయం 6 గంటల నుంచే విస్తృతంగా పర్యటించారు. డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా లోని అల్లవరం, గోపాయి లంక, గోడి, బెండమూరి లంక, ఓడలరేవు, కొమర గిరిపట్నం, నక్కా రామేశ్వ రం గ్రామాలను సందర్శి ంచి తుఫాన్ కారణంగా ఏర్పడిన పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. బాధితులను పరా మర్శించి ధైర్యం చెప్పారు. పునరావాస కేంద్రాలను సందర్శించి అక్కడ బాధితు లకు కల్పిస్తున్న సౌకర్యా లను సమీక్షించారు. ఓడలరేవు వద్ద తుఫాన్ కారణంగా దెబ్బతిన్న 200 బోట్లను ఎంపీ పరిశీలిం చారు. నష్టపోయిన మత్స్య కారుల ను పరామర్శించి, ఉపాధి, ఆస్తి నష్టం ఎదుర్కొన్న వారికి ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయం అందేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. బాధితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, తగిన సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఎంపీ అధికా రులకు సూచించారు. విద్యుత్, తాగునీరు, రహదారుల పునరుద్ధ రణకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు బాధితులకు అవసరమైన సహాయాన్ని తక్షణమే అందించాలని ఆదేశించారు. తుఫాన్ ప్రభావంతో రహదారులపై కూలిన చెట్లను స్వయంగా తొలగిస్తూ సహాయక చర్యల్లో ఎంపీ పాల్గొన్నారు. క్షేత్ర స్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలకు అందుబాటు లో ఉండాలని, బాధి తులకు అవసరమై న సహాయ సహకారాలు అందేలా సమన్వయం తో పని చేయాలని అధికారులకు సూచిం చారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, తుఫాన్ బాధితు లకు అండగా నిలవడం, సహాయక చర్యలను వేగవంతం చేయడం, నష్టపోయిన కుటుంబా లకు అవసరమైన సహాయం అందేలా చూడటంపై ఎంపీ సానా సతీష్ బాబు ప్రత్యేక దృష్టి సారించారు.

మానవత్వం చాటిన అగ్నిమాపక శాఖ అధికారి

రోడ్డుపై ప్రమాదానికి గురైన కుటుంబాన్ని క్యూఆర్‌వీ ద్వారా ఆసుపత్రికి తరలింపు



కపిలేశ్వరపురం , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): అర్నబ్ తుఫాను హెచ్చరికల నేపథ్యంలో సహాయక చర్యల్లో భాగంగా విధులు నిర్వహిస్తున్న అధికారులు ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. తుఫాను సహాయక చర్యలపై కపిలేశ్వరపురం మండలంలో జాయింట్ కలెక్టర్‌తో సమీక్ష సమావేశం ముగించుకుని తిరిగి వస్తున్న సమయంలో, రాజమహేంద్రవరం డీడీఆర్ఎఫ్ఓ మార్టిన్ లూథర్ కింగ్ రోడ్డు ప్రమాదంలో గాయపడిన కుటుంబానికి తక్షణ వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకోవడం ఇందుకు ఉదాహరణగా నిలిచింది. సమీక్ష అనంతరం వడ్లమూడి గ్రామం నుంచి అంగర వైపు ప్రయాణిస్తున్న సమయంలో మార్టిన్ లూథర్ కింగ్‌కు రహదారిపై ఒక కుటుంబం ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం వైర్‌లో చిక్కుకుని అదుపుతప్పి పడిపోయిన ఘటన కనిపించింది. ఈ ప్రమాదంలో కుటుంబ సభ్యులందరూ గాయపడటంతో ఆయన వెంటనే స్పందించి, క్షతగాత్రులకు ప్రథమ ప్రాధాన్యంగా వైద్య సహాయం అందేలా చర్యలు చేపట్టారు. తక్షణమే క్విక్ రెస్పాన్స్ వెహికల్ (క్యూఆర్‌వీ) సహాయంతో క్షతగాత్రులను అంగర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అవసరమైన వైద్య చికిత్స అందేలా ఏర్పాట్లు చేశారు.

సమయ స్ఫూర్తితో స్పందిం చడం ద్వారా బాధిత కుటుంబానికి సకాలంలో వైద్య సహాయం అందించేందుకు ఆయన సహకరించారు. అర్నబ్ తుఫాను హెచ్చరికల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం చేపడుతున్న సహాయక చర్యల్లో అధికారులు అప్రమత్తంగా ఉండటంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. ప్రకృతి విపత్తుల సమయంలో విధి నిర్వహణతో పాటు మానవతా దృక్పథంతో స్పందించడం, ప్రజల ప్రాణ రక్షణకు ప్రాధాన్యం ఇవ్వడం ప్రతి అధికారి బాధ్యత అని పేర్కొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే సత్యప్రభ



ప్రత్తిపాడు , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): ఆర్నబ్ తుపాను ప్రభావం నేపథ్యంలో ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ, అధికారులు జారీ చేసే సూచనలు, హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా సూచించారు. తుపాను ప్రభావంతో ఈదురుగాలులు, భారీ వర్షాలు సంభవించే అవకాశం ఉన్నందున ప్రజలు అవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని, చెట్లు, విద్యుత్ స్తంభాలు, పాడుబడిన భవనాల సమీపంలో ఉండకూడదని, లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగినా వెంటనే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి సమాచారం అందించవలసిందని, ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ అందుబాటులో ఉంటామనీ తెలియజేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అన్ని శాఖలు సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లా లని అధికారులను ఆదేశించారు.

కూలిన భారీ వృక్షం..హుటాహుటిన తొలగించిన అధికారులు

జగ్గంపేట , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): ఆర్నబ్ తుఫాను కారణంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం జె.కొత్తూరు వద్ద రహదారికి అడ్డంగా భారీ వృక్షం కూలింది.. సమాచారం అందుకున్న జగ్గంపేట సిఐ బి.తిరుపతిరావు ఆధ్వర్యంలో జగ్గంపేట ఎస్సై రఘునాథరావు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి, జెసిబి,కటింగ్ మిషన్ల ద్వారా చెట్టు భాగాలను, చెట్టు కొమ్మలను తీవ్ర స్థాయిలో శ్రమించి వాటన్నింటినీ పక్కకు తొలగించి.. రాకపోక లకు మార్గం కల్పించారు

దుర్గగుడి అభివృద్ధికి సరికొత్త మాస్టర్ ప్లాన్ : ఎమ్మెల్యే సుజనా చౌదరి



విజయవాడ , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): దుర్గగుడి అభివృద్ధికి సరికొత్త మాస్టర్ ప్లాన్. మాస్టర్ ప్లాన్ లో పొందు పర్చాల్సిన అంశాలపై ఎమ్మెల్యే సుజనా చౌదరి సమీక్ష. ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, ఇంద్రకీలాద్రి అభివృద్ధికి సరికొత్త మాస్టర్ ప్లాన్ రూపకల్పన పై ఎమ్మెల్యే సుజనాచౌదరి సమీక్షించారు. తాడిగడప లోనిఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దుర్గగుడి ఇంజనీరింగ్ అధికారులు, ఆర్కిటెక్ట్ లు,మరియు టెక్నికల్ టీం తో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. భక్తులకు మరింత మెరుగైన సేవలను అందించడానికి,భవిష్యత్తులో ఎంతమంది భక్తులు వచ్చినా అసౌకర్యం కలగకుండా,ఇబ్బందులు రాకుండా ఉండటానికి సరికొత్త మాస్టర్ ప్లాన్ రూపకల్పన పై అధికారుల నుంచి వివరాలను తెలుసుకున్నారు.గతం కంటే మెరుగైన ఫలితాలు సాధించేలా మాస్టర్ ప్లాన్ రూపకల్పనలో పొందుపరచవలసిన అంశాలను అధికారులు ఎమ్మెల్యే సుజనా చౌదరి వివరించారు.భక్తులకు మెరుగైన వసతులను, సౌకర్యాలను కల్పించేలా ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.అందుకు సంబంధించిన కొన్ని సూచనలను ఎమ్మెల్యే సూచిం చారు .గతంలో పెట్టిన అంశాలతో పాటు మరికొన్ని అంశాలను పొందు పర్చాలని ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో దుర్గగుడి ఈ ఈ లు టి వైకుంఠరావు, కె వి ఎస్ ఆర్ కోటేశ్వరరావు, సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ బి.పాండురంగారావు, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ రమేష్, శ్రీనివాస్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్‌లో మార్పు : కలెక్టర్

రాజమహేంద్రవరం , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్రంలో నిర్వహించనున్న మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు (ఎంపీటీసీ), జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల (జెడ్పీటీసీ) ఎన్నికల షెడ్యూల్‌ను సవరించినట్లు తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఒక ప్రకటనలో తెలిపారు.మొదట ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నవంబర్ 3వ తేదీన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ నిర్వహించాల్సి ఉండగా, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ఓట్ల లెక్కింపు కూడా అదే తేదీన జరగనున్న నేపథ్యంలో పోలీసు సిబ్బంది, పోలింగ్ సిబ్బంది, ఇతర వనరులను సమర్థవంతంగా వినియోగించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్‌లో మార్పులు చేసిందని కలెక్టర్ వివరించారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన సవరించిన షెడ్యూల్ ప్రకారం పోలింగ్: నవంబరు 05.వ తేదీ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు.రీపోలింగ్ (అవసరమైతే): 6.వ తేదీ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు.ఓట్ల లెక్కింపు: 7.ఉదయం 8 గంటల నుంచి.ఫలితాల ప్రకటన: ఓట్ల లెక్కింపు పూర్తయిన వెంటనే.ఎన్నికల షెడ్యూల్‌లో మార్పులను అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఓటర్లు గమనించాలని కలెక్టర్ సూచించారు. సవరించిన షెడ్యూల్‌పై విస్తృత ప్రచారం కల్పించాలని, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లలో తాజా షెడ్యూల్‌ను అనుసరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

వర్షంలోనూ ఎన్నికల ప్రచారం



సీతానగరం , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీతానగరం మండలం జడ్పీటీసీ అభ్యర్థి బత్తుల వెంకటలక్ష్మి వర్షంలోనూ ప్రజలను కలుస్తూ తన ప్రచారాన్ని కొనసాగించారు.స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం సీతానగరం మండలంలో హోరాహోరీగా సాగుతోంది. ఇందులో భాగంగా సీతానగరం మండలం సింగవరం గ్రామంలో జోరున కురుస్తున్న భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎన్నికల ప్రచారం అత్యంత ఉత్సాహంగా సాగింది.జడ్పిటిసి అభ్యర్థి బత్తుల వెంకటలక్ష్మి ఎంపిటిసి అభ్యర్థులు సింగవరం గ్రామంలో ఇంటింటికి తిరిగి ఓటర్లను కలిశారు. ప్రకృతి ఎంత కఠినంగా ఉన్నా, ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల కష్టమే తమ విజయానికి శ్రీరామరక్ష అని నిరూపిస్తూ నాయకులు వర్షంలోనూ తడుస్తూ ప్రచారాన్ని హోరెత్తించారు.

ఎన్నికలలో ఓటర్లందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని, 'గాజు గ్లాసు' గుర్తుపై ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో తమను గెలిపించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

తుఫాను బాధితులకు అండగా జడ్పిటిసి అభ్యర్థి బత్తుల వెంకటలక్ష్మి



సీతానగరం , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): అర్నబ్ తుఫాను ప్రభావంతో సీతానగరం మండలం రామచంద్రపురం గ్రామంలోని పలు లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి.ఈ ముంపు ప్రాంతాల ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో సీతానగరం మండలం జడ్పిటిసి అభ్యర్థి బత్తుల వెంకటలక్ష్మి స్వయంగా పునరావాస కేంద్రాలను సందర్శించి అక్కడ ఆశ్రయం పొందుతున్న బాధితులను పరామర్శించారు.పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధితులకు ఆహారం, తాగునీరు, పిల్లలకు పాలు, అవసరమైన వైద్య సదుపాయాలు, మందులు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అక్కడ సిబ్బందికి, అధికారులకు సూచనలు చేస్తూ, బాధితులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలు నిరంతరం అందించాలని కోరారు. ఈ కష్ట సమయంలో ప్రతి ఒక్కరికీ అండగా ఉంటామని, బాధితులందరికీ పూర్తిస్థాయిలో పునరావాసం, సహాయక చర్యలు అందేలా చూస్తామని బత్తుల వెంకటలక్ష్మి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అడ్డతీగలలో సున్నిత ప్రాంతాల గుర్తింపు..పోలీసు పికెట్లు ఏర్పాటు



అడ్డతీగల , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): మండల పరిధిలో గ్రామాలను కలిపే రహదారుల వద్ద కీలక ప్రదేశాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో పోలీసు పికెట్లు ఏర్పాటు చేసినట్లు అడ్డతీగల సీఐ ఎం. గజేంద్ర కుమార్ తెలిపారు. రెవెన్యూ, పోలీస్ శాఖల మధ్య సమన్వయం తో ముందస్తు చర్యల్లో భాగంగా ఈ ఏర్పాట్లు చేపట్టి నట్లు అధికారులు వెల్లడిం చారు. అడ్డతీగల తహసీల్దార్ కే. తేజస్విని, సీఐ ఎం .గజేంద్ర కుమార్, ఎస్ఐ బి. వినోద్ లతో కలిసి మండల పరిధిలోని రహదారులను అనుసంధానించే ప్రాంతాల ను అధికారులు పరిశీలిం చారు. గ్రామాల మధ్య రాకపోకలు జరిగే మార్గాల్లో పరిస్థితులను సమీక్షించి, సున్నితమైన ప్రాంతాలను గుర్తించారు. గుర్తించిన కీలక ప్రదేశాలు వద్ద పోలీసు సిబ్బందితో పికెట్లు ఏర్పాటు చేసి, అవసరమైన భద్రతా చర్యలు చేపట్టారు. అనంతరం సీఐ ఎం. గజేంద్ర కుమార్ స్వయంగా ఆయా ప్రాంతాలను సందర్శించి, విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సీఐ గజేంద్ర కుమార్ సిబ్బందికి సూచించారు. రెవెన్యూ, పోలీస్ శాఖల సమన్వయంతో అవసరమైన చర్యలు చేపడు తున్నట్లు తెలిపారు.

ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆత్మీయ సమావేశాలు

107 నుంచి 112 వార్డుల అభ్యర్థుల విజయానికి పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలి: వరుదు కళ్యాణి



అనకాపల్లి , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): జీవీఎంసీ ఎన్నికల ప్రచారంలో భాగంగా అనకాపల్లి నియోజకవర్గంలో 107, 108, 109, 110, 111, 112 వార్డులకు సంబం ధించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్‌సీపీ) ఆత్మీయ సమావేశాలు ఘనంగా నిర్వహించారు. అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ ఆధ్వర్యంలో ఈ సమావేశాలు జరిగాయి .అనకాపల్లిలోని వివేకానంద ఫంక్షన్ హాల్‌లో 110, 111, 112 వార్డులకు సంబంధించిన సమావేశం నిర్వహించగా, జిల్లా పార్టీ కార్యాలయంలో 107, 108, 109 వార్డులకు సంబంధించిన సమా వేశం జరిగింది. ఈ సమావేశాలకు జీవీఎంసీ వైఎస్సా ర్‌సీపీ మేయర్ అభ్యర్థి, శాసన మండలి సభ్యురాలు వరుదు కళ్యాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాబోయే జీవీఎంసీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు పూర్తి మద్దతు అందించి, వారి విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని కోరారు. ప్రతి వార్డులో ప్రజలతో మమేకమై పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశాల్లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు: 107వ వార్డు: పన్నీరు వెంకటలక్ష్మి, 108వ వార్డు: బొడ్డేడ సరోజిని, 109వ వార్డు: కర్రి లలిత, 110వ వార్డు: ఉగ్గిన జోష్ణ పద్మజ, 111వ వార్డు: నదియా, 112వ వార్డు: జాజుల ప్రసన్నలక్ష్మి ఆరు వార్డుల్లో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులన్నీ ఐక్యంగా పనిచేయాలని, ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ప్రజల మద్దతు లభించేలా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో అనకాపల్లి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్, మాజీ ఎంపీ డాక్టర్ వి. సత్యవతి, పార్టీ నాయకులు జానకిరామ్, శోభ హైమావతి, సతీష్ వర్మ, రవిరాజ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పార్టీ బూత్ ఏజెంట్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాలను విజయవంతం చేశారు.

తుఫాన్ వేగ అప్రమత్తంగా ఉండాలి : డి.ఎస్.పి



చింతూరు , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): అర్నాబ్ తుఫాన్ ప్రభావం చింతూరు సబ్ డివిజన్ పరిధిలో ఎక్కువగా ఉండే అవకాశం ఉందన్న నేపథ్యంలో పోలీసు ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో వాగులు, వంకలు, జలాశయాలు, పర్యాటక ప్రాంతాల వద్ద పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పోలవరం జిల్లా ఓఎస్డీ ఎం.జవాలి ఆల్ఫోన్స్, చింతూరు సబ్ డివిజన్ డీఎస్పీ కె. ఉదయ పావని, చింతూరు సీఐ సీహెచ్. గోపాలకృష్ణ, మోతుగూడెం ఎస్ఐ అబ్దుల్ నాసిర్ హుస్సేన్ సొకులేరు వ్యూ పాయింట్‌తో పాటు వాగులు, నీటి ప్రవాహ ప్రాంతాలను సందర్శించి పరిస్థితులను సమీక్షించారు. తుఫాన్ ప్రభావంతో వర్షాలు పెరిగి వాగులు ఉప్పొంగే ప్రమాదం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు సిబ్బందికి సూచించారు. ముఖ్యంగా వర్షాలు కురుస్తున్న సమయంలో వాగులు, వంకల వద్దకు వెళ్లడం, నీటి ప్రవాహాలను దాటేందుకు ప్రయత్నించడం ప్రమాదకరమని అధికారులు హెచ్చరించారు. పరిస్థితులు అనుకూలించే వరకు పర్యాటక ప్రాంతాలకు వెళ్లకుండా ప్రజలు సహకరించాలని కోరారు. అవసరమైన చోట పర్యాటకుల రాకపోకలను నియంత్రించి, ఎలాంటి అవాంఛనీయ ఘటన లు జరగకుండా నిఘా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సీఐ గోపాలకృష్ణ

తుఫాన్ ప్రభావంతో వాతావరణ పరిస్థితులు మారే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చింతూరు సీఐ గోపాలకృష్ణ కోరారు. భారీ వర్షాల సమయంలో చెట్లు, విద్యుత్ స్తంభాల కింద నిలబడకూడదని, వాగులు, వంకలు, నీరు ప్రవహించే కల్వర్టుల వద్దకు వెళ్లకూడదని సూచించారు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దని, పోలీసు అధికారులు జారీ చేసే హెచ్చరికలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రాణ భద్రతే ప్రధానమని, తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని చింతూరు సిఐ గోపాలకృష్ణ తెలిపారు.

అర్నబ్ తుపాను బీభత్సం మండలంలో భారీ నష్టం, నిలిచిన జనజీవనం

అనంతగిరి , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): బంగాళాఖాతంలో ఏర్పడిన అతి తీవ్ర 'అర్నబ్' తుపాను ఏపీ తీరాన్ని తాకిన నేపథ్యంలో, అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మన్య ప్రాంతమైన అనంతగిరి మండలంలో తీవ్ర విధ్వంసం చోటు చేసుకుంది. ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాల కారణంగా ఘాట్ రోడ్లు, పంటలు, ఇళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. మండలంలోని గోస్తని నది ఉధృతంగా ప్రవహిస్తుండటంతో వాగులు, గెడ్డలు పొంగిపొర్లుతున్నాయి. కొత్తూరు పంచాయతీ పరిధిలోని శివలింగాపురం – కృష్ణాపురం మధ్య ఉన్న కీలకమైన బ్రిడ్జి వరద ఉధృతికి కొట్టుకుపోయింది. తాడిగూడ గ్రామంలో రోడ్లు, కల్వర్టులు కొట్టుకుపోవడంతో వందలాది గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. కిరండూల్ – కొత్తవలస కె కె లైన్ రైలు మార్గంలోని బొర్రా – కరకవలస రైల్వే స్టేషన్ల మధ్య వరద ప్రవాహానికి పట్టాల కింద ఉన్న మట్టి కొట్టుకుపోయి రైలు మార్గానికి తీవ్ర నష్టం వాటిల్లింది.

నేలకొరిగిన ఇళ్లు, నష్టపోయిన పంట పొలాలు:

తీవ్రమైన గాలుల ధాటికి అనంతగిరి పరిసర గ్రామాల్లోని పలు నివాస గృహాలు, తాత్కాలిక షెడ్లు దెబ్బతిన్నాయి. గిరిజనులు సాగుచేసే వరి, ఉద్యానవన వంట పొలాలు నీట మునిగి కుప్పకూలాయి. కొండలపై ఉన్న కాఫీ తోటలకు కూడా భారీ నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక సమాచారం.

ప్రాణ, పశు నష్టం వివరాలు:

నిన్ని మామిడి గ్రామ తామల దేముడు (35)గుండె పోటుతో మంగళవారం రాత్రి మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు అధికారుల ముందస్తుగా హెచ్చరికలు జారీ చేయడం, అధికారులు అప్రమత్తమై ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంతో ఇక్కడ భారీ ప్రాణనష్టం తప్పింది. అయితే, లోతట్టు ప్రాంతాల్లోని పెరళ్లలో కట్టేసిన పశువులు, జీవాలు వరద నీటిలో చిక్కుకుని కొన్ని మృత్యువాత పడ్డాయి.

అప్రమత్తమైన యంత్రాంగం:

రోడ్లపై విరిగిపడిన భారీ వృక్షాలను, విద్యుత్ స్తంభాలను తొలగించేందుకు పోలీసు రెవిన్యూ అధికారులు విపత్తు నిర్వహణ బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపడుతున్నారు.

టిడిపిలోకి సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మాజీ సభ్యుడు వారణాశి దినేష్ రాజ్



గాజువాక , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): సీనియర్ నాయకుడు, సింహా చలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యుడు వారణాశి దినేష్ రాజ్ టీడీపీ తీర్థం పుచ్చుకు న్నారు. రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివా సరావు దినేష్ రాజ్ ను పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా దినేష్ రాజ్ మీడియా తో మాట్లాడారు. గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా నవంబర్ 1 జరుగు పోలింగ్ నేపథ్యంలో ఓటర్లుగా నమోదు చేసుకున్న ప్రతీ ఒక్కరూ తమ తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని ఆయన కోరారు. నిరంతరం అభివృద్ధి చెందుతున్న విశాఖనగరం శాంతి భద్రతలుతో పాటు పారిశ్రామిక అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని తెలుగుదేశం జనసేన బిజేపి మేయర్ ఉమ్మడి అభ్యర్థిని ముక్కా శ్రావణి కి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీ ఇచ్చి ప్రజలు అభివృద్ధి వైపే ఉన్నారని నిరూపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కూటమి కార్పొరేటర్ అభ్యర్థులుగా పోటీ చేయుచున్న వారందరికీ అత్యధిక మెజారిటీ ఇవ్వవలసిశీదిగా కోరారు. విశాఖ నగరం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలన్నా పారిశ్రా మికంగా అభివృద్ధి చెందాలన్నా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయ కత్వాన్ని బలపరచి, జీవీఎంసి ఎన్నికలలో నూరు శాతం స్ట్రైక్ రేట్ ఇవ్వాలని కోరారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు సమక్షంలో నాయకత్వంలో పార్టీ మరింత బలపడేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి తన వంతు కృషి చేస్తానని దినేష్ రాజ్ పేర్కొన్నారు.

ఏబీఎన్ రాధాకృష్ణ తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలి

విశాఖపట్నం , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణ తప్పుడు కథనాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మంచా నాగమల్లేశ్వరి విమర్శించారు. మహిళల విషయంలో రాధాకృష్ణ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మేనకోడలి వివాహాన్ని సైతం రాజకీయాలకు ఉపయోగించుకోవడం దురదృష్టకరమని ఆమె అన్నారు. వైఎస్ భారతి పేరుతో తప్పుడు లేఖను సృష్టించి, ఆమె రాయకుండానే రాసినట్లు ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇలాంటి తప్పుడు కథనాలను రాస్తూ మహిళల గౌరవానికి భంగం కలిగిస్తే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళలు చూస్తూ ఊరుకోరని మంచా నాగమల్లేశ్వరి హెచ్చరించారు. రాధాకృష్ణ తన తప్పుడు ప్రచారానికి క్షమాపణ చెప్పే రోజు దగ్గరలోనే ఉందని అన్నారు. మహిళల ఆత్మగౌరవం కోసం అవసరమైతే ఏబీఎన్ కార్యాలయాల వద్దకు వెళ్లేందుకు కూడా మహిళా లోకం వెనుకాడబోదని స్పష్టం చేశారు. మహిళల సంక్షేమం గురించి గొప్పలు చెప్పుకునే నారా లోకేష్, మహిళలపై జరుగుతున్న ఈ



తరహా ప్రచారంపై ఎందుకు స్పందించడం లేదని ఆమె ప్రశ్నించారు. లోకేష్ ఇంట్లోని మహిళలే మహిళలా? మిగతా మహిళల గౌరవానికి విలువ లేదా? అని నిలదీశారు. మరోవైపు, తుఫాను నేపథ్యంలో ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టడంలో ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మంచా నాగమల్లేశ్వరి విమర్శించారు. ప్రజలను ఆదుకోవాల్సిన సమయంలో ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించి, బాధితులకు తక్షణ సహాయం అందించాలని ఆమె డిమాండ్ చేశారు. మహిళల గౌరవాన్ని కించపరిచే తప్పుడు ప్రచారాలను తక్షణమే నిలిపివేయాలని, సంబంధిత కథనాలపై బాధ్యత వహించి క్షమాపణ చెప్పాలని మంచా నాగమల్లేశ్వరి డిమాండ్ చేశారు.

జోరు వానలో సైతం భారీ జనవాహినితో దూసుకుపోతున్న టీడీపీ ప్రచారం

దేవరాపల్లి , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): దేవరాపల్లి మండల కేంద్రం సెగ్మెంట్-1-2 అభ్యర్థి లు జోరు వానను సైతం లెక్కచేయకుండా భారీ జనవాహినితో గొడుగులతో టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థి కిలపర్తి రాజేశ్వరి భాస్కర్ రావు డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు.వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మండల కేంద్రంలోని ప్రతి వీధిలో భారీ జనవాహినితో సాగిన ఈ ప్రచారానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ప్రతి ఇంటికి తిరుగుతూ ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ, రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని



అభ్యర్థించారు.ఆమె వెంట సెగ్మెంట్ -1 ఎంపీటీసీ అభ్యర్థి దివి రాజు సెగ్మెంట్-2 ఎంపీటీసీ అభ్యర్థి పొట్టేల సన్యాసిరావు (చంటి) మరియు మహాకూటమి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో గొడుగులు పట్టుకుని ఉత్సాహంగా పాల్గొన్నారు.

కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల పరిశీలించి, తక్షణ చర్యలపై ఆదేశాలు : ఐటీడీ ప్రాజెక్టర్ అధికారి ఆదిత్య వర్మ

పాడేరు , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలం పరిధిలోని ప్రసిద్ధ చింతలమ్మ ఘాట్ ప్రాంతంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఘాట్ రోడ్డులో కొండచరియలు విరిగిపడి, ప్రమాదాలుగా ఉన్న ప్రాంతాలను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక పరిస్థితులు, గతంలో ఎదురైన ఇబ్బందులు, ప్రయాణికుల భద్రతా చర్యలపై తహశీల్దార్, ఎస్.హెచ్.ఓ, ఎం.పి.డి.ఓ అలాగే ఎన్.హెచ్-516ఈ (NH-516E - జాతీయ రహదారి) ఎస్ డి ఆర్ ఎఫ్ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించి, పలు ఆదేశాలు జరిసేశారు .వర్షం గాలి తగ్గగానే సహాయ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రవాణా భద్రత పై ప్రయాణికులకు ఎలాంటి అంతరాయం కలగకుండా, ప్రమాదాలు జరగకుండా ఘాట్ రోడ్డు వెంబడి పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొండచరియలు విరిగిపడే



అవకాశం ఉన్న సున్నితమైన ప్రాంతాల్లో తక్షణమే తగిన ఇంజనీరింగ్ రక్షణ చర్యలు చేపట్టేలా, చర్యలు వేగవం తం చేయాలని నేషనల్ హైవే (NH-516E) అధికారులకు సూచించారు. సహాయక చర్యలు అధికారులు సమన్వ యంతో పర్యవేక్షించి డామేజ్ అయిన ప్రదేశాలను వెంటనే పునరుద్దించాలని అధికారులకు చూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ట్రాఫిక్ నిలిచిపోకుండా రెవెన్యూ, పోలీసు, పంచాయతీ రాజ్, జాతీయ రహదారుల శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా ముందస్తు నివారణ చర్యలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి తో పాటు కొయ్యూరు మండలం తహశీల్దార్ ప్రసాద్ రావు, రెవి న్యూ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ క్షేత్రస్థాయి పరిశీలన



బుచ్చయ్యపేట , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): జిల్లాలో తుఫాను ప్రభావం, భారీ వర్షాల నేపథ్యంలో అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ అనకాపల్లి, బుచ్చయ్యపేట మండలాల్లోని పలు ముంపు, సమస్యాత్మక ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు. నీటి ప్రవాహం, వంతెనల పరిస్థితి, ముంపు ముప్పు ఉన్న గ్రామాలను స్వయంగా పరిశీలించి క్షేత్రస్థాయి అధికారులకు తగిన రక్షణ చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఎస్పీ అనకాపల్లి మండల పరిధిలోని వెంకుపాలెం వద్ద గల శారదా నది ప్రవాహాన్ని పరిశీలించారు. పెద్దేరు రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేసినందున నదిలో నీటి ఉధృతి పెరుగుతోందని, దిగువ ప్రాంత ప్రజలు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అనంతరం సుందరయ్యపేట నుండి వెంకుపాలెం వెళ్లే మార్గంలో ఉధృతంగా ప్రవహిస్తున్న వెదుళ్ళగడ్డ కాజ్‌వే/బ్రిడ్జి ప్రాంతాన్ని సందర్శించి రాకపోకలను నిలిపివేయాలని ఆదేశించారు. అలాగే బుచ్చయ్యపేట మండలంలోని వడ్డాది బ్రిడ్జి, విజయ రామరాజుపేట ప్రాంతాలను పరిశీలించారు. వడ్డాది వద్ద ఉన్న డౌన్ కాజ్‌వే పూర్తిగా నీట మునిగిపోగా, విజయరామరాజుపేట వద్ద టెంపరరీ కాజ్‌వే వరద ప్రవాహానికి కొట్టుకుపోయిన పరిస్థితిని సమీక్షించారు. వడ్డాది పైవంతెన పాతది కావడంతో ప్రమాదాలను నివారించేందుకు వైద్య అత్యవసరాలు, నిత్యావసరాలు (రేషన్/మెడిసిన్) వంటి ఎమర్జెన్సీ వాహనాలను మాత్రమే అనుమతించాలని, సాధారణ వాహన రాకపోకలను నియంత్రించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ మాట్లాడుతూ: "జలాశయాల నుంచి దిగువకు నీటిని విడుదల చేసే ముందే లోతట్టు ప్రాంత గ్రామాల ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలి." "దిగువ ప్రాంత పోలీస్ స్టేషన్ల ఎస్హెచ్ఓలను వ్యక్తిగతంగా అప్రమత్తం చేసి, నిరంతరం అప్రమత్తంగా ఉంచాలి ."""వరద ఉధృతి తగ్గేవరకు ప్రజలు, రైతులు వాగులు, వంకలు, నదులు దాటకూడదు. చేపల వేట వంటి ప్రమాదకర పనులకు ఎవరూ వెళ్లరాదు". "వంతెనలు, కాజ్‌వేలపై నీరు ప్రవహిస్తున్నప్పుడు ద్విచక్ర వాహనాలు గానీ, ఇతర వాహనాలతో గానీ రోడ్లు దాటే ప్రయత్నం చేయవద్దు". "ప్రజల అత్యవసర సహాయం, రక్షణ చర్యల నిమిత్తం బుచ్చయ్యపేట తదితర ప్రాంతాలకు అదనపు పోలీసు బలగాలతో పాటు ఎస్డీఆర్ఎఫ్ (SDRF), ఎన్డీఆర్ఎఫ్ (NDRF) బృందాల సేవలను సిద్ధంగా ఉంచడం జరిగింది". ఈ తనిఖీలలో జిల్లా ఎస్పీతో పాటు అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ పి.వి.వి.నరసింహారావు, ఎస్.బి సిఐ బాల సూర్యారావు, అనకాపల్లి రూరల్ సిఐ అశోక్ కుమార్, బుచ్చయ్య పేట సిఐ కోటేశ్వరరావు, ఎస్సైలు మనోజ్ కుమార్, రవికుమార్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫిషింగ్ హార్బర్ లో పర్యటించిన ఎంపీ భరత్ ,ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త): తుఫాన్ కారణంగా ఫిషింగ్ హార్బర్‌లో తీవ్ర నష్టం వాటిల్లిన నేపథ్యంలో ఎంపీ శ్రీ భరత్ , దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఫిషింగ్ హార్బర్‌లో పర్యటించి, నష్ట పోయిన ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తీర ప్రాంతంలో మత్స్యకారులతో స్వయం గా మాట్లాడి, తుఫాన్ కారణంగా జరిగిన నష్ట వివరాలను అడిగి తెలుసుకున్నారు. తుఫాన్ ప్రభావంతో ఐదు బోట్లు సముద్రంలో మునిగిపోగా, మరో బోటు పూర్తిగా దెబ్బతిన్నట్లు మత్స్యకారులు ఎంపీ, ఎమ్మెల్యేలకు వివరించారు. మత్స్యకారులు ఎదుర్కొం టున్న ఇబ్బందులను తెలుసు కున్న ఎంపీ, ఎమ్మెల్యేలు జరిగిన నష్టంపై సంబంధిత మత్స్యశాఖ అధికారులతో మాట్లాడారు. నష్టపోయిన మత్స్యకారులకు ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా.. కష్టకాలంలో తమకు అండగా నిలిచేందుకు ఫిషింగ్ హార్బర్‌కు వచ్చి, తమ సమస్యలను స్వయంగా తెలుసుకున్న ఎంపీ శ్రీ భరత్ , ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్‌కి మత్స్యకారులు కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో తమ సమస్యలను పట్టించుకుని, ధైర్యం చెప్పేందుకు వచ్చిన ప్రజాప్రతినిధులకు మత్స్యకారులు ధన్యవాదాలు తెలియజేశారు.



ఉప్పాడ తీరంలో తుఫాను ప్రభావాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, జిల్లా ఎస్.పి



కాకినాడ , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త) : అర్నాబ్ తుఫాను ప్రభావం తో జిల్లా లో మంగళవారం నుంచి కురుస్తున్న ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ఉప్పాడ తీర ప్రాంతం పరిస్థితి ని జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్.,జిల్లా ఎస్.పి. బిందు మాధవ్ సాయంత్రం పరిశీలించారు. . ఈ సందర్భంగా ఉప్పాడ బీచ్ రోడ్డును, సముద్రపు అలల ఉధృతి ని క్షేత్రస్థాయి లో పరిశీలించారు. ఈ సందర్భం గా తీర ప్రాంతంలో నివాసం ఉంటున్న స్థానిక ప్రజలు తాము తుపాను వచ్చిన ప్రతి సారి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని,మా కుటుంబాలు చాలా సంవత్సరాలు ఈ ప్రాంతం లో నివాసం ఉంటున్నామని మా కుటుం బీకులు మత్స్య కారులు గా జీవనం సాగించారని..మాకు శాశ్వత పరిష్కారం చూపుతూ వేరే ప్రాంతంలో ఇంటి స్థలాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ దృష్టి కి తీసుకొని రాగా... ఈ అంశం ను పరిశీలిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.. ప్రజ లు అప్రమత్తం గా ఉండాలని, బీచ్ రోడ్డు వైపు ఎవ్వరూ వెళ్లరాదని, సముద్రం లో అలల ఉధృతి ఎక్కువ గా కలదని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. తుఫాను ప్రభావం తగ్గే వరకుప్రజలు అప్రమత్తంగా ఉండాలని,జిల్లా యంత్రాంగం సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. జిల్లా కలెక్టర్ వెంట కాకినాడ డివిజన్ ఆర్డిఓ మల్లిబాబు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

తుఫాను బాధిత ప్రాంతాలను సందర్శించిన సిపిఎం బృందం



కాకినాడ , అక్టోబర్ 28 (గ్రేటర్ టుడే) : అర్నబ్ తుఫాను తాకడికి గురైన కాకినాడ మహాలక్ష్మి నగర్, ముత్తానగర్, తూరంగి అల్లూరి సీతారామరాజు కాలనీ, పగడాలపేట ప్రాంతాలను సిపిఎం కార్యదర్శి కరణం ప్రసాద్, చింతపల్లి అజయ్ కుమార్లు పర్యటించారు. తుఫాను తాకిడికి తోడు రూరల్ గుండా కాకినాడ కార్పొరేషన్ నిర్మించిన భారీ డ్రైన్ కు చివరిలో నీరు బయటకు పోయే మార్గం లేకపోవడం వలన అల్లూరి సీతారామరాజు కాలనీ, డ్రైవర్స్ కాలనీ, మహాలక్ష్మి నగర్ ప్రాంతాలు తీవ్ర ముంపుకు గురయ్యాయన్నారు. ఈ డ్రైన్ కు చివరి ప్రాంతంలో " లిఫ్ట్ ద్వారా " కాలువ నీటిని సముద్రానికి పంపే శాశ్వత ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ఆయన సూచించారు. పగడాల పేటలో నిర్మించిన బహుళ సామాజిక పునరావాస కేంద్రం గాని, అల్లూరి సీతారామరాజు కాలనీలో ఉన్న తుఫాను షెల్టర్లు గాని బాధితులకు పునరావాసానికి ఉపయోగించడం లేదని, 4,5 సచివాలయాలకు ఈ తుఫాను షెల్టర్ నే ఉపయోగించడం సరైంది కాదని కలెక్టర్ వీటిని సరిచేయాలని ఆయన డిమాండ్ చేశారు.

అల్లూరి సీతారామరాజు కాలనీ తదితర ప్రాంతాల్లో విరిగిపోయిన కరెంటు స్తంభాలను యుద్ధ ప్రాతిపదికన పునర్నిర్మించాలని, అల్లూరి సీతారామరాజు కాలనీ డోర్ నెంబర్ 12 - 457, 12-550 లవద్ద ఉన్న కరెంటు స్తంభాలు పడిపోవడానికి సిద్ధంగా ఉన్నాయని, వాటి స్థానంలో కొత్త స్థంభాలను వెంటనే ఏర్పాటు చేయాలని చింతపల్లి అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో బాధితులతో మాట్లాడి పునరావాస కేంద్రాలను కూడా వారు సందర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు వీరబాబు, చంద్రశేఖర్, సిహెచ్ విజయ, శ్రీ రమణి , వేపాడ శ్రీను తదితరులు కూడా పాల్గొన్నారు.

తుఫాను ప్రభావిత ప్రాంతాలు, పునరావస కేంద్రాల్లో పర్యటించిన వనమాడి కొండబాబు



కాకినాడ , అక్టోబర్ 28 (గ్రేటర్ టుడే) : అర్నబ్ తుఫాను ప్రభావంతో కాకినాడ నగరంలో ఈదురు గాలులు, భారీ వర్షాలు నేపథ్యంలో కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు తుఫాను ప్రభావిత ప్రాం తాలు, పునరావస కేంద్రాల్లో సందర్శి ంచి క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించారు. కుంభాభిషేకం రేవు, ఏటిమొగ, ఎన్టీఆర్ నగర్, దుమ్ముల పేట, పరలోవ పేట, న్యూ పోర్ట్, బర్మా సాల్, మహాలక్ష్మి నగర్, ప్రాం తాల్లో సుడిగాలి పర్యటన చేశారు. కాకినాడ నగరంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను సందర్శించి అక్కడ ఆశ్రయం పొందుతున్న తుఫాను బాధితులతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, వారికి అందుతున్న సదుపాయాలు, ఎదురవుతున్న ఇబ్బందులపై వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఆర్నాబ్ తుఫాన్ ప్రభావంతో కాకినాడ నగరంలో తీవ్ర నష్టం ఏర్పడిందని, లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తు చర్యలో భాగంగా 17 పునరావస కేంద్రం ఏర్పాటు చేసి స్థానిక ప్రజలను తరలించడం జరిగిందని, తుఫాన్ ప్రభావిత ప్రాంతాలు, పునరావస కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ భోజనం ఏర్పాట్లు వైద్య సదుపాయాలు కల్పించడం జరిగిందని, ఆర్నబ్ తుపాన్ ప్రభావంతో మత్యకారులకు తీవ్ర నష్టం ఏర్పడిందని, న్యూ పోర్ట్, బర్మా సాల్ ప్రాశీతంలో బార్జీలు జెట్టిలపై ఎక్కడం జరిగిందిని, తుఫాన్ వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత ప్రాంతాల్లో అవసరమైన చర్యలు చేపట్టాల్సిన అంశాలపై నిరంతరంపై దృష్టి సారించడం జరిగిందిని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో పోర్ట్ ఆఫీసర్ ధర్మశాస్త, రాజు వెంకటరావు, కాకినాడ నగరపాలక సంస్థ అధికారులు, రెవెన్యూ ఉ పోర్ట్ అధికారులు, తుమ్మల రమేష్, అంగాడి దుర్గారావు, ఏరిపిల్లి రాము, అరదాడి శివ, మాదే అంద్రియ్యా, పినపోతు రాము, పినపోతు జీవరత్నం, మోసా పేతురు, చోడిపిల్లి సతీష్, చంద్రరావు, బుజ్జి, తదితరులు పాల్గున్నారు.

కపిలేశ్వరపురం మండలంలో వరద పరిస్థితులపై సమీక్ష



కపిలేశ్వరపురం , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త) : అర్నబ్ తుఫాను ప్రభావంతో ఏర్పడిన వర్షాలు, వరద పరిస్థితుల నేపథ్యంలో తూర్పు గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్, రాజమహేంద్ర వరం సబ్ కలెక్టర్ శుభం నోక్వాల్ బుధవారం కపిలేశ్వరపురం మండ లంలో పర్యటించి పరిస్థి తులను సమీక్షిం చారు. మధ్యా హ్నం కపిలేశ్వరపురం మండలంలో విధులు నిర్వహిస్తున్న జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్) బృందంతో జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్ లు తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. మండలం లో వరద పరిస్థి తులు, ముంపు ప్రభావిత ప్రాంతా ల్లో చేపడుతున్న సహాయక చర్యలు, ప్రజల భద్రతకు తీసుకుంటున్న ముందస్తు చర్యలపై బృందాన్ని అడిగి తెలుసుకున్నారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే తక్షణమే స్పందించేలా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అగ్నిమాపక అధికారి మార్టిన్ లూథర్ కింగ్ కూడా పాల్గొన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అవసరమైన సహాయక చర్యలను సమన్వయంతో చేపట్టడం, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం, అత్యవసర సేవలను అందుబాటులో ఉంచడం వంటి అంశాలపై చర్చించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్, సబ్ కలెక్టర్ శుభం నోక్వాల్ క్షేత్రస్థాయిలో పర్యటించి ముంపు ప్రాంతాలను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లోని ప్రజలను నేరుగా కలిసి వరద పరిస్థితులు, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తుఫాను, వరదల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు సూచించే జాగ్రత్తలను పాటించాలని, అత్యవసర పరిస్థితుల్లో సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. విపత్తు పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకు సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.

మడ అడవులు వలనే ప్రజలకు ప్రాణ నష్టం జరగలేదు



తాళ్లరేవు , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త) : తాళ్ళరేవు మండలం కోరింగి మడ ఫారెస్ట్ ఆఫీసర్ ఎన్. ఎన్. ఆర్. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తెలియపరిచిన సమా చారం ప్రకారం నిన్న ఆర్నబ్ తుఫాన్ తీవ్రత ఎక్కువై సుమారుగా 12 అడుగుల ఎత్తులో ఉప్పెన వచ్చి టూరిజం మొత్తం నాశనం చేసింది. సి బి ఈ టి చైర్మన్ కె. లక్ష్మణరావు, ఎఫ్ ఎస్ ఓ లు, ఎఫ్ బి ఓ లు కలసి టూరిజం అంతా చూడ గా టికెట్ కౌంటర్ లోఉన్న కంప్యూటర్, మరియు రికార్డ్, ఆఫీస్ లోఉన్న కంప్యూటర్ మరియు 6, 7 సంవత్సరాల రికార్డు, బోటింగ్ వద్దగల కంప్యూటర్, ప్రింటర్స్ మరియు రికార్డు మొత్తం తడిసి పాడైపోయాయి. చెక్కల వంతెనలు కూలిపోయాయి.ఎక్వెరియం డాక్యూమెంటరీ థియేటర్ మరియు ప్లోటింగ్ జట్టీ లు పాడైపోయాయి. తాబేలు బొమ్మకు నష్టం జరిగింది,. ఇక్కడ పెట్టుకొన్న ఫుడ్స్ కోర్టుల షాపులవారికి కూడా చాలా నష్టం జరిగింది. ఇక్కడ టూరిజం లో జరిగిన నష్టం సుమారు 50 నుండి 60 లక్షలు ఉంటుందని అనుకొంటున్నాము. సదరు విషయాన్ని శ్రీ జిల్లా అధికారి వారికి తెలియజేసి నష్టాన్ని అంచనా వేస్తాము. ఈ మడ అడువుల వలనే ఇక్కడ ప్రజకు ఏవిధమైన ప్రాణ నష్టం జరగలేదని చెప్పారు.

తుఫాన్ ప్రభావితులకు అండగా నగరపాలక సంస్థ



కాకినాడ , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త) : ఆర్నాబ్ తుఫాన్ ప్రభావంతో ఏటిమొగలోని లోతట్టు ప్రాంతాలు జలమయమై, ఇళ్లలోకి నీరు చేరిన నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలను నగరపాలక సంస్థ ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ ఏటిమొగ ప్రాంతంలో పర్యటించి, నీట మునిగిన ఇళ్లను పరిశీలించారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో కలిసి మోకాళ్ల లోతు నీటిలోకి వెళ్లి, బాధిత ప్రజలను నేరుగా కలిసి సురక్షిత ప్రాంతాలకు తరలిరావాలని సూచించారు. తుఫాన్ ప్రభావంతో నీట మునిగిన ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా అధికారుల సూచనలు పాటించాలని కమిషనర్ కోరారు. ప్రాణ రక్షణే ప్రధాన లక్ష్యంగా భావించి, అవసరమైన వారు వెంటనే సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. ఏటిమొగ ప్రాంత ప్రజల కోసం ఏఎస్టీ డిగ్రీ కళాశాల, ఎంఎస్ఎన్ ఛారిటీస్ కళాశాలల్లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను గుర్తించి, వారందరినీ సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించే చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. పునరావాస కేంద్రాల్లో ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తుఫాన్ పరిస్థితులు పూర్తిగా సాధారణ స్థితికి వచ్చే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని కమిషనర్ స్పష్టం చేశారు.

ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక అధికారులు వాహనాల తనిఖీ

వేటమామిడి సెంటర్‌లో 16 వాహనాలను పరిశీలించిన ఎస్ఎస్టీ బృందం



అడ్డతీగల , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త) : స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అక్రమ నగదు, ఇతర అనుమానాస్పద వస్తువుల తరలింపును, అరికట్టేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక అధికారులను నియమించింది. ఇందులో భాగంగా అడ్డతీగల మండలం వేటమామిడి సెంటర్‌లో ఎస్.ఎస్.టీ (స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్) బృందం వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టింది. ఎన్నికల నియమావళి అమలులో భాగంగా రహదారిపై ప్రయాణిస్తున్న వాహనాలను ఆపి తనిఖీలు నిర్వహించారు. బుధవారం మొత్తం 16 వాహనాలను పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో అడ్డతీగల ఎంఈఓ పి. శ్రీనివాసరావు, ఏఎస్ఐ టి. రమణ దొర పాల్గొన్నారు.ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు తనిఖీలు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

కర్రి అమ్మిరెడ్డి తొలి జీతం లక్ష రూపాయలతో స్వామి వారికి పల్లకి



అనపర్తి, అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త) : తొలి జీతం లక్ష రూపాయలతో పుట్టకొండ లక్ష్మీనరసింహ స్వామి వారికి పల్లకి తయారు చేయించి స్వామికి సమర్పించి కర్రి అమ్మిరెడ్డి తన భక్తిని చాటుకున్నారు. అనపర్తికి గ్రామస్తుడు అమ్మిరెడ్డి టీవీఎస్ షోరూం అధినేత కర్రి వెంకటరెడ్డి, అనురాధ దంపతుల తనయుడు అమ్మిరెడ్డి బెంగళూరు ఐ బీ ఎం సంస్థ ఏ ఐ సాఫ్ట్ వేర్ డెవల ప్మెంట్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తూ అందుకున్న తొలి జీతం లక్ష రూపాయలతో పల్లకి తయారు చేయించి,ఆలయ కమిటీకి అందజేశారు.స్వామి వారిపై భక్తితో అమ్మిరెడ్డి స్వామివారికి సమర్పించి స్ఫూర్తిగా నిలిచారని ఈవో వడ్డాది సూర్యనారాయణ, అనువంశిక ధర్మకర్త అనంత ఆచార్యులు ప్రశంసించారు.దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి సహకరించి సనాతన ధర్మాన్ని కాపాడాలని కోరారు. పల్లకి దాత అమ్మిరెడ్డిని సత్తి వెంకట కృష్ణారెడ్డి,సత్తి పుల్లారెడ్డి,తేతలి బావిరెడ్డి,తేతలి విశ్వనాథరెడ్డి,నత్తి అయ్యప్పరెడ్డి అభినందించారు.

అర్నాబ్ తుఫాన్ కి అతలాకుతలమైన అనపర్తి



అనపర్తి, అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త) : తూర్పు గోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం ఆర్నాబ్ తుఫాన్ తాకిడి కి అతలాకుతలంగా మారింది. ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తూనే ఉంది. ఈదురు గాలులకు అనపర్తి నియోజకవర్గంలోని విద్యుత్ స్తంభాలు, చెట్లు (భారీ వృక్షాలు) రోడ్లపై పడిపోవడంతో నిన్న సాయంత్రం నుండి విద్యుత్ సరఫరా నిలిపివేశారు. అనపర్తి నియోజకవర్గంలో సుమారు 25వేల ఎకరాలలో వరి పంట వేయగా 85 శాతం పైగా వరి పంట నేలకు ఒరిగినట్లు అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. నిన్న రాత్రి నుండి ఫైర్ సిబ్బంది ,విద్యుత్ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన కూలిన చెట్లను, విద్యుత్ స్తంభాలను నిరాటకంగా సరి చేస్తున్నారు. ఈరోజు ఆర్నాబ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతంలో అనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పర్యటించి, సహాయ కార్యక్రమాలను పరిశీలించి వివిధ సూచనలు చేశారు. లక్ష్మీ నరసాపురం బాలుర హాస్టల్ ను సందర్శించిన ఎమ్మెల్యే మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

తక్షణ చర్య కింద వెయ్యి మంచినీటి బాట్లను తెప్పించి విద్యార్థులకు అందజేశారు. అనంతరం పునరావాస కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడుతూ... ఆర్నాబ్ తుఫాన్ ప్రభావంతో అనపర్తి నియోజకవర్గం రైతాంగం భారీగా నష్టం వాటిల్లిందని అనపర్తి మండలంలో తొమ్మిది వేల ఎకరాలు వరి సాగు చేయగా చేతికి వచ్చే సమయానికి తుఫాన్ రావడంతో 85 శాతం వరి నేలకొరిగిందని తెలిపారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరఫునుంచి అన్ని రకాల సహాయం అందిస్తామని రామకృష్ణారెడ్డి అన్నారు.

అన్నదాతలను అన్ని విధాలా ఆదుకుంటాం : ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



ఆలమూరు , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త) : పంట చేతికొచ్చే వేళ ప్రకృతి ప్రకోపించడంతో అన్నదాతలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అర్నబ్ తుఫాన్ ప్రభావంతో నేలవాలిన వరి పంటలను పరిశీలించేందుకు కొత్తపేట నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యానందరావు స్వయంగా పొలాల్లోకి వెళ్లి రైతులను పరామర్శించారు .తుఫాన్ ప్రభావం కొనసాగుతున్నప్పటికీ, ఈదురుగాలులను లెక్కచేయకుండా ఆయన బుధవారం మధ్యాహ్నం ఆలమూరు మండలం పెనికేరు గ్రామానికి చేరుకున్నారు. స్థానిక కూటమి నాయకులు, రైతులతో కలిసి దెబ్బతిన్న వరి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాత్రి తుఫాన్ సృష్టించిన బీభత్సానికి పెనికేరు పరిసర ప్రాంతాల్లో వరి పంటలు పూర్తిగా నేలవాలాయి. మరో వారం, పది రోజుల్లో కోతలు ప్రారంభిం చాల్సిన తరుణంలో పంట దెబ్బతినడం రైతన్నలకు కోలుకోలేని దెబ్బని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. నెలల తరబడి రేయింబవళ్లు కష్టపడి సాగుచేసిన పంట చేతికందే దశలో ఇలా ప్రకృతి విపత్తు కారణంగా నాశనం కావడం అత్యంత బాధాకరమన్నారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రతి రైతుకూ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు భరోసా కల్పించారు. రైతులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం తరపున కృతనిశ్చయంతో ఉన్నామని తెలిపారు. రైతుల ఆందోళనను పూర్తిగా అర్థం చేసుకున్నామని, కష్టకాలంలో వారికి తోడుగా నిలుస్తామని భరోసానిచ్చారు. తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటల వివరాలను వ్యవసాయ అధికారులతో క్షేత్రస్థాయిలో పూర్తిగా అంచనా వేయిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం నుంచి పంట నష్టపోయిన ప్రతి అర్హులైన రైతుకు తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, కౌలు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

30 - 10 - 2026
అక్టోబర్
శుక్రవారం

గ్లోబల్ వార్త
తెలుగు దినపత్రిక

సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే

ఒకటి తరువాయి

దీనివల్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించి ప్రాణ నష్టాన్ని గణనీయంగా తగ్గిం చగ లిగాం" అని ఆయన వివరించారు. కొంతమంది తుపాను హెచ్చరికలను ఎగతాళి చేశారని, కానీ తీవ్రత పెరిగాక వాస్తవం గ్రహించారని అన్నారు. 30 ఏళ్ల కిందటి జ్ఞాపకాలు కళ్లముందు.. ఈ సందర్భంగా 30 ఏళ్ల క్రితం 1996లో వచ్చిన తుఫాను నాటి భయానక పరిస్థితులను చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. "ఆ రోజు నా కళ్ల ముందు ఆ దృశ్యాలు ఇంకా కదలాడుతున్నాయి. అప్పుడు ప్రైవేట్ ఫ్లైట్స్ లేవు, డిఫెన్స్ విమానంలో వచ్చాను. ఆర్మీ హెలికాప్టర్ సిబ్బంది ప్రాణాపాయం ఉంటుందని నన్ను తీసుకెళ్లలేమని చెప్పినా, నేను బలవంతం చేసి వెళ్లాను. రోడ్డు మీద దిగి మత్స్యకార గ్రామాలను చూస్తే భయంకరమైన దృశ్యాలు కనిపించాయి. ముమ్మిడివరం, అమలాపురంలో దిగి ప్రజలకు ధైర్యం చెప్పి, రాజమండ్రి ఆర్డీవో ఆఫీసునే సెక్రటేరియట్‌గా మార్చి, ప్రతి మండలానికి ఒక సెక్రటరీని నియమించి వారం రోజుల్లో సాధారణ పరిస్థితులు తీసుకొచ్చాం. ఆనాటి పరిస్థితులతో పోలిస్తే, ఈరోజు టెక్నాలజీ సాయంతో వేగంగా స్పందించగలుగుతున్నాం" అని ఆయన తెలిపారు. వెయ్యి మందిని పంపమని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరాను తుపాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 15,000 విద్యుత్ స్తంభాలు దెబ్బతింటాయని అంచనా వేయగా, ఒక్క కోనసీమలోనే 8,000 స్తంభాలు నేలకూలాయని చంద్రబాబు తెలిపారు. "తుపాను తీరం దాటిన వెంటనే చెట్లను తొలగించే పనులు ప్రారంభించాం. ఈరోజు మారుమూల గ్రామాలకు కూడా రోడ్లు క్లియర్ చేశాం. విద్యుత్ పునరుద్ధరణే ఇప్పుడు మా ముందున్న ప్రధాన సవాలు. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి 1000 మంది సిబ్బందిని పంపమని కోరాను. అవసరమైతే తమిళనాడు, కర్ణాటక నుంచి కూడా అదనపు సిబ్బందిని తెప్పిస్తాం. ఎల్లుండిలోగా ప్రతి ఇంటికి 100% విద్యుత్ ఇచ్చే బాధ్యత తీసుకుంటాం" అని ఆయన హామీ ఇచ్చారు. టెలికమ్యూనికేషన్ సిగ్నల్స్‌కు అంతరాయం కలగకుండా జనరేటర్లు, డీజిల్ సిద్ధం చేసుకోవాలని ఆపరేటర్లకు సూచించినా, కొందరు నిర్లక్ష్యం చేశారని, వారికి అవసరమైతే ప్రభుత్వమే డీజిల్ ఖర్చులు భరిస్తుందని చెప్పామని అన్నారు.

నష్టపరిహారంపై స్పష్టమైన హామీ

తుపాను వల్ల ప్రాథమికంగా రూ. 4,600 కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి వెల్లడించారు. "కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో మాట్లాడాను. ఆయన స్వయంగా ఫోన్ చేసి శుక్రవారం కేంద్ర బృందాన్ని పంపిస్తానని చెప్పారు. ప్రాథమిక నష్టాల నివేదికను కేంద్రానికి పంపాం. కేంద్ర బృందం పర్యటన తర్వాత పూర్తిస్థాయి నివేదిక అందించి సహాయం కోరతాం" అని తెలిపారు. బాధితులకు అందించే పరిహారంపై స్పష్టత ఇస్తూ, "కొబ్బరి, ఆయిల్ పామ్ చెట్టుకు రూ. 1,500 చొప్పున పరిహారం అందిస్తాం. పునరావాస కేంద్రాల నుంచి ఇళ్లకు వెళ్లే ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యం, ఇతర నిత్యావసరాలతో కూడిన ప్యాకేజీతో పాటు కొంత నగదు కూడా అందిస్తాం. వ్యవసాయ, ఉద్యాన పంటల నష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్టం జరగకుండా ఆదుకుంటాం. ఈసారి పంటలకు బీమా కూడా చేయించాం కాబట్టి దిగుబడి తగ్గినా పరిహారం అందుతుంది" అని భరోసా ఇచ్చారు. విలేకరులు అడిగిన ప్రశ్నలకు బదులిస్తూ, ఎన్నికలకు, సహాయక చర్యలకు సంబంధం లేదని, విపత్తు వచ్చినప్పుడు ప్రజలను ఆదుకోవడం తన బాధ్యత అని అన్నారు. గత 'మొంథా' తుపాను పరిహారంపై మాట్లాడుతూ, అర్హులైన ప్రతి రైతుకు నష్టపరిహారం అందిందని, ఈసారి కూడా పక్కాగా అంచనాలు వేసి త్వరలోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో తుఫానులను తట్టుకునేలా కోస్తా తీరంలోని కీలక ప్రాంతాల్లో అండర్‌గ్రౌండ్ విద్యుత్ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు చేసే ఆలోచన ఉందని చంద్రబాబు వెల్లడించారు.

రెబెల్స్ పై వెంటనే వేటు వేయండి: చంద్రబాబు ఆదేశం

పొత్తు ధర్మాన్ని ఎలాంటి పునరాలోచన లేకుండా పాటించాల్సిందేనని, ఎన్డీఏ కూటమికి వ్యతిరేకంగా పోటీ చేస్తున్న రెబల్ అభ్యర్థులను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈరోజు జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... తాను, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ కలిసి ఎంతో శ్రమించి సీట్ల సర్దుబాటు పూర్తి చేశామని తెలిపారు. ప్రజలు, కార్యకర్తలు, నేతలకు దీనిపై సానుకూల సందేశం పంపామని, కాబట్టి ఓటర్లు అభ్యర్థులను కాకుండా ఎన్డీఏ కూటమిని చూసి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. గత రెండున్నరేళ్లుగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి మద్దతు లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ చర్చలో జోక్యం చేసుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ముగ్గురు నేతలు కలిసికట్టుగా తీసుకున్న నిర్ణయంపై ప్రజలు, కార్యకర్తల నుంచి సానుకూల స్పందన వచ్చిందని అన్నారు. మంత్రులు కేవలం తమ నియోజకవర్గాలపైనే కాకుండా, వారికి ఇన్‌ఛార్జ్‌గా ఉన్న జిల్లాల బాధ్యతలను కూడా తీసుకోవాలని సీఎంఆదేశించారు. ఎన్డీఏ అభ్యర్థుల గెలుపు బాధ్యత మంత్రు లదేనని తేల్చిచెప్పారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల తర్వాత పంచాయతీ, సొసైటీ ఎన్నికలు వస్తాయని, వాటికి ఇప్పటినుంచే సిద్ధం కావాలని సూచించారు. ఈ ఎన్నికల్లో ఏవైనా వివాదాలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని, ఆ తర్వాత ఎవరినీ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

ఏపీలో అర్నబ్ తుఫాన్ ప్రభావం దారుణంగా ఉంది..

ఏపీలో అర్నబ్ తుఫాన్ ప్రభావం దారుణంగా ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. చెట్లు ఎక్కడా కూడా రోడ్డుకు అడ్డంగా లేకుండా వేగంగా కట్ చేసి క్లియర్ చేశామని తెలిపారు. జనరేటర్లు పెట్టాలని చెప్పినా కొందరు అధికారులు ఆ పని చేయలేదని.. దానివల్ల కొంత ఇబ్బంది వచ్చిందని అన్నారు. కోనసీమలో 8వేల విద్యుత్ స్తంభాలు పడిపోయాయని చెప్పారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో కరెంట్ సరఫరా పునరుద్ధరిస్తామని తెలిపారు. తెలంగాణ, తమిళనాడు నుంచి విద్యుత్ సిబ్బందిని పిలిపించి రెండు రోజుల్లో చివరి ప్రాంతం వరకు కరెంట్ అందిస్తామని చెప్పారు. తుఫాన్ సహాయక పర్యవేక్షణకు త్వరలో ఎస్ఓపీ విధ్వనాన్ని తెస్తామని అన్నారు. రాష్ట్రంలో తుఫాన్‌కు రూ.6500 కోట్ల నష్టం జరిగిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నుంచి తుఫాన్ నష్టం అంచనా బృందాలు వస్తాయని.. అవసరమైతే కోనసీమకు మళ్లీ తాను వస్తానని మాటిచ్చారు. పంటలకు భీమా చేయించడంతో నష్ట పరిహారం వస్తుందని చెప్పారు. తుఫాన్ క్రాస్ అయ్యే సమయంలో 35,000 మంది అధికారులతో టెలికాన్ఫరెన్స్‌లో తాను పాల్గొన్నానని తెలిపారు. తీర ప్రాంత మండలాల్లో విద్యుత్ కేబుల్స్ అండర్ గ్రౌండ్‌లో వేస్తే నష్టం తగ్గించవచ్చని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

రైతులతో సీఎం చంద్రబాబు ముఖాముఖి..

వేట్లపాలెంలో అర్నబ్ తుఫాన్ బాధిత రైతులతో సీఎం చంద్రబాబు ముఖాముఖి నిర్వహించారు. నీట మునిగిన పొలాలను ఆయన పరిశీలించారు. అధికారులు చేపడుతున్న సహాయక చర్యలు సంతృప్తికరంగా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. తుఫాన్‌పై తమ ప్రభుత్వం వెంటనే వేగంగా స్పందించిందని ముఖ్యమంత్రి అన్నారు. స్థానికంగా ఉన్న ఉద్యోగులు తమకు సూచనలను అందించారని స్థానికులు తెలిపారు. 15 రోజుల్లో కోతకు వచ్చే దశలో సాగు ఉండగా తుఫాన్ రావడంతో నష్టపోయామని.. దిగుబడి పడిపోతుందని సీఎం దృష్టికి స్థానిక రైతులు తీసుకువచ్చారు. పంటల బీమా చేయించారా..?, లేదా..? అని స్థానిక అధికారులను ముఖ్యమంత్రి అడిగారు. చేయించామని అధికారులు తెలిపారు. దెబ్బతిన్న కొబ్బరి చెట్లను పరిశీలించారు. మువ్వ మొత్తం రాలిపోయిందని దీని వల్ల నష్టం ఎక్కువగా ఉంటుందని కొబ్బరి రైతన్నలు ఆవేదన వ్యక్తం చేశారు. 1996లో హరికేన్ తుఫాన్ సమయంలో చంద్రబాబు ముమ్మిడివరంలో హెలీకాప్టర్‌తో రోడ్డు మీద ల్యాండైన విషయాన్ని స్థానిక రైతులు గుర్తు చేశారు. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు తమ ప్రాంత వాసులకు ముందుగా చంద్రబాబే గుర్తుకువస్తారని స్థానికులు వివరించారు. సీఎం చంద్రబాబు పర్యటనలో మంత్రి అచ్చెన్నాయుడు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కోనసీమ జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

సాధారణ స్థితి వచ్చేవరకు విశ్రమించొద్దు : సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

అర్నబ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక, పునరుద్ధరణ చర్యలను సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈరోజు ఉదయం జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో సాధారణ పరిస్థితులు నెలకొనేంత వరకు అధికార యంత్రాంగం విశ్రమించవద్దని ఆయన మరోసారి స్పష్టం చేశారు. తుపాను నష్టంపై ప్రాథమిక నివేదికను ఇవాళ అందిస్తామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "తుపాను సమయంలో అధికార యంత్రాంగం అద్భుతంగా పనిచేసింది. ప్రాణ, ఆస్తి నష్టాన్ని వీలైనంత వరకు తగ్గించగలిగాం. ఇప్పుడు పునరుద్ధరణ పనులపై దృష్టి సారించాలి. రేపటిలోగా తుపాను ప్రభావిత ప్రాంతాలన్నింటిలో విద్యుత్ సరఫరాను పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలి. ఎక్కడైనా రోడ్లపై చెట్లు, చెత్తాచెదారం ఉంటే తక్షణమే తొలగించాలి" అని ఆదేశించారు. నష్టపరిహారం చెల్లింపునకు సంబంధించి ఇప్పటికే జీవో జారీ చేశామని, పంట నష్టం మినహా మిగిలిన బాధితులందరికీ పరిహారం అందించే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. రాష్ట్రం ప్రస్తుతం రెండు రకాల విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటోందని ముఖ్యమంత్రి విశ్లేషించారు. "ఒకవైపు రాయలసీమలో ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొని పంటలు వేసుకోలేని దుస్థితి ఉంది. మరోవైపు, కోస్తా, ఉత్తరాంధ్ర జిల్లాల్లో అర్నబ్ తుపాను కారణంగా వేసిన పంటలు, ఉద్యాన తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ రెండింటినీ సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలను ఆదుకోవాలి" అని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా రైతులను ఆదుకోవడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చంద్రబాబు నొక్కి చెప్పారు. "నీట మునిగిన పంటలను ఏ మేరకు కాపాడగలమో చూడాలి. దీనిపై వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులతో కలిసి అధ్యయనం చేయాలి. పంట మట్టిపాలు కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఆలోచించాలి. పడిపోయిన కొబ్బరి చెట్లు సహా ఇతర ఉద్యాన పంటల మొక్కలను తిరిగి నాటే అవకాశాలు ఉన్నాయేమో పరిశీలించాలి" అని సూచించారు. వ్యవసాయ, ఉద్యాన రైతులకు వాటిల్లిన నష్టాన్ని భర్తీ చేసేందుకు వివిధ ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలని, పంట నష్టం అంచనాలను వేగంగా పూర్తి చేసేందు కు టెక్నాలజీని వినియోగించుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం చేస్తున్న పనులను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయడం ద్వారా వారి సహకారం పొందాలని ఆయన పేర్కొన్నారు.

బ్యాంకులదే బాధ్యత : సుప్రీం

ఒకటి తరువాయి

చెల్లించే విషయంలో బ్యాంకులను బాధ్యులుగా చేయాల్సిన అవసరం ఉందని సూచించింది. ఖాతాదారులు మోసపోకుండా చూడటంలో బ్యాంకులు రక్షణ కవచంలా పనిచేయాలని పేర్కొంది. సాధారణంగా ఒక వ్యక్తి బ్యాంకు ఖాతా నుంచి కొంత డబ్బు తీసుకోవడం సహజం. కానీ, ముఖ్యంగా వృద్ధులు లేదా పదవీ విరమణ చేసిన ఉద్యోగుల ఖాతాల నుంచి ఒక్కసారిగా భారీ మొత్తంలో డబ్బు బదిలీ అయితే బ్యాంకులు అప్రమత్తం కావాలి. అలాంటి లావాదేవీలను గుర్తించి, ఖాతాదారులను హెచ్చరించి, డబ్బు పోకుండా ఎందుకు చర్యలు తీసుకోలేకపోతున్నాయని సుప్రీంకోర్టు ప్రశ్నించింది.భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ అంశంపై ఆందోళన వ్యక్తం చేసినట్లు 'బార్ అండ్ బెంచ్' నివేదించింది. డిజిటల్ అరెస్టు మోసాల్లో సైబర్ నేరగాళ్లు పోలీసులమని, దర్యాప్తు సంస్థల అధికారులమని చెప్పుకుంటారు. బాధితులు ఏదో నేరం చేశారని ఆరోపిస్తూ, అరెస్టు చేస్తామని బెదిరిస్తారు. భయపడిన బాధితులు తమను తాము రక్షించుకోవాలనే ఆందోళనతో నేరగాళ్లు చెప్పినట్లు బ్యాంకు ఖాతాల నుంచి డబ్బులు బదిలీ చేస్తారు. నిజానికి, ఫోన్ లేదా వీడియో కాల్‌లో అరెస్టు చేస్తామని బెదిరించి డబ్బులు అడగడం మోసానికి సంకేతం కావచ్చు. ఇలాంటి సమయంలో ప్రజలు భయపడి డబ్బులు పంపకుండా, సంబంధిత అధికారిక మార్గాల ద్వారా విషయాన్ని నిర్ధారించుకోవాలి. అనుమానాస్పదంగా పెద్ద మొత్తంలో డబ్బు బదిలీ అవుతున్నప్పుడు బ్యాంకులు కూడా వెంటనే స్పందించి ఖాతాదారులను అప్రమత్తం చేయాలని కోర్టు వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. సుప్రీంకోర్టు ఈ అంశంపై స్వయంగా విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి స్పందిస్తూ.. అనుమానాస్పద లావాదేవీలను గుర్తించే సామర్థ్యాన్ని బ్యాంకులు మెరుగుపరుచుకుంటున్నాయని తెలిపారు. ఇలాంటి మోసాలను అడ్డుకునేందుకు పలు చర్యలు కూడా తీసుకుంటున్నట్లు వివరించారు. అయినప్పటికీ ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నా డిజిటల్ అరెస్టు మోసాలు కొనసాగుతుండటంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మోసాలను అరికట్టేందుకు రాష్ట్ర పోలీసు బలగాల నుంచి నివేదికలు, సూచనలు అందించాలని కోరింది.

సైబర్ మోసాల్లో బాధితులకు బ్యాంకులే పరిహారం చెల్లించాలి: సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

డిజిటల్ సైబర్ మోసాల బాధితులకు ఊరట కల్పించే దిశగా సుప్రీంకోర్టు కీలక చర్యలకు ఉపక్రమించింది. డిజిటల్ మోసాల్లో బాధితులు కోల్పోయిన నగదుకు బ్యాంకులే బాధ్యత వహించేలా నిబంధనలు తీసుకురావాలని తేల్చి చెప్పింది. ఇలాంటి మోసాల్లో నష్టపోయిన వారికి బ్యాంకుల ద్వారానే పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. డిజిటల్ లావాదేవీల పేరుతో జరుగుతున్న మోసాలను అరికట్టడంలో బ్యాంకుల పాత్ర అత్యంత కీలకమని విచారణ సందర్భంగా ఉన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఖాతాల్లో జరిగే అసాధారణ లావాదేవీలను గుర్తించి, వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లను అప్రమత్తం చేయడం బ్యాంకుల ప్రాథమిక బాధ్యతని ధర్మాసనం పేర్కొంది. అనుమానాస్పద లావాదేవీల కారణంగా ఖాతాదారులు తమ సొమ్మును కోల్పోకుండా రక్షణ చర్యలు చేపట్టాలని సూచించింది. ఈ ఏడాది డిజిటల్ నేరాలు 50 శాతం తగ్గినప్పటికీ, బాధితులు రూ.800 కోట్లు కోల్పోవడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. 'డిజిటల్ అరెస్ట్' పేరుతో అమాయకులను భయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్న సైబర్ నేరాలపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ చేపట్టింది. ఈ కేసులో జోక్యం చేసుకునేందుకు వాట్సాప్ సంస్థకూ అనుమతి ఇచ్చింది. ఈ సందర్భంగా ఇప్పటివరకు 9,400 అనుమానాస్పద ఖాతాలను నిషేధించినట్లు ఉన్నత న్యాయస్థానానికి వాట్సాప్ వెల్లడించింది. మరోవైపు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) డిసెంబర్ 31 నుంచి తీసుకురానున్న కేవైసీ (ఖీజ) సవరణ మార్గదర్శకాలనూ పరిశీలించాలని సుప్రీంకోర్టు నిర్ణయించింది. ఈ మేరకు మార్గదర్శకాలు వర్తించే బ్యాంకుల జాబితాను సమర్పించాలని ఆర్‌బీఐని ఆదేశించింది. నూతన మార్గదర్శకాలు అమలు కానుండటంతో డిజిటల్ అరెస్ట్ మోసాల నియంత్రణలో వాటి ప్రాధాన్యంపై సుప్రీంకోర్టు దృష్టి సారించింది.

దేశాన్ని విభజించాలని చూస్తున్నారు

ఒకటి తరువాయి

బలోపేత మవుతుందని హితవు పలికారు. దేశ ప్రజలందరూ వికసిత్ భారత్ కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఢిల్లీలో 'భారత్ కీ సోచ్' మంత్రం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వికసిత్ భారత్ కోసం పౌరుల విధులపై చర్చా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకయ్య నాయుడు కీలక ప్రసంగం చేశారు. మాజీ ఉప రాష్ట్రపతి మాట్లాడుతూ.. వికసిత్ భారత్ కోసం ప్రజలంతా పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. 'సర్వేజనా సుఖినోభవంతు', 'వసుధైవ కుటుంబం' అనే నినాదాలతో భారత్ ముందుకు సాగుతోందన్నారు. సమాజంలో ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములవుతూ దేశభక్తితో మెలగాలని పిలుపునిచ్చారు. దేశంలో నెలకొన్న పరిస్థితులపై ప్రజలు ఆలోచించాలని, అన్ని అంశాలను పరిశీలించిన తర్వాతే ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఓటు ద్వారా ప్రజలు మార్పును సాధించవచ్చని చెప్పుకొచ్చారు. సమాజంలో శాంతియుత వాతావరణం ఎంతో ముఖ్యమని, అనవసర ఆందోళనల వల్ల నష్టం జరుగుతుందని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. కుటుంబం నుంచి ప్రపంచం వరకు శాంతి ఎంతో అవసరమని చెప్పారు. పిల్లలు మొబైల్ ఫోన్లకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు. కృత్రిమ మేధ (ఏఐ) కారణంగా ప్రజల ఆలోచనా శక్తి, సృజనాత్మకత తగ్గకూడదనీ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ దేశానికి మేలు చేయాలనే ఉద్దేశంతో వికసిత్ భారత్ కోసం కృషి చేయాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కోరారు.

బంగాళాఖాతంలో కొత్త అల్పపీడనం

ఒకటి తరువాయి

వైపు కదిలే అవకాశం ఉండటంతో తీర ప్రాంత ప్రజలు, రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించిన తాజా సమాచారం ప్రకారం, దక్షిణ అండమాన్ సముద్రం పరిసర ప్రాంతాల్లో ఒక అల్పపీడనం ఏర్పడింది. ఇది రానున్న 24 గంటల్లో పశ్చిమ-వాయవ్య దిశగా పయనిస్తూ తీవ్ర అల్పపీడనంగా బలపడనుంది. ఆ తర్వాత మరో 24 గంటల్లో ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండంగా కేంద్రీకృతమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ వాతావరణ వ్యవస్థ మరింత బలపడి ఆంధ్రప్రదేశ్ తీరం వైపు పయనించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో నవంబర్ 2, 3 తేదీల్లో ఉత్తర, దక్షిణ కోస్తాంధ్ర జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇప్పటికే 'అర్నబ్' తుపాను కారణంగా పంట నష్టం, ఆస్తి నష్టంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న కోస్తా జిల్లాల ప్రజలను ఈ కొత్త హెచ్చరిక మరింత ఆందోళనకు గురిచేస్తోంది. రానున్న రోజుల్లో దీని తీవ్రత, కదలికలపై మరింత స్పష్టత వస్తుందని అధికారులు పేర్కొన్నారు.

తుపాను బాధితులకు అండగా నిలవండి : జగన్

ఒకటి తరువాయి

పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు జోక్యం చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి తన లేఖలో కోరారు. పింఛన్ల పంపిణీని అధికార పార్టీ తమ ఎన్నికల ప్రచారానికి వాడుకునే అవకాశం ఉందని, దీనిని అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు."పింఛన్ల పంపిణీ కార్యక్రమం పూర్తిగా ప్రభుత్వ ఉద్యోగుల ద్వారానే జరిగేలా ఆదేశాలు ఇవ్వాలి. లబ్ధిదారులను అధికార పార్టీకి అనుకూలంగా మార్చుకునే ప్రయత్నాలను నిరోధించాలి. దీనిపై జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులు, ఎన్నికల అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేయాలి" అని లేఖలో పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు ఎవరైనా పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పింఛన్ల పంపిణీ ప్రారంభం కాకముందే ఎన్నికల సంఘం జోక్యం చేసుకోవాలని అప్పిరెడ్డి కోరారు.

ఆర్నబ్ తుఫాన్ వేళ నిద్రాహారాలు మాని పనిచేశారు : మంత్రి లోకేశ్

అమరావతి , అక్టోబర్ 29 (గ్లోబల్ వార్త) : ఏపీలో ఆర్నబ్ తుఫాన్ పెను బీభత్సం సృష్టించింది. తుఫాన్ తీరం దాటే సమయంలో పెనుగాలులు వీచడంతో ఎక్కడికక్కడ భారీ చెట్లు నేలకొరిగాయి. తుఫాన్ ప్రభావంతో అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురవడంతో జనజీవనం స్తంభించింది. అయితే తుఫాన్ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రభుత్వ యంత్రాంగం పూర్తి అప్రమత్తమై వేగంగా సహాయక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఏపీలో ఆర్నబ్ తుఫాన్ బీభత్సం, అధికార యంత్రాంగం సహాయక చర్యలపై మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్'వేదికగా స్పందించారు. సహాయక చర్యల్లో పాల్గొన్న కార్మికులు, అధికారులు, టీడీపీ నేతలు, కార్యకర్తలను ప్రశంసించారు. తుఫాన్ తీరం దాటే సమయంలో రాష్ట్రంలో అస్తవ్యస్థ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అధికార యంత్రాంగం నిద్రాహారాలు మాని సాధారణ పరిస్థితికి తీసుకొచ్చినట్లు మంత్రి చెప్పుకొచ్చారు. 'ఆర్నబ్ తుఫాన్ బీభత్సం సృష్టించి వెళ్ళింది. పల్లెలు, పట్టణాలు, నగరాలు తుఫాన్ తీరం దాటే సమయంలో అస్తవ్యస్తమయ్యాయి.

గెలిపించండి : హోం మంత్రి అనిత

ఒకటి తరువాయి

దేవవరం, గొడ్డిచర్ల గ్రామాల్లో స్థానిక ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా అనిత మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆర్నబ్ తుఫాన్‌ను సమర్థవంతంగా ఎదుర్కున్నామని తెలిపారు. కూటమి పాలనలో గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. స్థానిక ఎన్నికల్లో యువతకు కూటమి ప్రాధాన్యం ఇచ్చిందని హోం మంత్రి అనిత పేర్కున్నారు.

అర్నబ్ తుపాను అనంతర చర్యలు

ఒకటి తరువాయి జిల్లాల నుంచి మొత్తం 475 మంది సిబ్బందితో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, పర్యావరణ పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, అక్కడి పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకుంటాయి. అదేవిధంగా, తుపాను ప్రభావిత ప్రాంతాల్లో తాగునీటి నాణ్యతను పరిశీలించేందుకు ప్రత్యేక వాటర్ టెస్టింగ్ బృందాలను కూడా రంగంలోకి దించారు. నీటి ద్వారా వ్యాధులు ప్రబలకుండా నివారించడం, పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరచడంపై ఈ బృందాలు దృష్టి సారిస్తాయి.

విజయవాడ మేయర్‌గా వంగవీటి రాధా గెలుపు : ఎంపీ కేశినేని

ఒకటి తరువాయి

విజయవాడలో క్లీన్ స్వీప్.. బుద్దా వెంకన్న

గతంలో ఎన్నడూ లేని విధంగా విజయవాడ కార్పొరేషన్‌లో కూటమి అభ్యర్థులు క్లీన్ స్వీప్ చేయబోతున్నారని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అన్నారు. వంగవీటి రాధా మేయర్ అభ్యర్థి కావడం కూటమికి కలిసి వచ్చిందని చెప్పారు. గత ప్రభుత్వంలో కార్పొరేషన్‌ను అవినీతిమయంగా మార్చారని ఆరోపించారు.

రెండేళ్ల పాలనలో ఎంతో అభివృద్ధి.. గద్దె అనురాధ

చంద్రబాబు, పవన్ కల్యాణ్, మోదీల కలయికతో ఏపీ అన్ని విధాలా అభివృద్ధి చెందుతోందని టీడీపీ నాయకురాలు గద్దె అనురాధ అన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించిందని కొనియాడారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం విధ్వంసమైందని ఆరోపించారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికలు కూటమి పాలనకు రెఫరెండంగా భావిస్తున్నామని చెప్పారు.

PRINTED, PUBLISHED AND OWNED DONDLAVAGU BHAVYA,
ARUNODAYA OFFSET PRINTERS"#33-5-9, PAPAIAH STREET, SEETHARAMPURAM, VIJAYAWADA"PH: 0866-2431422, 9346504777
"E-MAIL: ARUNODAYAVJW@GMAIL.COM . EDITOR DONDLAVAGU BHAVYA. 08562-461571 APTEL/2026/A2902